A.000447

సంపుటము – II
నెం. 3

1 మార్చి, 1999.
సోమవారము.
(శక సం. 1920.
ఫాల్గుణం – 10)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

Hyderabad
22 FEB 2001
Legislature of Andhra Pradesh

	విషయము	పేజి. నెం.
1.	సభాకార్యక్రమము వాయిదా తీర్మానముల అనుమతి గురించి	.. 197
2.	ప్రశ్నలు – వాగ్రూపక సమాధానములు	.. 203
3.	స్వల్ప వ్యవధి ప్రశ్న.	.. 226
4.	ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు.	.. 227
5.	జీరో అవర్.	.. 243
6.	సభా సమక్షములో ఉంచిన పత్రము.	.. 257
7.	ప్రకటనలు	.. 257
	1. శాసనసభ్యుల సోవర్‌ఎమేట్ గురించి.	
	2. శ్రీ డి. నాగేందర్ అరెస్టు మరియు విడుదల గురించి.	

(తరువాయి ముడవ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎస్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బుచ్చయ్య చౌదరి
		శ్రీ కె. జయరాం
		శ్రీ కరణం రామచంద్రరావు
		శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ కె. తుల్జానందసింగ్
ఉపకార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. కెవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఆర్. బాస్కరన్
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశిరాజు
		శ్రీ కె. హరినారాయణరావు
		శ్రీ పి. వెంకట రామారావు
		శ్రీ ఎం.ఎ. సిద్ధిఖీ
		శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు
		శ్రీ బి. పద్మారెడ్డి
		శ్రీ మహమ్మద్ దావూద్ అలీ
		శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ
		శ్రీ జి. నారాయణరెడ్డి
		శ్రీ ఐ. రాజాకృష్ణమూర్తి
		శ్రీమతి బి. కనక రామలక్ష్మి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎస్. రాజ్ సదారామ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాలు

అధికార పత్రిక

(పదవ శాసనసభ)

(పదహారవ సమావేశము : నవంబరు 2001

సోమవారం, మార్చి 1, 1999 Hyderabad.

(సభ ఉదయం 9:00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

వాయిదా తీర్మానముల అనుమతి గురించి

Mr. Deputy Speaker:- The Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and Sri Mumtaz Ahmad Khan with regard to the distress of 50,000 people who were duped to the tune of Rs. 30 crores by the AL-FALAH, a non-banking Financial Company has been disallowed.

The Adjournment Motion given notice of by Smt. N. Lakshmi Parvathi with regard to the irregularities in appointments of Archakas and corruption of lakhs of rupees in Mallikharjuna Swamy Temple of Warangal District and also encroachment of temple lands of Seetharamachandra Swamy Devasthanam in Madikonda-Village of Hanumakonda Mandal in Warangal District has been disallowed.

The Adjournment Motion given notice of by Sri P. Janardhan Reddy, Sri Gade Venkat Reddy, Sri J.C. Diwakar Reddy, Sri M. Kodanda Reddy, Sri Kanna Lakshmi Narayana, Sri K. Ram Bhupal Reddy, Sri D.S. Redya Naik, Sri K.R. Suresh Reddy, Dr. D.L. Revindra Reddy, Sri M. Shashidhar Reddy, Sri D. Nagender Sri T. Jeevan Reddy, Sri N. Varadarajulu Reddy, Sri K. Yanadi Reddy, Sri R. Venkat Reddy, Sri E. Pratap Reddy, Sri S. Sambaiah,

Sri N. Venkata Rama Raju, Sri M. Narayana Reddy, Sri M. Sikha mani, Sri Gudibandi Venkat Reddy, Sri Y.S. Vivekananda Reddy, Smt. K. Jyothi Devi, Sri M. Narasimhulu, Sri G. Muddu Krishnama Naidu, Sri Deriveni Rajasekhar, Sri Kothakota Prakash Reddy, Sri P. Indra Reddy and Sri H. Appaiah Dora with regard to the non-recruitment of jobs in Government Departments reducing in strength of the service from 6 lakhs as on January, 1998 to 5.85 lakhs as on January, 1999 as per the conditions imposed by the World Bank and agreed to by the State Government for obtaining loan of 3300 crores of rupees from the World Bank excluding Municipalities, Universities, Co-operative Institutions and Endowment Department has been disallowed.

Now Question-Hour.

శ్రీ కే. జనార్ధన్‌రెడ్డి (వికారాబాద్):– అధ్యక్షా, ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతోంది. ముఖ్యమంత్రిగారు సంతకాలు పెట్టి ఉద్యోగస్థులను తగ్గించమంటామని అంటున్నారు.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):– వరంగల్ జిల్లాలోని మల్లీకార్జున స్వామి ఆలయంలో ఎన్నో ఇర్రెగ్యులారిటీలు జరుగుతున్నాయి.

(అంతరాయం)

శ్రీ కే. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వం తాకట్టు పెడుతోంది. ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంకు ప్రెసిడెంట్‌కి లేఖ వ్రాయడం జరిగింది. దీని విషయమై మేమిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషనీని తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అడ్జర్న్‌మెంట్ మోషన్ డిక్లరెలా చేశాను. మీరు వేరే రూల్ ప్రకారంగా రండి.

شری اسد الدین اویسی (چارمینار):۔ الفلاح کمپنی کے تعلق سے گورنمنٹ کو جواب دے۔ ۳۰۰ کروڑ کا معاملہ ہے۔ لوگ بہت ہی پریشان ہیں۔ پولیس ریمانڈ حاصل کرنے کے ہدایت جاری کریں۔

అనుమతి గురించి:

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అసదుద్దీన్‌గారు మీరు వేరే రూల్ ప్రకారంగా రండి: మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిక్లేర్ చేశాను: ఈ రోజు బడ్జెట్‌పై మంత్రిగారి సమాధానం ఇవ్వాల్సి ఉంది: చాలా మంది మాట్లాడాల్సి ఉంది: దయచేసి అందరూ కూర్చోండి:

(అంతరాయం)

پولیس ریمانڈ حاصل کرنے کیلئے کہیے۔ لوگ بہت ہی پریشان ہیں۔
مسٹر ڈپٹی اسپیکر:۔ آپ لوگ ۱۹۳ کے تحت نوٹس دیئے ہیں۔ اسپر بات کرسکتے ہیں۔
شری اسدالدین اویسی:۔ جو لوگ پیسے رکھوائے ہیں وہ بہت ہی پریشان ہیں۔ پولیس والے عدالت میں اس آدمی کو پیش کررہے ہیں۔ حکومت کو چاہیئے کہ پولیس ریمانڈ حاصل کرکے اسکی مکمل تحقیقات کروائیں۔

(అంతరాయం)

శ్రీ టి: కేవన్‌రెడ్డి (జగిత్యాల):– అధ్యక్షా, మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ చాలా ముఖ్యమైనది: రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన సమస్య: ప్రపంచ బ్యాంకుకి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు: ప్రపంచ బ్యాంకు విధించిన షరతులు ఏమిటి?

(అంతరాయం)

శ్రీ పి: జనార్ధన్‌రెడ్డి:– మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము: ప్రపంచబ్యాంకుతో కుదుర్చుకొన్న ఒప్పందము ఏమిటి? వివరాలు బయటపెట్టండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నోటీస్ ఇవ్వండి. నేను అలా చేస్తానని అంటున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మేము నోటీస్ ఇస్తాము ఈ రోజే అలా చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ రోజు కాదు. ఇంకా సభ 30 రోజులు జరుగుతుంది ఎప్పుడు వీల్లైతే అప్పుడు ఇస్తాము. మీరు నోటీస్ ఇవ్వండి. అందరు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):– మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ డిటేల్‌లో చేశారు· ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకొన్న అగ్రిమెంట్‌ని సభలో పెట్టమనండి·

(అంతరాయం)

شری اسد الدین اویسی :– پولیس ریمانڈ لینے کیلئے بولیئے - یہ ایک انسانیت سوز مسئلہ ہے۔
مسٹر ڈپٹی اسپیکر :– آپ نوٹس دیجیئے۔
شری اسد الدین اویسی :– پولیس ریمانڈ حاصل کرنے کیلئے بولیئے۔
مسٹر ڈپٹی اسپیکر :– آپ ۱۹۰ قاعدہ کے تحت نوٹس دیجیئے۔

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– స్థానిక విలువల గురించి చెప్పారు· ఈ రోజు రాష్ట్రప్రభుత్వానికి స్థానిక విలువలు ఉన్నాయా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూర్చోండి· ప్రభాకర్‌గారు మీరు సమాధానం చెప్పండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– హౌస్ ఆర్డరులో లేనప్పుడు మంత్రిగారు క్వశ్చన్ అవర్‌లో ఎట్లా సమాధానం చెపుతారు· ఇది మంచి పద్ధతి కాదు· మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ పై మధ్యాహ్నం చర్చకు అవకాశం ఇస్తారా? లేక ఎల్లుండి అవకాశం ఇస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– స్పీకర్‌గారు లేరు· ఆయన వచ్చిన తరువాత చెప్పి ఇస్తాను· మీరు ముందు నోటీసు ఇవ్వండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మీరు అధ్యక్ష స్థానములో ఉన్న తరువాత మీరు స్పీకర్‌గారిని అడిగి ఇస్తామంటే ఎట్లా? మీరు ప్యానల్ స్పీకరు కాదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాకు తెలుసు· మీరు నోటీస్ ఇవ్వండి· నేను ఎల్లుండో, అవతలెల్లుండో ఇస్తాను·

(అంతరాయం)

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ఈ రోజు చర్చకు అనుమతించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎల్కుండి. చర్చకు అనుమతిస్తాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– వరంగల్ జిల్లాలోని మల్కీకార్జునస్వామి ఆలయంలో ఇర్రెగ్యులరిటీలు జరుగుతున్నాయి. అధికార పార్టీ వ్యక్తులు వీటిని కొమ్ముకాస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు జీరో అవర్‌లో మెన్షన్ చేయండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– జీరో అవర్‌లో సమాధానం రాదండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు నోటీస్ ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– అధ్యక్షా, ఆ రోజు ఫైనాన్స్ మినిస్టర్‌గారు అగ్రిమెంట్ కాగితాలు హౌజ్‌లో పెడతామని చెప్పారు. కావాలంటే రికార్డులు తెప్పించుకొని మాడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వలేదు. మీరు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– మేము ఎన్నో అంశాలపై వివిధ రూల్స్ ప్రకారంగా అడిగాము. ఇంతవరకు ఒక్కటీ రాలేదు. మీరు జీరో అవర్‌లో ప్రస్తావించమంటున్నారు. రూల్స్ ప్రకారంగా వారు సమాధానం చెప్పరు. ఈ రోజు జీరో అవర్ అయిన పిమ్మట నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రామస్వామిగారు మీరు కూర్చోండి.

శ్రీ పి. రామస్వామి:– వరల్డ్ బ్యాంకు డాక్యుమెంట్ పెడతామని ఆ రోజు సభలో మంత్రి చెప్పారు. అది రికార్డులో్ ఉంది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, మేము నిబంధనలను పాటిస్తున్నాము. సరైన సమాధానం ప్రభుత్వంనుండి పొందలేకపోతున్నాము. జీరో అవర్‌లో సరైన సమాధానం రావడం లేదు. దయచేసి ఈ రోజు నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

వరంగల్ జిల్లాలో భారీ ఎత్తున దేవాలయ భూములిన్ అమ్మేస్తున్నారు. తప్పుడు లెక్కలు మాపిస్తున్నారు. దేవాలయాల్లో నైవేద్యం కూడా పెట్టడం లేదు. దీని విషయమ్మీ ప్రభుత్వం యింక్వయిరీ చేయించకపోతే ఎట్లా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు ఎండోమెంట్ మినిస్టర్‌తో మాట్లాడండి. ఆయనకి నేను చెపుతాను. అడ్జర్నమెంట్ మోషన్ డిజిలో చేశాను. దయచేసి కూర్చోండి. మీరు నోటీస్ ఇవ్వండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– మీరు ఎప్పుడు మాట్లాడడానికి అవకాశం ఇస్తారో చెప్పండి.

(అంతరాయం)

శ్రీ వి. రామస్వామి:– అధ్యక్షా, ఆ రోజు మేము హౌజ్‌లో కూర్చొన్నాము. కాంగ్రెస్ వారు వాకౌట్ చేసినప్పుడు, మేము ప్రొటెస్ట్ చేసి సభలోనే కూర్చొని ఉన్నాము. ఫైనాన్స్ మినిస్టర్ అగ్రిమెంట్ కాపీలను సభలో పెడతానని అన్నారు. ఆయన చెప్పిన ప్రకారంగా టేబుల్ పైన పెట్టించండి.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, మేము నోటీస్ ఇస్తాము. మీరు మమ్మలను ఎల్లుండి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. లేకపోతే ఈ రోజు జీరో అవర్ తరువాత ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ రోజు అవకాశం ఇవ్వను. ఎల్లుండి మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ వి. రామస్వామి:– హౌస్‌లో జరిగిన డిబేట్‌కి విలువ ఉందా? ఆ రోజు ఆర్థిక శాఖ మంత్రి వరల్డ్ బ్యాంకు అధికారులతో కుదుర్చుకొన్న అగ్రిమెంట్ కాపీని హౌస్‌లో పెడతామని అన్నారు. అది అమలుచేయాలా వద్దా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రామస్వామిగారు మీరు కూర్చోండి.

శ్రీ పి· రామస్వామి:– ఇది మంచి పద్ధతి కాదు· వాస్తవాలు వారు చెప్పకపోతే ఎట్లా? మేము ఆ రోజు ప్రొటెస్ట్ చేసి హౌజ్‌లోనే కూర్చొని ఉన్నాము· ప్రొసీడింగ్స్‌లో ఉంది· ఫ్లెనాస్ప్ మినిస్టర్ హౌజ్‌లో డాక్యుమెంట్స్ పెడతామని అన్నారు·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు హౌజ్‌లో చెపితే తప్పకుండా పెడతారు· మీరు కూర్చోండి·

ప్రశ్నలు – వాయిపు సమాధానములు

Mr. Deputy Speaker:- Q.No. 81 (8500) and Q.No.82 (7663) are postponed at the request of the Members concerned.

మంథని అటవీ ప్రాంతం నుండి లేకు కలప దొంగ రవాణా

83–

*8499–(ఎస్)–సర్వశ్రీ ఆర్· చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి), గద్దె బాబూరావు (చేపురుపల్లి), ఎన్· అంజనేయులు (ఎల్లారెడ్డి), కె· విజయ రామారావు (గజ్వేల్), వింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు), రెడ్డి సత్యనారాయణ (మాడుగుల), బి· పండరి (ఉక్కల్), కె· విజ్ఞానాయుడు (పాడేరు), జి· గోవర్ధన్ (కామారెడ్డి), కె· బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి), ఎ· బ్రహ్మణయ్య (బందరు), ఎం· సురాజన్ (సత్యవేడు), బి· భద్రయ్య (పాలకొండ):– అటవీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) లేకు కలప దొంగ రవాణా కుంభకోణాన్ని 11–11–98 తేదీన ఫారెస్ట్ ఆఫీసర్స్ (ఉత్తర మండలం) అధికారులు బట్టబయలు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ సందర్భముగా ఐదుగురు వ్యక్తులను నిర్భందించిన విషయం, వారి నుండి లక్ష రూపాయలు విలువగల 33 లేకుకలప దుంగలను స్వాధీనం చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ప్రధాన నిందితులైన బబూల్ పింగ్, అక్కం బేగ్‌లు మంథని అటవీ ప్రాంతం నుండి లేకు కలపను దొంగరవాణా చేస్తూ, వార్నింగ్ మండలంలోని భీరం చెరువు గ్రామం సర్వే నెం· 4 లో దుంగలను నిల్వ చేస్తూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని వివిధ కలప డిపోలకు వాటిని సరఫరా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, దోషులపై ప్రభుత్వం తీసుకున్న చర్యఏమి?

(ఆ) మొ 28,670/-లు విలువచేసే, 2.9352 క్యూబిక్ మీటర్ల 33 కలప దుంగలను 11-11-1996 తేదీన స్వాధీనంచేసుకోవడమయింది. ఈ క్రింద తెలిపిన తేదీలలో నిందితులను అరెస్టు చేయడమయింది.

11-11-1998 ... 5 మందిని
12-11-1998 ... 1 వ్యక్తిని
16-11-1998 ... 1 వ్యక్తిని

(ఇ) లేదండి. శ్రీ బాబుల్‌సింగ్, శ్రీ అక్బర్‌బేగ్‌లు రెగ్యులరుగా దొంగ రవాణా చేస్తున్నట్లు రుజువు చేయడానికి సాక్ష్యధారాలు ఏవీ లేవు.

(ఈ) హెచ్‌రాబాదు . టోలిచౌకీ నివాసి, దస్తగిరి బేగ్ కుమారుడు నిందితుడైన అక్బర్‌బేగ్ విచారణలో తన నేరాన్ని అంగీకరించి, డి-ఫారంలో ఒక కాంపౌండింగు స్టేటుమెంటును ఫ్రాసిఇచ్చారు. ఈ కేసుపై రూ. 1,14,680/- ల జరిమానాను విధించడ మయినది. ఫ్లయింగ్‌స్క్వాడ్‌పార్టీ, డివిజనల్ అటవీ అధికారి కలపను స్వాధీనం చేసుకున్నారు. కలపను భద్రపరచడానికి సాహెబ్‌నగర్‌లోని ప్రభుత్వ కలప డిపోకు రవాణాచేయడమయింది. నిందితుడు కాంపౌండింగు రుసుమును చెల్లించారు.

9.20 ఉ. శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, అక్రమంగా అడవులను నరికి కేస్తున్నారు. కలపను దొంగ రవాణా చేసి మన సమాజాన్ని పాడుచేసే ప్రక్రియ ఇది. దీంట్లో 11.11.1998న కలపను దొంగరవాణా చేస్తున్న వ్యక్తులను ఏడుగురిని పట్టుకున్నట్లు జవాబు చెప్పారు. కాంపౌండింగు ఫీజు చెల్లించడానికి ఒప్పుకున్నారని చెప్పారు. He has accepted his guilt and case was compensated, it was said అయితే ఇతను తన సొంత కేసు తరఫున ఈ కంపౌండింగు ఫీజు చెల్లించడానికి ఒప్పుకున్నారా? ఏడుగురిని ఈ కేసులో పట్టుకున్నారని తెలిపారు. మరి ఇతను ఆరుగురి తరఫునా కూడా తప్పు చేసినట్లుగా ఒప్పుకుని లీగల్‌గా పట్టుబడడం జరిగింది. రూ. 28,670/6 విలువ చేసే 2.93552 క్యూబిక్ మీటర్ల 33 కలప దుంగలను 11.11.1998లో స్వాధీనం చేసుకున్నామన్నారు. అందుకుగాను ఈ అక్రం బేగ్ నుండి ఒక లక్షా 14 వేల 680 రూపాయల కాంపౌండింగు ఫీజు వసూలు చేయడం జరిగింది అంటున్నారు. అసలు ఈ దొంగ రవాణా విషయంలో సరైన కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే, అడవులు నరకబడి కలపను దురాక్రమణ చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు విఘాతం కల్గిస్తూ, కరువుకాటకాలకు కారణమవుతున్నాయి. కనుక దీని మీద సమగ్రమైన చర్య తీసుకోవాలంటే చట్టాన్ని తీసుకురావాల్సి వుంది. మరి అలాంటి ఆలోచన ఏమైనా వుందా? ఈ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టినప్పుడే మరొకసారి యిలాంటి దొంగరవాణా చేయబడదని, నేరస్థులు నేరాలు చేయరని, మీ పరిధిలో చట్టాన్ని సవరించే అవకాశం లేకపోతే కేంద్రానికి సంప్రదించి అయినా ఒక సవరణ చట్టాన్ని తేవాలని తమ ద్వారా కోరుతున్నాను.

in concurrence or with the concurrence of the Central Government. కు..క ఏడ్నెనా యాక్షు తీసుకురావాలని కోరుతున్నాను· మీరు ఏడుగురి తరఫున ఈ కాంపౌండింగు ఫీజును ఒకళ్ళ నుండి ఎలా మీరు తీసుకున్నారు? How was it accepted? It is the second thing. మూడో విషయం దొంగతనం చేయబడిన వుడ్ నిలువ చేయడంలో ఇబ్బందులు ఏర్పడతాయన్న. కలపంతా నెలల తరబడి నిలవ వుండి, వెడిపోయే అవకాశాలున్నాయనీ అలాకాకుండా పెంటనే దానిని అమ్మకం చేసే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని కూడా తమ ద్వారా తెలియజేస్తున్నాను·

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్ష్మా, నేను మీ ద్వారా మంత్రిగారిని మనవిచేసేదేమంటే 28,670 రూపాయల విలువ చేసే కలప దుంగలను దొంగ రవాణాలో పట్టుకోవడం మూలంగా నిందితుల నుండి లక్ష్మా 13 వేల రూపాయలు కాంపౌండింగు ఫీజు వసూలు చేస్తున్నట్లుగా చెప్పారు·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సిగ్నలరీసీకు మాత్రమే అవకాశం యిస్తున్నాను·

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్ష్మా, లేకును దొంగ రవాణా చేసినందుకుగాను నిందితుల నుండి సింపుల్‌గా కాంపౌండింగు ఫీజును వసూలు చేయడంతో వారు బయటపడ్డారు· ఈ విధంగా చేయడంతో రెగ్యులర్‌గా అక్రమ రవాణా జరుగుతూనే వుంది· దొంగరవాణా కేసులు రుజువులు కాలేదంటున్నారు· అయితే హ్హోదరాబాదులో పెద్ద పెద్ద వారు ఈ బాబూ సింగ్ దగ్గరకు వెళితే కలప దొరుకుతుందని అంటున్నారు· ఇది వాస్తవమా? 11·11·98న 28,670 రూపాయల విలువ చేసే కలపను స్వాధీనం చేసుకోవడం జరిగిందనే, 11·11·98న 5 గురు వ్యక్తులను, 12·11·98న ఒక వ్యక్తిని, 16·11·98న ఒక వ్యక్తిని అరెస్టు చేయడం జరిగింది అన్నారు· అయితే వీరి మీద పిడిపిడిగా· కేసులు పెట్టారా? లేక కేవలం అక్కం బేగ్ మీదనే పెట్టారా? అందరి తరఫునా అతడు జరిమానా చెల్లించడం జరిగిందా? లేక ఒక వ్యక్తిగానే చెల్లించడం జరిగిందా? ఈ విధంగా కేవలం నిందితుల నుండి కాంపౌండింగు ఫీజును వసూలు చేయడం మూలంగా మన అడవులు మనకు దక్కుతాయా? ఎందుకంటే దొంగ రవాణాదారులు తమ నేరాలను ఎక్కువ చేసేందుకు ఇదే వీలు కల్పిస్తున్నది· కనుక ఈ విషయాన్ని గమనించవలసిందిగా మనవిచేస్తున్నాను·

శ్రీ ఎన్· ఆంజనేయులు:– అధ్యక్ష్మా, అటవీ ప్రాంతాలనుంచి ఈ కలపను అక్రమంగా సేకరించి కొందరు వ్యక్తులు ఇతరులకు సరఫరా చేస్తున్నారు· ఈ అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వ అధికారులకు సరైన వాహనాలు వున్నాయా లేదా? ఫారెస్టు వికిలెన్స్ అధికారులవద్ద వైర్‌లెస్ సౌకర్యాలు, ఇతర ఆయుధాలు వున్నాయా? వాటన్నిటినీ ఆ అధికారులకు సమకూర్చే ప్రతిపాదన ఏదైనా ఈ ప్రభుత్వానికి వుందా? చాలా వరకు ఈ కలప సామిల్స్‌కు సరఫరా చేయబడుతున్నది· వాటిని నియంత్రించి, కంట్రోలు చేయడానికి ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను·

శ్రీ కె-ఇ- ప్రభాకర్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లుగా, ఈ అక్రమ కలప రవాణా కేసులో 7 గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది- అందులో ఒక వ్యక్తి నుండి కాంపౌండింగు ఫీజు వసూలు చేసినట్లుగా చెప్పడం జరిగింది- ఈ కేసులో రెగ్యులర్‌గా దొంగ రవాణా చేస్తున్నట్లుగా రుజువులు ఏమీ లేవు- వ్యాపారాదు, తోలివొక్ నివాసి, రస్తగిరి బేగ్ కుమారుడైన లక్ష్మం బేగ్ నేరస్తుడుగా తేలింది- అతను తన నేరాన్ని అంగీకరించడం జరిగింది- అపరాధ రుసుము చెల్లించడానికి ఒప్పుకున్నాడు- కనుక అతని నుండి ఒక లక్షా 14 వేల 680 రూపాయల అపరాధ రుసుము విధించడమయినది- చట్టాలను మార్పు చేసేందుకు నిబంధనలను సవరించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది- అదేవిధంగా పట్టుకున్న కలప అంతా ప్రతి నెలా అక్షను నిర్వహించడం ప్రభుత్వ పరిధిలోనే జరుగుతున్నదని కూడా తెలియజేస్తున్నాను-

డా- కె-విజయరామారావు:– అధ్యక్షా, అక్రమంగా కలపను సేకరించి చాలా కాలంగా ఈ కలపను రంగారెడ్డి, వ్యాపారాదు జిల్లాలకు ఒక్కడి డిపోలకు సరఫరా చేస్తున్నట్లుగా తెలుస్తున్నది- మరి ఆ డిపోలు ఏవి? వాటిని గుర్తించారా? ఎన్ని డిపోలకు కలప సరఫరా చేయబడింది? వ్యాపారాదులో వున్నటువంటి అధికారులకు ఈ విషయమ్మె సంబంధం వుందా? ఈ డిపోల మీద ఎన్ని కేసులు బుక్ చేశారు? ఆ వివరాలు తెలియజేస్తారా?

శ్రీ కె-ఇ- ప్రభాకర్:– ఒకసారి జరిమానా చెల్లించడానికి ఒప్పుకున్న తరువాత, ఈ కేసును కోర్టులో వేయడానికి అవకాశం వుండదు- గౌరవ సభ్యులు చెప్పినట్లు చట్టంలో మార్పులు తీసుకువచ్చేందుకుగాను, సవరణ చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది- ఈ కేసు విషయంలో అక్రమంగా కలప రవాణా చేస్తున్నారని 7 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది- అందులో అక్కం సింగ్ అనే వ్యక్తి నిందితుడుగా రుజువుగావడంతో ఒక లక్షా 14 వేల 680 రూపాయలు కాంపౌండు ఫీజు చెల్లించవలసిందిగా చెప్పడం జరిగింది రెగ్యులర్‌గా అతను ఈ దొంగ రవాణా చేస్తున్నట్లుగా కేసులు ఏమీ లేవు- అతనికి 9-30 రెగ్యులర్‌గా దీనికి సంబంధం ఉందా లేదా అనేది ప్రభుత్వానికి ఎటువంటి ఇ- నిర్దిష్టమైన అభిప్రాయం లేదు- ఈ కేసులో మాత్రం అతనికి లక్షా 14 వేల 680 రూపాయలు కాంపౌండింగ్ ఫీజు చేయడం జరిగింది-

డా- డి-ఎల్- రవీంద్రారెడ్డి (మెదుకూరు):– అధ్యక్షా, రాయలసీమ మురా స్మాయకులు నల్లమల్ల ఫారెస్టులో ఎర్రచందనం, టేకు మొత్తం దొంగ రవాణా చేస్తున్నారు- దీనిని అరికట్టడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుందా? ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుందో తెలుపవలసిందిగా కోరుతున్నాను-

శ్రీ కె-ఇ- ప్రభాకర్:– అధ్యక్షా, మంధని ప్లాంటానికి సంబంధించిన ప్రశ్న అడిగారు- గౌరవసభ్యులు నల్లమల అడవుల కలప గురించి అడిగారు- దానికి సంబంధించిన వివరాలు అన్నీ మా దగ్గర ఉన్నాయి- ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ సంవత్సరంలో ఎంత కలప దొంగ రవాణా చేయబడింది- ఆ వివరాలు అన్నీ ఉన్నాయి- ఈ వివరాలు అన్నీ సభ ముందు ఉంచడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు-

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి (జనగాం):– అధ్యక్షా, ప్రతిసారీ పర్యావరణ పరిరక్షణకు అడవులను కాపాడుకోవాలని మనందరం ఆందోళన చెందుతున్నాము· కొంత ఎవిడెన్సు ఉన్నపుడు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు ఎక్కువ పెనాల్టీ, తక్కువ పెనాల్టీ వేశామని ప్రభుత్వం చెబుతున్నది· పర్యావరణం దెబ్బతినబోతున్నది· అడవులను కాపాడుకోవాలని వనసంరక్షణ సమితులను వేస్తున్నాము· ఇవాళ రాష్ట్రంలో అడవుల నరికివేత బాగా జరుగుతోంది· స్మగలర్సు బాగా పెరిగిపోతున్నారు· వరంగల్ ప్రాంతంలో ప్రజలు పట్టుకొని అప్పజెప్పిన కేసులు కూడా ఉన్నాయి· ఇప్పుడు ఉన్న చట్టాన్ని సవరించి కొత్త చట్టాన్ని తీసుకొనివస్తారా? ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు? నేరస్థుల దగ్గర నుంచి ఎంత డబ్బు రికవరీ చేశారు? ఎంత మంది మీద కేసులు బుక్ చేశారు? కలప రికవరీ చేశారా? ఆ కలప ఇప్పుడు ఎక్కడ ఉన్నది? ప్రభుత్వ స్వాధీనంలో ఉందా? దొండర్సు పిలవారా? హైదరాబాదు సిటీలో బంజారాహిల్సు ప్రాంతంలో నివశించే ఐ·ఎ·ఎస్·, ఐ·పి·ఎస్· ఆఫీసర్సు రాజకీయ నాయకులు సిమెంటుతో కాకుండా మొత్తం కలపతోనే ఇళ్లు కట్టుకొన్న పరిస్థితి కనిపిస్తూవుంది· రాజకీయనాయకుల ప్రోత్సాహం లేకుండా ఇది జరగడం లేదు· అడవులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది· చాలా చోట్ల కలప అంతా ధ్వంసం అయిపోతున్నది· ప్రభుత్వం చట్టాన్ని సవరించే ప్రయత్నం చేస్తుందా? ఎప్పటిలోపల కొత్త చట్టాన్ని తీసుకొని వస్తారు?

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, 9·9352 క్యూబిక్ మీటర్ల కలపను 11–11–98 నాడు స్వాధీనం చేసుకోవడం జరిగింది· ఇది వాహనాలలో తీసుకొచ్చారు వాటిని ఎందుకు సీజ్ చేయలేదు? 5 గురును అరెస్టు చేశామని చెప్పారు· 11వ తేదీ, 12వ తేదీ, 16వ తేదీనాడు వరుసుగా అరెస్టు చేయడం జరిగింది· ప్రభుత్వ అధికారులు బాధ్యతగా దొంగ కలపను వాహనాలపై రవాణా చేసినప్పుడు వాహనాలను ఎందుకు సీజ్ చేయలేదు? వాళ్లపైన క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేదు? అవసరం అయితే ప్రభుత్వం చట్టానికి మార్పులు తీసుకొనివస్తుందా? మంత్రిగారు చట్టానికి పెంటనే అమెండుమెంటు తీసుకొచ్చే రానికి పూనుకొంటారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, పర్యావరణ పరిరక్షణకు అడవులను పెంచాలని మన సిద్ధాంతం· కలపను దొంగ రవాణా చేయడానికి అడవులను నరికివేస్తున్నారు· దట్టమైన అడవులను నరికి కలప దొంగ రవాణాదారులు యద్దేచ్ఛగా లారీలలో తీసుకొని ఇతర ప్రాంతాలలో అమ్ముకొంటున్నారు· ఫారెస్టు డిపార్టుమెంటు సిద్ధపోతుందా? స్మగలర్సుతో పారెస్టు డిపార్టుమెంటు వాళ్లు కలసి వుంటేనే దొంగ రవాణా జరుగుతున్నది· ఫారెస్టు డిపార్టుమెంటునీ ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా వుంది· పారెస్టు డిపార్టుమెంటు హస్తం లేకుండా ఇది జరిగిందంటే హాస్యాస్పదం· శ్రీ బాబుల్ సింగ్, శ్రీ అక్బరుద్దీన్ రెగ్యులర్‌గా దొంగ రవాణా చేస్తున్నట్లు రుజువుచేయడానికి సాక్ష్యాధారాలు లేవు అంటున్నారు· సాక్ష్యాధారాలు వుంటే మీ డిపార్టుమెంటు ఉంటుందా? ఫారెస్టు డిపార్టుమెంటు ఇచ్చినది తప్పు రిపోర్టు· హైదరాబాదు టోలీచౌక్ సివాసి దస్తగిరి బేగ్ కుమారుడైన అక్బరుద్దీన్ మర్డర్లు చేసే సంఘవిద్రోహి· టోలిచౌకీలో యదేచ్ఛగా స్మైర్యవిహారం చేస్తున్నాడు· అతనిని పోలీసు శాఖ అడవి డిపార్టుమెంటు ప్రభుత్వం పెంచి పోషిస్తూ సహకరిస్తూవుంటే సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయింది· ఇది నా

సియోఇకవర్గంలో వున్నది· కలపను దొంగ రవాణా చేయడానికి రంగారెడ్డి జిల్లాలో గోడౌన్లు పెట్టుకొన్నారు· అధికారులను పంపించి తీసుకొనేటటువంటి చర్యలు తెలపవలసిందిగా కోరుతున్నాను· వారు కలపను ఎక్కడ అమ్ముతున్నారో ఆ దుకాణాల పేర్లు చెప్పాలి· కాంపౌండింగు ఫీజ్ వసూలు చేశామన్నారు· అది సరైన సమాధానం కాదు· తీవ్రమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, రాష్ట్రంలో ఉండే నల్లమల్ల అడవులే కాకుండా శ్రీకాకుళం జిల్లాలో కూడా కలప ఎక్కువగా దొంగ రవాణా జరుగుతోంది· ప్రభుత్వం దీని మీద గట్టి చర్య తీసుకోవాలి· శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన ఒక మంత్రి కలప విషయంలో ఒక అధికారిని బదిలీ చేయించారు· అది వాస్తవమా అనేది మాకు తెలియదు· దాని మీద ప్రభుత్వం ఎంక్వైరీ చేయలేదు· దానివలన నిజం అనే పరిస్థితి వస్తుంది· అక్కడ అడవులను రక్షించవలసిన అవసరం వుంది· ఈ రోజున అమాయకులైన గిరిజనులు ఈ అడవులను ఉపయోగించుకొంటే అటవీ శాఖ అధికారులు కేసులు పెడుతున్నారు· శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన దానిమీద ఎంక్వైరీ చేయమని కోరుతున్నాను·

9-40 ఉ· | శ్రీ టి· భద్రయ్య:– సంబంధం లేని ప్రశ్నలకు మీరు అవకాశం ఎట్లా ఇస్తారు సర్? ప్రశ్న ఏమిటి? ఆమె అడిగేది ఏమిటి?

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– నేను మాట్లాడేప్పుడు మధ్యలో లేచి అడిగితే ఎట్లా సర్? ఆరోపణలు వచ్చాయి కాబట్టి మీ దృష్టికి తీసుకువస్తున్నాను· ప్రభుత్వం ఎంక్వయిరీ చేపించాలి· వారు మంచివారైతే మంచివారేనని మేము ఒప్పుకుంటాము· అటవీశాఖ అధికారులు అమాయకులైన గిరిజనులను బెదిరించి అక్రమాలకు పాల్పడుతూ కలప దొంగ రవాణాలో పాలుపంచుకుంటున్నారు· చెక్‌పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహిస్తే దొంగలను పట్టుకోవచ్చు· అది కూడా చేయలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉంది· వీటిని అరికట్టటకు ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారో ప్రభుత్వం చెప్పాలి· ఇప్పటివరకు ఎన్ని కేసులు బుక్ చేశారు? ఈ కేసులో నిందితులు ఎవరు? ఆయా వ్యక్తులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

శ్రీ డి· నాగేంద్రర్ (ఆసిఫ్‌నగర్):– మంత్రిగారు సమాధానం చెప్పేముందు ఒక్కసారి వారు ఇచ్చిన వ్రాతపూర్వక సమాధానం చూడండి· చాలా తప్పులు వున్నాయి·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– సర్, అక్కుంబేగ్, బాబూలీసింగ్‌లకు అక్రమ కలప రవాణాకు సంబంధం ఉంది· వారు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో దొంగ కలప సరఫరా చేస్తున్నారా, లేదా అనే ప్రశ్నకు 'లేదు' అని సమాధానం ఇచ్చారు· క్రింద అన్నారీ 'డి'లో అక్కుంబేగ్ ఇంటరాగేషన్‌లో గిల్లని ఒప్పుకుని కాంపౌండింగ్ ఫీజు కట్టినట్లు చెప్పారు· ఒక పక్క అతనికీ దీనితో ఎటువంటి సంబంధం లేదని చెబుతూ, మరోపక్క గిల్లని ఒప్పుకున్నాడని అంటున్నారు· ఇది ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి· నాకు కఠినమైన పదాలు వాడటం చేతకాదు కాబట్టి వాడటం లేదు· రాజకీయనాయకుల వల్ల కానీయండి,

మరెవరి వల్లనైనా కానీయండి అక్రమ సంపాదనకు ఈ రాష్ట్రంలో ఇది ప్రధానమైన ఇండస్ట్రీగా తయారైనది· ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇతర బ్యూరోక్రాట్లు మొదలైనవారు ఇందులో కుమ్మక్కైనందున తీవ్ర కుంభకోణాలు వచ్చాయి· రాజకీయ నాయకులు కావచ్చు, అధికారులు కావచ్చు, ఎవరైనప్పటికీ వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి· కాంపౌండింగ్ ఫీజు వేసి వదిలేశామనడం సరికాదు· పట్టుపడితే దొంగ, లేకపోతే పెద్దమనిషి· ఈ అటవీ సంపద నాశనం కాకుండా కాపాడటానికి ప్రభుత్వం ఎంటువంటి చర్యలు తీసుకోబోతుంది?

శ్రీ కె·ఇ· ప్రభాకర్:– గౌరవసభ్యులు ప్రశ్న ఒకసారి చదువుకోమనండి· బాబుల్ సింగ్, అక్రంబేగ్‌లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోని వివిధ టింబర్ డిపోలకు కలప దొంగ సరఫరా చేయటం వాస్తవం కాదన్నాము· ప్రత్యేకించి ఈ కేసులో ప్రధాన ముద్దాయి అక్రంబేగ్ అని క్రింద సమాధానంలో చెప్పటం జరిగింది· ఈ కేసులు అతను ఒప్పుకున్నందున అతనిపై రూ· 1,14,680/– కాంపౌండింగ్ ఫీజును వసూలు చేయటం జరిగింది· రాజిరెడ్డిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని కేసులు నమోదైనవని అడిగారు· 1995–96లో 42,431 కేసులు బుక్ అయ్యాయి· వాటి విలువ రూ· 153, 93,000/– అదేవిధంగా ఆ సంవత్సరంలో ఇప్పటివరకు కాంపౌండింగ్ ఫీజు వసూలు చేయడం ద్వారా రూ·4,82 లక్షలు ఆర్జించటం జరిగింది· అదేవిధంగా 1996–97లో 43,945 కేసులు బుక్ చేశాము· వాటి విలువ రూ· 242,00,000/– కాంపౌండింగ్ ఫీజు వసూలు ద్వారా ఆ సంవత్సరం రూ·5·52 లక్షలు వసూలు చేశాము· 1997–98లో 31,930 కేసులు బుక్ చేయగా వసూలు చేసిన మొత్తం విలువ రూ· 5·58 లక్షలు· 1998–99 సంవత్సరానికిగాను, అంటే మొన్న 12వ నెలకు గాను కేవలం 8,105 కేసులు బుక్ చేశాము, వాటి విలువ రూ· 99,912· ఈ విధంగా రూ· 2,11,00,000 లను వసూలు చేయడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను· అదేవిధంగా వితల్‌రెడ్డిగారు మాట్లాడుతూ వెహికిల్స్‌ను దొంగరవాణా చేసే సమయంలో అరెస్ట్ చేయటం జరగలేదన్నారు· ప్రత్యేకించి ఈ కేసులో 2·9352 ఘనపు మీటర్ల టేకు దుంగలను కనుగొనటం జరిగింది· ఎటువంటి లారీ ఆ ప్రదేశంలో లేదు· ఉన్నట్లయితే ఎ·పి· ఫారెస్ట్ యాక్ట్ 1962 చట్ట ప్రకారం ఆ లారీని సీజ్ చేయటానికి ప్రభుత్వానికి అధికారం ఉన్నది· చాలా మంది సభ్యులు మాట్లాడుతూ చట్టంలో మార్పు తేసుకురావాలన్నారు· ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని సభ్యులకు మనవి చేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ నెం· 84 (8364) సభ్యులఅభ్యర్థన మేరకు పోస్ట్‌పోన్ చేస్తున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేదు సర్·

శ్రీ సిహెచ్· వితల్‌రెడ్డి:– వెహికిల్స్ సీజింగ్ గురించి స్పష్టంగా చెప్పలేదు సర్·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– వారి ఆస్తులన్నీ సీజ్ చేయాలి. కాంపౌండింగ్ ఫీజుతోనే సరి పుచ్చుకుంటే ఎట్లా. సరైన సమాధానం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఫారెస్ట్ మినిస్టర్‌గారు క్లియర్‌గా చెప్పారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఎవరి మీద చర్యలు తీసుకున్నారు? అధికారుల మీద చర్యలు తీసుకున్నారా చెప్పండి? మాకు సరైన సమాధానం రాలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మ్వెక్ ఇవ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు, క్వశ్చన్ అయిపోయింది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– పొయింట్ ఉంది. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ అవర్‌లో, జీరో అవర్‌లో పొయింట్స్‌లు ఏమిటండి? ప్రతిదానికి పొయింట్స్ అంటే ఎట్లా? సరే మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– చాలా బాధాకరమైన విషయం అధ్యక్షా. ఈ రోజు అడవులను, పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనపైన ఉంది. అందుకొరకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఏ చిన్న సంఘటన జరిగినా వదిలేది లేదని మంత్రిగారు, ప్రభుత్వం పదిపదే చెబుతున్నారు. కలప దొంగరవాణా యథేచ్ఛగా జరుగుతోంది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు కొంతమంది తోడ్పాటును అందిస్తున్నారు. రంగారెడ్డి, హైదరాబాదులలో యథేచ్ఛగా అక్రమ అమ్మకాలు సాగిసూ, కోట్లాది రూపాయలు అర్జిస్తున్నారు. కనీసం ఇప్పటివరకు వారి స్థావరాలను కూడా సీజ్ చేయలేకపోయారు, స్వగ్లింగ్‌ను అరికట్టలేకపోయారు. బాబులీసింగ్ అనే వ్యక్తి పేరును దాచి పెట్టటానికి ప్రయత్నిస్తున్నారు. బాబులీసింగ్ అక్రమంగా కలపను రెగ్యులర్‌గా దొంగ రవాణా చేసే వ్యక్తి, ఈ విషయం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారికి తెలుసు. ప్రభుత్వం యొక్క ఈ వైఖరి పట్ల మేము నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాము.

9.50 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చిన్న క్లారిఫికేషన్ సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చెప్పారు కదా. మినిస్టర్‌గారు క్లియర్‌గా చెప్పారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్, ఈ ఫారెస్ట్ డిపార్ట్‌మెంటులో కలప గాని, బాంబూస్ గాని వీటి విషయంలో చాల పెద్ద కుంభకోణం జరుగుతున్నది. పేపర్ ఇండస్ట్రీస్‌కు బాంబూ సప్లయ్ చేయడంలో రూ. 100 కోట్ల దాకా రేట్లు తగ్గించి ఇవ్వడం జరిగింది. దాని మీద అప్పుడున్న మంత్రిగారు శ్రీ రామకిషన్‌రావుగారు ఎ.సి.బి. ఎంక్వయిరీకి కూడా ఆదేశించడం జరిగింది. అయితే ఆ మంత్రిగారిని ముఖ్యమంత్రిగారు తొలగించారు. కరప్ట్ ఆఫీసర్స్‌యిన శ్రీ ముఖర్జీ, శ్రీ రంగాచారిలపైన చర్య తీసుకోలేదు. ఎ.సి.బి. ఎంక్వయిరీ

ఏమయింది? దానిని సభ ముందు పెడతారా? కలప దొంగతనం విషయంలో ఇప్పుడు మంత్రిగారు చెప్పడం జరిగింది· అందులో ఎవరి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. దాని మీద ఏమీ చర్య తీసుకున్నారు? అదేవిధంగా కర్నూలు జిల్లాలో, అదిలాబాదు జిల్లాలలో కలప స్మగ్లింగ్ జరుగుతున్నది· ఎటువంటి చర్యలు తీసుకున్నారు? వంద కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చర్యలు తీసుకున్న అప్పటి మంత్రిగారిని మంత్రివర్గం నుండి తొలగించారు· అధికారులమైన ముఖ్యమంత్రిగారు ఎటువంటి చర్యా తీసుకోలేరు కరప్ట్ అఫీసర్లను ఈ ప్రభుత్వం పట్టించుకోదా? మంత్రిగారిని కరెక్ట్ ఆన్సర్ చెప్పమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అయిపోయిందండీ· మంత్రిగారు రిప్లయ్ ఇచ్చారు· క్వశ్చన్ నం·8580, మిస్టర్ ఫారీ కమర్షియల్ ట్యాక్సెస్·

(అంతరాయం)

శ్రీ ఎస్· సత్యనారాయణరావు:– ఎ· ప్రశ్నకు సమాధానం అవునండీ· వీధానాలను సరళీకరించాలనే దృష్టితో అసెస్మెంటుదారులతో సమ్మతి మరింత పొందేందుకు పన్నురేట్లను హేతుబద్ధం చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది ····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– నేను చెప్పింది కరెక్టా కాదా చెప్పమనండి ····

శ్రీ ఎస్· సత్యనారాయణ రావు:– విధానపరమైన నిర్ణయం తీసుకున్న పెనువెంటనే అవసరమయ్యే శాసనపరమైన ఇతర మార్పులను ప్రవేశపెట్టడం జరుగుతుంది·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– చెప్పమనండి సార్, మంత్రిగారిని·

శ్రీ బి·డి· నాగారాజారెడ్డి (నల్గొండ):– సెపరేట్ క్వశ్చన్ అడగమనండి సార్·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– చెప్పమనండి సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శ్రీ ఎస్· స్వామిదాస్ ····

శ్రీ ఎస్· స్వామిదాస్ (తిరువూరు):– అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారిని కోరేది ఏమంటే ప్రస్తుతం ఎన్నిరకాల పన్ను రేట్లు అమలులో ఉన్నాయి? వాటిని రేషనలైజ్ చేయడం వల్ల ఎన్ని రకాల పన్ను రేట్లు అమలులో ఉంటాయో దయచేసి తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– చెప్పమనండి సార్ మంత్రిగారినీ·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అయిపోయిందండీ· మంత్రిగారు క్లియర్‌గా చెప్పేశారు·

శ్రీ ఎన్. సత్యనారాయణరావు:– అధ్యక్షా, ప్రస్తుతం 20 రకాల పన్ను రేట్లు అమలులో ఉన్నాయి. వాటిని సరళీకృతం చేసి మూడు, నాలుగు రేట్లకు రెడ్యూస్ చేయడానికి పరిశీలిస్తున్నాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇలా అయితే ఎలా సార్? మంత్రిగారిని చెప్పమనండి సార్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– మాకు క్లారిఫికేషన్ చేయడానికి కూడా అవకాశమివ్వరా సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏం క్లారిఫికేషన్ చేస్తారండీ. మినిస్టర్‌గారు క్లియర్‌గా చెప్పేశారు కదా.

శ్రీ ఎన్. స్వామిదాస్:– అధ్యక్షా, ఈ కమర్షియల్ ట్యాక్సెస్ వల్ల ప్రతి సంవత్సరం ఎంత ఆదాయం వస్తుంది? పేదవారికి ఉపయోగపడే విధంగా రేషన్ రేషనలైజ్ చేయడం వల్ల పేదవర్గాల వారికి, అదేవిధంగా స్వల్పంధరంగా ఆదాయం పెల్లడించే వారికి, చిన్న పరిశ్రమల – వారికి ఎటువంటి ప్రోత్సాహాలు లభిస్తాయి ....

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– రాష్ట్రం మొత్తం వేదురుకొంగుల కుంభకోణం జరుగుతున్నది అధ్యక్షా .....

శ్రీ కె.ఇ. ప్రభాకర్:– అధ్యక్షా, వారు కలప స్మగ్లింగ్ గురించి, మంథని అడవులలో జరిగిన దాని గురించి అడిగితే సమాధానం చెప్పడం జరిగింది. ఇంకా వల్లమల అడవుల గురించి అడిగితే ఎంత వనరులు చేసిందో చెప్పాను. ఇంకా వెహికల్స్ స్వాధీనం చేసుకున్న వివరాలు చెప్పడం జరిగింది. దీనిపైన సెపరేట్ క్వశ్చన్ వేస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ నెం. 7032, మినిస్టర్ ఫర్ హోం.

శ్రీ ఎన్. స్వామిదాస్:– సార్, మంత్రిగారు ఇంకా సమాధానం చెప్పలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్ ఫారెస్ట్ మినిస్టర్‌గారు రిప్లయ్ చెప్పడం జరిగింది. కమర్షియల్ ట్యాక్సెస్ మినిస్టర్‌గారిని మళ్ళీ చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఎన్నిసార్లు చెప్పాలి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ నెం. 8580, మినిస్టర్ ఫర్ కమర్షియల్ ట్యాక్సెస్?

వాణిజ్య పన్నులను హేతుబద్ధం చేయుట

85–

*8580–శ్రీ ఎన్. స్వామిదాస్:– వాణిజ్య పన్నుల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) పేద పెట్టుబడిదారులకు సహాయపడుటకు, స్వయంఉపాధి, నైపుణ్యాలను ప్రోత్సహించుటకు, పరిశ్రమలను ప్రోత్సహించుటకు వాణిజ్య పన్నులను హేతుబద్ధం చేయాలని ప్రతిపాదన ఉన్న విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, దానిని చట్ట రూపంలోకి ఎప్పుడు తీసుకువస్తారు?

వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ ఎస్· సత్యనారాయణరావు):– (ఆ) అవునండీ· విధానాలను సరళీకరించాలనే దృష్టితో, అసెస్‌మెంటుదారులతో సమ్మతి మరింత పెంచేందుకు, పన్ను రేట్లను హేతుబద్ధం చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది·

(ఆ) విధానపరమైన నిర్ణయం తీసుకున్న వెనువెంటనే అవసరమయ్యే శాసనాపర మైన ఇతర మార్పులను ప్రవేశపెట్టడం జరుగుతుంది·

శ్రీ ఎస్· స్వామిదాస్:– అధ్యక్షా, ప్రస్తుతం అమలులో ఉన్న పన్ను రేట్లు ఎన్ని? రేషనలైజేషన్ వల్ల ఎన్ని రకాల పన్ను రేట్లు అమలులో ఉంటాయి? ప్రస్తుతం ఎంత ఇన్‌కం వస్తున్నది? రేషనలైజేషన్ వల్ల ఎంత ఇన్‌కం వస్తుంది? అదేవిధంగా మంత్రిగారిని మీ ద్వారా అడిగేదేమంటే పేద పెట్టుబడిదారులకు, అదేవిధంగా పార్ట్‌టైమ్ డిస్‌క్లోజర్ స్కీం ద్వారా స్వచ్ఛందంగా ఆదాయం వెల్లడించే వారికి ప్రోత్సాహకరంగా ఇచ్చే రాయితీలేమిటి? ఇంతవరకు ముందు నేను అడిగిన ప్రశ్నలకు స్పష్టంగా సమాధానం రాలేదు అధ్యక్షా· మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను· ఇప్పుడు వచ్చే ఇన్‌కం ఎంత? గత సంవత్సరం ఎంత వచ్చింది? రేపు ఈ రేషనలైజేషన్ వల్ల ఎంత ఇన్‌కం వస్తుంది? ఇది పేద పెట్టుబడిదారులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది?

శ్రీ ఎస్· సత్యనారాయణరావు:– అధ్యక్షా

డా·డి·ఎల్· రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, కమర్షియల్ ట్యాక్సెస్ ఆదాయంలో దాదాపు రూ· 5500 కోట్లు ప్రభుత్వానికి నష్టం వస్తుందని ఉంది· ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి·

శ్రీ ఎస్· సత్యనారాయణరావు:– అధ్యక్షా, ప్రస్తుతం 20 రకాల పన్ను రేట్లు ఉన్నాయి· సరళీకృతం చేసి మూడు, నాలుగు రకాల పన్ను రేట్లను అమలుపరచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది· జనవరి, 1999 వరకు ఈ సంవత్సరం రూ· 3186·37 కోట్లు ఆదాయం వచ్చింది· గత సంవత్సరం రూ· 3154·73 కోట్లు వచ్చింది· గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ· 31·64 కోట్లు ఎక్కువ వచ్చింది· ఈ సంవత్సరం ఇంకా ఒక నెల రోజులు మిగిలివుంది· ఆ వివరాలు ఇంకా అందవలసివుంది·

శ్రీ కె· రామకృష్ణ (అనంతపూర్):– అధ్యక్షా, రెండవ క్వశ్చన్‌కు సప్లిమెంటరీ ఇవ్వరా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– లేకపోతే ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయండి సార్.

శ్రీ జి. బాల్‌రెడ్డి:– సార్, చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ సార్ ఇది. పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– సార్, రాష్ట్రానికి చాలా నష్టం జరుగుతున్నది. ఎలా జరుగుతున్నదని అడిగితే దానివేసే సమాధానాలు చెబుతున్నారు. కాబట్టి పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారూ, పోస్ట్‌పోన్ చేయమంటారా?

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:– ఐ యామ్ రెడీ టు ఆన్సర్ సార్.

శ్రీ ఎన్. స్వామిదాస్:– సార్, నాకు పూర్తి సమాధానం రాలేదు సార్?

10.00 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంతకుముందే మంత్రిగారు సమాధానం చెప్పారు, స్వామిదాసుగారు మీరు మూడుసార్లు అడిగితే మూడుసార్లు మంత్రిగారు సమాధానం చెప్పారు, మళ్ళీ యిప్పుడు ఏమి అడుగుతారు?

శ్రీ ఎన్. స్వామిదాసు:– అధ్యక్షా, మంత్రిగారిని మీ ద్వారా అడిగేదేమంటే, ఈ పేద పిసియోగదారులకు సహాయపడే విషయం అదేవిధంగా వాలంటరీ డిస్‌క్లోజర్ స్కీము గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:– అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న 20 రకాల టాక్స్ రేట్లను మూడు నుంచి నాలుగుకు రెడ్యూస్ చేయాలనే విషయాన్ని పరిశీలన చేస్తున్నాం, పేదలకు, అనేక వర్గాల వారికి సక్రమంగా రేట్లను యింప్లిమెంట్ చేయాలని, అదేవిధంగా పిడిఎస్‌ను యింప్లిమెంట్ చేయాలని, టాక్స్ విషయంలో అనేక రేట్లు లేకుండా, ఎటువంటి కన్‌ఫ్యూజన్ లేకుండా సమతుల్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రేట్లను రేషనలైజ్ చేస్తున్నాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రప్రభుత్వానికి ఎక్కువ శాతం ఆదాయం వచ్చేది కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ నుంచే, యిది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి అడుగుతున్నాను. మన రాష్ట్రం యొక్క ప్లాన్ బడ్జెట్ సుమారు అయిదు వేల కోట్లు ఉంటుంది, అయితే ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో రూ. 5500 కోట్లు మేరకు కమర్షియల్ టాక్స్ ఎక్స్‌ంప్షన్ ప్రభుత్వం యివ్వడం జరిగిందని ఈ రోజు డి.సి.లో జి.ఓ.ల వివరాలతో సహా వచ్చింది. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో యింత పెద మొత్తంలో టాక్స్ ఎక్స్‌ంప్షన్ యిస్తే ఈ రాష్ట్రం యింక ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది? తెలుగుదేశం పార్టీ ఎం.పి., ఫిల్మ్ యాక్టర్ శారదకు చెందిన దాక్షిణ్ ఫ్యాక్టరీకి అయిదు కోట్లు మేరకు టాక్స్ ఎక్స్‌ంప్షన్ యివ్వడం జరిగింది. ఈ విధంగా ఎవరెవరికి ఎంతెంత యిచ్చారో వారి పేర్లను చెప్పమనండి. సరళీకృత ఆర్థిక విధానం పేరు చెప్పి ఎవరెవరికి ఎంతెంత యిచ్చారో లిస్టు చెప్పమనండి సార్.

శ్రీ కె· రామకృష్ణ:– అధ్యక్షా, యిందులో పేద పినియోగదారులని చెప్పారు, అసలు పేదపినియోగదారులంటే ఎవరో మాకు అర్థం కావడం లేదు· నేను, ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఈ కమర్షియల్ టాక్స్‌ను వసూలు చేసే విషయంలో స్వచ్ఛందంగా వెళ్ళడి చేసే విధానాన్ని చేస్తామని చెప్పారు, అయితే ఇపుడున్న చట్టాలను ఉపయోగించి సక్రమంగా వసూలు చేయడానికి ఎలాంటి ఇబ్బందులున్నాయి? జి·ఓ·ఎంఎస·నెం·187, డి· 21·11·95ను ప్రభుత్వం జారీ చేసిన మాట వాస్తవమేనా? జి·ఓ·ఎంఎస·నెం·9, డి· 6·1·99 ద్వారా, పెట్టుబడిదారులను ప్రోత్సహించాలనే పేరుతో రూ· 5500 కోట్ల మేరకు ప్రభుత్వం టాక్స్ ఎక్సంప్షన్ ఇవ్వడం వాస్తవమేనా? ఈ రెండు జి·ఓ·లకు సంబంధించిన సమాచారాన్ని సభలో పెట్టాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నకిరేకల్):– అసెస్‌మెంట్‌దారులను దృష్టిలో ఉంచుకొని సరళీకరించాలనే నిర్ణయం తీసుకున్నామని అన్నారు, అసలు ఏ రకమైన సరళీకరణ చేయాలని మీరు నిర్ణయం తీసుకున్నారు? దాని గురించి స్పష్టంగా సమాధానం చెప్పండి·

ఇక రెండవది ఏమంటే, పేద పినియోగదారులను దృష్టిలో ఉంచుకొని చేస్తామన్నారు, వారికి కమర్షియల్ టాక్స్ ఉండదు కదా, కేవలం అమ్మకందార్లకు తప్ప పినియోగదార్లకు ఏ విధంగా ఉంటుందో మాకు అర్థం కావడం లేదు· అసలు మీరు చేసిన సరళీకృత విధానం ఏమిటో చెప్పండి·

శ్రీ ఎస్· సత్యనారాయణరావు:– ఇష్టం వచ్చినట్లు టాక్స్ ఎక్సంప్షన్ యిస్తున్నారని గౌరవసభ్యులు చెప్పడం జరిగింది, అలా చేయడం లేదు, అగ్రికల్చర్ యింప్లిమెంట్స్‌కు సంబంధించి చిన్నచిన్న పార్ట్‌కు యివ్వడం జరుగుతోంది, ఆ లిస్టును హౌస్‌కు సమర్పిస్తాను, రాఘవరెడ్డిగారు పేదం గురించి అడిగారు, ఫుడ్ ఐటెమ్స్‌ను పరిశీలించి దానికి సరళీకృత విధానం యింప్లిమెంట్ చేయాలనే విషయం పరిశీలనలో ఉంది, ప్రస్తుతం ఉన్నటువంటి 20 రకాల రేట్లను కన్‌ఫ్యూజన్ లేకుండా 4, 5 రేట్లవరకు తగ్గించాలనే ఉద్దేశ్యంతో రేషనలైజ్ చేస్తున్నాం, సంబంధిత జి·ఓ·లను హౌస్‌లో పెడతానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– కార్పొరేషన్ అస్తులు అమ్ముకుంటున్నారు సార్, సరళీకృత ఆర్థిక విధానం పేరుతో కార్పొరేషన్ అస్తులను అమ్ముకుంటున్నారు, ఆ అస్తులను కాపాడండి సార్·

శ్రీ కె· రామకృష్ణ:– అధ్యక్షా, అసలు ఆ జి·ఓ·లు ఎందుకు, వాటి యింపాక్ట్ ఏమిటి? వాటి గురించి మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాము·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఎప్పటిలోగా ఆ జీ·ఓ·లను హౌస్‌లో పెడతారో చెప్పమనండి సార్, రేపా లేక ఎల్లుండా? ఎప్పుడు ప్లేస్ చేస్తారో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒక వారం లోపు వాటిని హౌస్‌లో పెడతారు, దయచేసి కూర్చోండి·

అశ్లీల చిత్రాల ప్రదర్శన

26–

*7032– సర్వశ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి), పి· నారాయణరావు (మునుగోడ్), పి· అచ్చయ్య (ఎల్లమంద), కె· సుబ్బరాజు (విజయవాడ–పడమర), పి· సారయ్య (పార్కల్), ఎం· అంజనేయులు (పెందుర్తి):– హోం, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేయగలరా:

(ఎ) రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదులోని కొన్ని సినిమా థియేటర్లు అశ్లీల చిత్రాలను రహస్యంగా ప్రదర్శిస్తున్న విషయం వాస్తవమేనా:

(బి) పదే పదే చేసిన దాడులు ఫలితాలనీయని విషయం కూడా వాస్తవమేనా:

(సి) అయినచో, అట్టి కార్యకలాపాల అణచివేతకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

హోంశాఖామంత్రి (శ్రీ ఎ· మాధవరెడ్డి):– (ఎ) ఇటువంటి సంఘటనలు కొన్ని అప్పుడప్పుడు అధికారుల దృష్టికి వస్తున్న విషయం వాస్తవమే·

(బి) లేదండీ తరచుగా దాడులు జరపడం వల్ల మంచి ఫలితాలు ఉన్నాయి· అశ్లీల చిత్రాల ప్రదర్శనను చాలామటుకు అరికట్టడమయింది·

(సి) నిరంతరాయికంగా పెరుపుదాడులను నిర్వహించడం జరుగుతున్నది· ఐ·పి·సి· 1955, ఆంధ్రప్రదేశ్ వంటి చిత్రాల (క్రమబద్ధీకరణ) చట్టం, దాని క్రింద గల నియమాల క్రింద అపరాధులపై కేసులు బుక్ చేయడం జరుగుతున్నది·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, మానవత్వం లేకుండా, మాతృస్థానాన్నే అవమాన పరిచేటటువంటి అశ్లీల్యాలు వేసి సొమ్ము వేసుకుంటున్నవారికి జ్ఞానోదయం కలిగించే ప్రశ్న యిది· అయినప్పటికీ గవర్నమెంటు అంటీఅంటనట్టుగా, ముట్టీముట్టనట్టుగా మాట్లాడడం కాస్త బాధాకరంగా ఉంది, అయినా ఒప్పుకున్నారు, ఇటువంటి సంఘటనలు అక్కడక్కడ జరుగుతూన్నాయని ఒప్పుకున్నారు, అందుకు సంతోషం తెలియజేస్తూ, జరిగినటువంటి సంఘటనల మీద మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నారు, ఇటువంటి అశ్లీల్యాలను అరికట్టడానికి తమరు తీసుకున్న చర్యలేమిటి? తరుచుగా దాడులు నిర్వహించడం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు, అశ్లీల చిత్రాలను ప్రదర్శిస్తున్నటువంటి యజమానుల మీద దాడులు చేసి ఎటువంటి చర్యలు తీసుకున్నారు, ఆ విధంగా దాడులు చేసి ఎంతమేరకు అరికట్టగలిగారు, ఎన్ని కేసులను బుక్ చేశారు, ఎంతమందికి శిక్షలు వేశారు? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను·

10·10 ఉ· శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా గత రెండు సంవత్సరాల నుంచి చూసినట్లయితే 1997వ సంవత్సరంలో 26 కేసులు బుక్ చేశాము· 1998వ సంవత్సరంలో 26 కేసులు బుక్ చేశాము· 1998వ సంవత్సరంలో 52 కేసులు బుక్ చేశాము· 1999వ సంవత్సరంలో 7 కేసులు బుక్ చేశాము· ప్రధానంగా వినమల్లయ్యగారు సిడి విషయం అడిగారు· సిడిలో సుమారు 13 థియేటర్ల మీద కేసు బుక్ చేయడం జరిగింది· కావ్యా 35 ఎం·ఎం·, రామకృష్ణా 70 ఎం·ఎం·, షాలిమార్ 70 ఎం·ఎం·, లంబా 70 ఎం·ఎం·, సూర్యా 35 ఎం·ఎం·, రామలక్ష్మీ 70 ఎం·ఎం·, న్యూ హౌస్, శ్యాంథియేటర్ తారకరామా ఇలా కొన్ని థియేటర్లమీద కేసులు బుక్ చేశాము·

నల్గొండ సహకార కేంద్ర బ్యాంకులో బినామీ పంపిణీలో అవకతవకలు

87–

*7667–సర్వశ్రీ ఎస్· నర్సింహారెడ్డి (నల్గొండ), ఎస్· రాఘవరెడ్డి, కె· రంగారెడ్డి (మీర్యాలగూడ):– సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ సహకార కేంద్ర బ్యాంకు మేనేజింగ్ డైరెక్టరుగా పని చేసిన శ్రీ సంజీవరెడ్డి అవినీతికి, అక్రమాలకు పాల్పడిన విషయం వాస్తవమేనా;

(బ) ఆయన జరిపిన అక్రమాలపై విచారణ జరిపారా; అయినచో అందుపై తీసుకున్న చర్య ఏమి;

(ఇ) ఆ సహకార కేంద్ర బ్యాంకులో డి·బి·పి· బినామీ పంపిణీలో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుకు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమి?

సహకార శాఖామంత్రి (డా· మైడి సత్యనారాయణరావు):– (అ) అవునండీ·

(ఆ) అవునండీ· సంబంధిత జనరల్ మేనేజరు నుండి రూ· 4,86,759/– లను రాబట్టేందుకు ఉత్తరువు చేయడమే కాకుండా ఆయనను 29·1·99 తేదీ నుండి సర్వీసు నుండి తొలగించడమయింది·

(ఇ) అవునండీ·

(ఈ) దోషులుగా కనుగొన్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులపై క్రింద వివరించిన విధంగా చర్య తీసుకోవడం జరిగింది·

(I) ఇన్చార్జి, బ్రాంచి మేనేజరు, దేవరకొండ
(II) బ్రాంచి మేనేజరు, నేరుడు చెర్ల

తొలగించడమయింది·
3 ఇంక్రిమెంట్లను నిలిపివేయడమయింది·

ఆరుగురు సూపర్‌వైజర్లకు శిక్షను విధించడమయింది; ఆ వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి;

1: రూ: 1,000/– ల జరిమానా విధించడమయింది;

2: సంచిత ప్రభావంతో రెండు ఇంక్రిమెంట్లను నిలిపివేయడమయింది;

3: ముగ్గురు సూపర్‌వైజర్లకు రికార్డుచేసిన హెచ్చరికలను జారీ చేయడమయింది.

4: సంచిత ప్రభావంతో 2 వార్షిక గ్రేడు ఇంక్రిమెంట్లను నిలిపివేయడమయింది.

శ్రీ ఎన్: నరసింహారెడ్డి:– అధ్యక్షా, నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జనరల్ మేనేజరు సంజీవరెడ్డి స్పెషనర్‌కి సంబంధించి దాదాపు 16 లక్షల రూపాయల నిధులు దుర్వినియోగం చేశారు; కానీ మంత్రిగారు రూ:4,86,759 మాత్రమే అని చెబుతున్నారు; అతనిని తొలగించామని చెబుతున్నారు; ఈ డబ్బు రికవరీకి తీసుకున్న చర్యలు ఏమిటి? సివిల్ కానీ, క్రిమినల్ చర్యలు కానీ ఏమయినా చేపడుతున్నారా, లేదా? అదేవిధంగా డి.బి.వి. రుణాల పంపిణీలో అవకతవకలు జరిగిన మాట నిజమేనా అంటే అవునండీ అన్నారు; ఈ అవకతవకలు ఎలాంటివి? డి:డి:వి: లోన్స్ నల్గొండ జిల్లాలో ఎంత అందజేశారు? దానిలో లబ్ధిదారులకు డబ్బులు ముట్టాయా లేకపోతే బినామీ పాళ్లకు ముట్టాయా? అవి ఎన్నని తేల్చారు? రికవరీ అవుతున్నాయా, లేదా? అధికారుల మీద చర్యలు తీసుకునే సందర్భంలో రూ: 1000లు జరిమానా విధించడం, రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేయడం అనేది వాస్తవమేనా? రూ: రెండు లేదా మూడు కోట్లు దుర్వినియోగం జరిగితే ఈ చర్యలు కో ఆపరేటివ్ యాక్ట్ ప్రకారంగా సమంజసంగా వున్నదా, లేదా?

డాక్టర్ మెట్ట సత్యనారాయణరావు:– అధ్యక్షా, నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్‌గా వున్న సంజీవరెడ్డిగారి మీద 25-4-96న మొట్టమొదటిసారిగా ఫిర్యాదు వచ్చింది. వెంటనే విచారణ చేయమని 18-5-96న యిచ్చారెడ్డిగారు మంత్రిగా వున్న సమయంలో అప్‌కాబ్ జి:ఎం:గారిచే విచారణ జరపమని ఆదేశించడం అయింది; విచారణ అధికారి తన నివేదికను 25-11-96న యివ్వడం జరిగింది; దాని ఆధారంగా సంజీవ రెడ్డిగారిని 27-1-97న సస్పెండ్ చేస్తూ సమగ్రమైన ధర్యాప్తు చేయమని ప్రసాద్, సి:జి:ఎం: అప్‌కాబ్‌ను విచారణాధికారిగా నియమించడం జరిగింది; ఈ ఉత్తర్వుపైన సంజీవరెడ్డిగారు దాఖలు చేసిన రిట్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది; ఈ లోగా ప్రసాద్‌గారు బదిలీ కావడంతో మరల రాంతీర్థ్, జి:ఎం: అప్‌కాబ్‌ను 22-5-97న విచారణాధికారిగా వేయడం జరిగింది; విచారణ రిపోర్టు 22-12-97న అందింది; దాని ప్రకారంగా ఆరోపణలు రుజువు అయినందున 29-1-99న సంజీవరెడ్డిగారిని పదవి నుంచి తొలగిస్తూ రూ: 4,86,759లు తిరిగి బ్యాంక్‌కి చెల్లించవలసినదిగా ఆజ్ఞాపించడం అయింది; దీనిపైన అతను వివరణ ఇచ్చిన వెంటనే సొమ్ము రికవరీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను; సి: అండ్ డి:కి ఓన్లీ పెనాల్టీయేనా? ఇంక్రిమెంట్స్ కూడా కట్ వేస్తున్నట్లు వారు చెప్పడం జరిగింది.

ని అండ్ డి· ఇ· ప్రకారం అయితే ఫ్లెనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చరిటీస్ జరగలేదు. డిపార్ట్‌మెంట్ హౌసింగర్‌లో జరిగింది· దాని గురించి కూడా సెప్టెంబర్ 96న ఆఫీషియల్ కొనల్ మేనేజర్, నల్గొండ డి·సి·సి·బి· కి·ఎం·, దేవరకొండ బ్రాంచిని సందర్శించిన సందర్భంగా కొన్ని డెవలప్‌మెంటల్ ట్రాయబల్ హౌగ్యాం లోన్స్ అప్లికేషన్స్‌ను పరిశీలించడం జరిగింది· ఈ అప్లికేషన్స్ రుణాల మంజూరులో అధికారులు కొన్ని అవకతవకలకు పాల్పడ్డారని గుర్తించడం అయింది· వెంటనే దేవరకొండ బ్రాంచ్ ఇన్‌చార్జ్ మేనేజర్‌గా పనిచేస్తున్న వీరభద్రను సస్పెండ్ చేస్తూ 13–9–96న ఉత్తర్వులు జారీ చేయడం అయింది· ఈవిధంగా సమగ్ర పరిశీలన జరిపిన పిదప ఇందుకు సంబంధించిన మరో నలుగురు అధికారులపై కూడా సెక్షన్ 51 క్రింద విచారణకు ఆదేశించడం అయింది· ఈ నివేదిక ఆధారంగా బ్రాంచ్ మేనేజర్ వీరభద్రకు 24–3–97న షోకాజ్ నోటీసు ఇచ్చి 31–3–97న సర్వీసు నుంచి తొలగించడం అయింది· అదేవిధంగా జనరల్ మేనేజర్ మీద కూడా చర్యలు తీసుకోవడం జరిగింది· మిగిలిన సూపర్‌వైజర్స్ సస్పెన్షన్ పైన ఆర్·సి·ఎస్· ముందు రెవ్యు పిటీషన్ దాఖలు చేయగా 27–12–97న ఆర్·సి·ఎస్· వారిని తిరిగి సర్వీస్‌లోకి తీసుకోమని ఉత్తర్వులు జారీ చేసింది· అయినప్పటికీ ఈ నలుగురు ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు యివ్వడం జరగలేదు· మరల ఈ లోపుగా 51వ సెక్షన్ క్రింద విచారణ అయిన తరువాత దాని ఆధారంగా ఈ సూపర్‌వైజర్స్‌ను సర్వీసు నుంచి తొలగించడానికి కూడా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది· మరల హైకోర్టును ఆశ్రయించి ఆర్·సి·ఎస్· ఇచ్చిన ఉత్తర్వులను అమలుచేయమని వారిని తిరిగి ఉద్యోగాలలో నియమించుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా హైకోర్టు ఆదేశించడం జరిగింది· హైకోర్టు వారి ఆదేశానుసారం 19–6–98న తిరిగి సియమిస్తూ వారు ఇచ్చిన పిటీషన్ పైన మరల విచారణ జరిపించవలసిందిగా ఆదేశించడం అయింది· మరి ఎంక్వయిరీ ఆఫీసర్ 27–7–98న రిపోర్టు సమర్పిస్తూ వీరు ఇచ్చిన రుణాలు నిజమే అని చెప్పడం కూడా జరిగింది· అయినప్పటికీ వంద శాతం డెట్ కన్వర్షేషన్ రిపోర్టులో అన్ని పి·ఎ·సి·ఎస్·ల నుంచి రానందున వీరిపై ఇంకా తీసుకోవలసిన చర్యలు వున్నాయి· ఈ సందర్భంగా డి·బి·పి· లోన్స్ మంజూరు విషయంలో మొత్తం టీమ్స్‌లో 21 బ్రాంచీలు తనిఖీ చేయవలసినదిగా హౌస్ కమిటీ కోరినది· దాని ప్రకారంగా 21 బ్రాంచీలను హౌస్ కమిటీ సలహా ఇచ్చిన తదనుగుణంగా సెక్షన్ 51 ప్రకారం 21 బ్రాంచీలు అదేవిధంగా 109 పి·ఎ·సి·ఎస్·లను విచారణ చేయడం జరిగింది· ఆ విచారణ రిపోర్టు ఆధారంగా మరొక 8 మందిని దోషులుగా గుర్తించడం జరిగింది· 1995–96వ సంవత్సరంలో విడుదల చేసిన రూ· 565·80 లక్షలు డి·బి·పి·లోను తిరిగి వంద శాతం డెట్ కన్వర్షేషన్ చేయడం జరుగుతున్నది· ఈ ప్రక్రియలో 109 పి·ఎ·సి·ఎస్·లలో 18,149 మంది సభ్యులు వున్నారు· ఇప్పటికి 84 పి·ఎ·సి·ఎస్·లలో 10,140 మందిని విచారణ చేయడం జరిగింది· ఇంకా 25 పి·ఎ·సి·ఎస్·లలోని 8000 మందిని విచారణ చేయవలసిన అవసరం వున్నది· ఇవన్నీ మార్చి నెలాఖరుకు పూర్తి చేసిన తరవాత ఇందుకు సంబంధించి బాధ్యులయిన వారి మీద చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ నెం· 7555·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:– అధ్యక్షా, దినామీ పేర్ల మీద ఇచ్చింది తేలిందా? అక్రమాలకు పాల్పడిన విషయం తేలిందా?

10·20 ఉ· శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– నాలుగ్నెదు కోట్ల రూపాయలు తింటే, సమాధానం సరిగా చెప్పకపోతే ఎట్లా? ఆఫీసర్స్ ఎందుకు ఉన్నారంటే తినడానికి, ఎందుకు ఉంది ప్రభుత్వం ఇంటే కమ్మడానికి అనే రకంగా ఉంది· ప్రశ్న వాయిదా వెయ్యండి·

శ్రీ కె· రామకృష్ణ:– ప్రశ్న వాయిదా వెయ్యండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మార్చి నెలాఖరులోగా రిపోర్టు సబ్మిట్ చేస్తామని అన్నారు అసెంబ్లీ జరుగుతూ ఉంటుంది కదా? కూర్చోండి· సింగిల్ సప్లిమెంటరీనే·

డాక్టర్ మెట్టి సత్యనారాయణ రావు:– అర్బన్ బ్యాంక్, టీనామీ బ్యాన్సయాక్షన్స్ జరిగాయా అన్నారు· అటువంటివి జరగలేదు· పొలిటికల్ ఇన్ఫ్లుయెన్సులు జరిగాయి· దాని మీద చెప్తుమంటే చెబుతాను· వివరంగా సమాధానం చెప్పాను· మార్చి ఆఖరులోగా ఎంక్వయిరీ వేసి, చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మార్చి పోతే మనం ఉండము· అయన చెప్పరు· అదెట్లా? 1996లో జరిగితే 1999లో యాక్షన్ తీసుకున్నారు· డబ్బు వసూలుకు చర్య లేదు· ప్రశ్న వాయిదా వెయ్యండి· తరువాతయినా వస్తుంది·

డాక్టర్ మెట్టి సత్యనారాయణరావు:– పూర్తిగా వివరాలు చెప్పాను· వాయిదా ఎందుకు? ఇన్ఫ్లుయెన్సులు లేవని చెప్పాను· మొత్తం వివరాలు ఇచ్చాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెంబర్స్ అడుగుతున్నారు· పోస్ట్పోన్ చేస్తున్నాము·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– వాయిదా వెయ్యండి· నేను రుజువు చేస్తాను· వారి వద్ద ఈయన కొంత తెమ్మకున్నారు· రుజువు చేస్తాను· ఏం మాట్లాడుతున్నారు? రూ· 5 కోట్ల రాకా మింగితే, కమ్మెందుకు మూస్తున్నారు·

డాక్టర్ మెట్టి సత్యనారాయణరావు:– పోస్ట్పోన్మెంట్ అవసరం లేదు· అన్నీ విషయాలు సబ్మిట్ చేశాను·

(ఇంటరప్షన్స్)

కర్నూలు జిల్లా ప్యాపిలిలో బస్ స్టాండు

88–

*7555–శ్రీమతి బి· శోభారాణి (ఆళ్లగడ్డ), సర్వశ్రీ పి· కేశవ్ (ఉరవకొండ), ఆర్· వందరుశేఖర్ రెడ్డి, ఎస్·వి·సి·పాండ్· అప్పల నాయుడు (బొబ్బిలి), శ్రీమతి వై· సీతా దేవి (ముదినేపల్లి), సర్వశ్రీ రెడ్డి సత్యనారాయణ, శేషంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), చింతల రామచంద్రారెడ్డి (పాయల్పాడు):– రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలు జిల్లాలోని మండల కేంద్రం పాణ్యంలో బస్‌స్టాండు నిర్మాణం కోసం రెండు దశాబ్దాల క్రితం ప్రభుత్వం భూమిని సేకరించినదా;

(ఆ) ఆ స్థలం నిమిత్తం ఆర్·టి·సి· నిధులను విడుదల చేసిన తర్వాత కూడా పాణ్యం బస్‌స్టాండు నిర్మాణం కోసం ఆర్·టి·సి·కి ఇంకా అధీనం చేయలేదా;

(ఇ) పాణ్యం మండలంలో 22 గ్రామ పంచాయతులు 53 గ్రామాలు ఉన్న విషయం అదీ 7వ నెం· జాతీయ రహదారిలో హైదరాబాద్, బెంగుళూరుల మధ్య కలదను విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఈ) అయినచో, ప్రభుత్వం పాణ్యంలో బస్ స్టాండు పనులను శీఘ్రతరం కావిస్తుందా?

రవాణా శాఖమంత్రి (శ్రీ కె· చంద్రశేఖర రావు):– (అ) అవునండీ· పాణ్యంలో బస్సు స్టేషనును నిర్మించే నిమిత్తం, 1984, సంవత్సరంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 2·04 ఎకరాల పిసీ్ర్ణం గల స్థలాన్ని సేకరించింది· అయితే, కోర్టు వివాదాల కారణంగా రెవెన్యూ అధికారులు దానిని అప్పగించలేదు·

(ఆ) అవునండీ· రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిహారం నిమిత్తం పైకాన్ని కర్నూలులోని రెవెన్యూ డివిజనలు అధికారి వద్ద ఇప్పటికే డిపాజిటు చేసింది·

(ఇ) అవునండీ·

(ఈ) రెవెన్యూ అధికారులు ఆ స్థలాన్ని అప్పగించిన తరువాత కోర్టు వివాదాలు పరిష్కారమైన తర్వాత, పాణ్యంలో బస్సుస్టేషను నిర్మాణాన్ని ఆర్·టి·సి· పరిశీలిస్తుంది·

శ్రీ ఆర్· చంద్రశేఖరరెడ్డి:– అధ్యక్షా, ఈ ప్రశ్న వేసినప్పటి నుంచీ డెవలప్‌మెంట్ లేదు· చాలా కాలంగా అక్కడ ప్రజల కోరిక· త్వరగా ఎక్స్‌పిడైట్ చేసి, పూర్తి చెయ్యాలి· తరచుగా హామీలతోనే జరుగుతోంది, పని కావడం లేదనేది అక్కడి వారి అభిప్రాయం· త్వరగా చెయ్యాలి·

శ్రీ కె· చంద్రశేఖరరావు:– కోర్టు వాయిదాల వల్ల జాప్యం జరుగుతోంది· ఆర్·టి·సి· వారు కోర్టులో రెగ్యులర్‌గా పర్‌స్యూ చేస్తున్నారు· తప్పకుండా ఎక్స్‌పిడైట్ చేసి, బస్ స్టేషన్ నిర్మాణం చేస్తాము·

రాష్ట్రంలో వెటర్నరీ సబ్ సెంటర్లు

89–

*8710–శ్రీ జి·వి· శ్రీనాథ్ రెడ్డి (పేలేరు):– పశుసంవర్ధక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో దుర్భిక్షానికి గురయ్యే ప్రాంతాలలో వెటర్నరీ సబ్ సెంటర్లను నెలకొల్పాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద కలదా;

(ఆ) అయినచో, చిత్తూరు జిల్లాలోని పీలేరు నియోజకవర్గంలో నెలకొల్పుటకై ఒక వెటర్నరీ సబ్ సెంటర్‌ను మంజూరు చేశారా?

పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ సి· కృష్ణయాదవ్):– (అ) లేదండీ·

(ఆ) రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం 24·11·98న జీ·వో· నెం· 135 ప్రకారం 490 వెటర్నరీ ఇన్‌స్టిట్యూషన్స్‌ను తిరిగి నెలకొల్పుతూ, ఆదేశాలు ఇచ్చాము· పీలేరు నియోజకవర్గంలో మూడు సెంటర్స్ శాంక్షన్ చేయడం జరిగింది· కివరాంపురం గ్రామం, పీలేరు మండలం, ఉడుమ మాణిక్యం గ్రామం, యర్రావారిపాలెం మండలం, చూర్గమంద గ్రామం, సోదం మండలంలో శాంక్షన్ చేశాము· రాష్ట్రవ్యాప్తంగా 490 వెంటర్నరీ సంస్థలను తిరిగి నెలకొల్పుతూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది·

శ్రీ జి·వి· కృష్ణారెడ్డి:– అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాలలో వ్యవసాయం గిట్టుబాటు కాకపోయినా, కొందరు రైతులు పాడి పరిశ్రమ మీద చాలా వరకూ ఆధారపడి ఉన్నారు· చిత్తూరు డిస్ట్ర మిల్క్ ప్రొడక్షన్‌లో టాప్ ఇన్ ది స్టేట్‌గా ఉంది· ఇక్కడ చాలా ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి నెలకొల్పుతూ, కొన్ని సెంటర్స్ ఇచ్చింది· ఇంకా నెలకొల్పాలనే పట్టి ఎక్కువగా ఉంది· గవర్నమెంట్ సీరియస్‌గా ఆలోచించి, కొత్త సెంటర్స్ ఎస్టాబ్లిష్ చెయ్యాలి· నక్సల్బెల్ట్ ఏరియాలో, ట్రైబ్‌మ్ ఏరియాస్‌లో, ప్రభుత్వం ముందుకు వచ్చి, సెంటర్స్ ఇస్తే చాలా సహాయం చేసినట్లు అవుతుంది· మంత్రిగారు ఆలోచించి, కొత్త సెంటర్స్‌కు పర్మిషన్ ఇవ్వాలి·

శ్రీ సి· కృష్ణయాదవ్:– రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువగా వెటర్నరీ సంస్థలు కావాలని విజ్ఞాపనలు వచ్చాయి· ఎం·పి·లు, ఎం·ఎల్·ఏల నుండి, ఇతరుల నుండి కూడా విజ్ఞాపనలు వచ్చాయి· ఇవి దృష్టిలో పెట్టుకుని గవర్నమెంట్ గత సంవత్సరం 490 సెంటర్స్ శాంక్షన్ చేశాము· పీలేరులో మూడు సెంటర్స్ పెట్టాము· ఇప్పటికి కూడా 85 సంస్థలు కావాలని విజ్ఞాపనలు వచ్చాయి· అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి·

GOVERNMENT OWNED CORPORATIONS AND ENTERPRISES

90–

*7956–Q–Sarvasri P. Janardhana Reddy, Gade Venkata Reddy. J.C. Diwakar Reddy (Tadipathri), M. Kodanda Reddy (Musheerabad).

D.L. Ravindra Reddy, D. Nagender, G. Muddukrishnama Naidu (Puttur) and K.R. Suresh Reddy (Balakonda):- Will the Chief Minister be pleased to state:

(a) the number of Government owned Corporations and Enterprises in the State:

(b) whether it is a fact some Corporations have been closed and proposed to be closed; and

(c) if so, the reasons therefor?

Deputising the Chief Minister, Minister for Finance and Legislative Affairs (Sri P. Ashok Gajapathi Raju):- (a) 44

(b) Yes Sir.

(c) (i) Loss of relevance of activities in the present context of liberalised economy.

(ii) Continuous losses causing burden on the State Exchequer.

Sri Gade Venkat Reddy:- Sir, we are aware of the fact that there are about 29 Co-operative institutions in the State. Out of 44 the others are Corporations. The answer that is given for the question 'Whether it is a fact that some Corporations have been closed and proposed to be closed?' is 'Yes Sir'. Is it a condition prescribed by the World Bank in the name of reforms either to privatise or close down all co-operative Institutions and Public Undertakings? Without taking much care how to stablise or how to re-organise, the Government is paving the way for unemployment.

Sri P. Ashok Gajapathi Raju:- There are 44 Corporations/ undertakings. Out of which 17 have been decided by the Government for various levels of action. This is the situation. There are different decisions taken as I have already

mentioned because of loss of relevance of activities in the present context of liberalised economy and also due to continuous losses causing burden on the State Exchequer. If you want details as to what decision has been taken in respect of 17 Corporations I will put before the House.

Regarding AP State Urban Development Corporation the decision of the Government was that it should be merged with the State Housing Corporation. A.P. State Housing Corporation is to continue. Nizam Sugar Factory Limited is to be privatised, A.P. Foods is to continue, A.P. Technological Services is to continue. A.P. State Trading Corporation is to continue. A.P. Seeds Development Corporation is to continue. A.P Agro Industries is to be down sized, A.P. Fisheries Development Corporation is to be wound up. Allwyn is to be wound up. Republic Forge Company is to be wound up. A.P. Meet & Poultry Development Corporation is to down-size. APIDC is to be wound up. A.P. Irrigation Development Corporation is to be privatised. These are some of the decisions taken by the Government.

10·30| శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఆ పేర్లు రికార్డ్ చేయమనండి·
మ్ష·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– వారు వెండప్ చేయడం జరిగింది సర్· కార్మికుల కోసం ఏమి చేశారు? దాని పైన డిస్కస్ చేయాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బడ్జెట్‌లో మాట్లాడండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఆకలి చావులతో కార్మికులు చచ్చిపోతున్నారు· కాంపెన్సేషన్ ఇవ్వలేదు· దీనిపైన చర్చ చేయాలి· దయచేసి పోస్ట్‌పోన్ చేయండి·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్ ఫర్ పంచాయతీ రాజ్·

(అంతరాయం)

ప్రతీది పోస్ట్‌పోన్‌మెంట్ అంటే ఎలా? క్వశ్చనవర్ అయిపోయింది· కూర్చోండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– రాష్ట్ర ప్రభుత్వాన్ని అమ్మేస్తున్నారు· కార్మికులకు ఏమీ చేయడం లేదు· ఇంపార్టెన్స్ ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హౌస్‌లో చెబుతున్నారు కదా· ప్రతిదీ ఇంపార్టెంటే· అన్ని హోస్‌హోన్ చేయమంటే ఎలా?

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– హోస్‌హోన్ చేయండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాఘవరెడ్డిగారు ఎన్ని క్వశ్చన్స్ హోస్‌హోన్ చేస్తారు?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– కార్పొరేషన్స్ అమ్మేస్తున్నారు· ఉద్యోగులకు భద్రత లేదు· పి·ఆర్·ఎస్· లేదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– పి·ఆర్·ఎస్·లేదు పి·ఎఫ్ లేదు· గ్రాట్యుయిటీ లేదు· ఫ్యాక్టరీస్ అన్ని అమ్మేస్తున్నారు·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– హోస్‌హోన్ చేయండి సర్·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– దీనిపైన గవర్నమెంట్‌ను ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏమి స్టేట్‌మెంట్ ఇవ్వాలమ్మ? బడ్జెట్‌లో మాట్లాడండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– హోస్‌హోన్ చేయండి సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఓ·కె· హోస్‌హోన్డ్·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have already brought all the information. Whatever they want I am ready to answer. We are unnecessarily postponing the questions. We are cutting extremely sorry figure. It is because of the irresponsible behaviour of the Opposition Members.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హోస్‌హోన్ చేస్తున్నాను· కూర్చోండి

శ్రీ డి. నాగేందర్:– ఇర్రిస్పాన్సిబిల్ బిహేవియర్ అంటున్నారు సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు పోస్ట్‌పోన్ చేయమంటే చేశాను. మళ్లీ ఏమిటి?

శ్రీ డి. నాగేందర్:– ఇర్రిస్పాన్సిబుల్ బిహేవియర్ అని మంత్రిగారు చెబుతున్నారు.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:– అయనే ఇర్రిస్పాన్సిబుల్‌గా ఉన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నాగేందర్‌గారూ, ఎందుకు కేకలు వేస్తారు? కూర్చోండి. పోస్ట్ పోన్ చేసిన తరువాత ఇంకా ఏమిటి? కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:– సిగ్గుచేటు సర్.

స్వల్ప వ్యవధి ప్రశ్న

9038–సి–సర్వశ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట), పి. చెన్నయ్య (కోడూరు), బి.సి. గోవిందప్ప:– గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

(ఎ) రాజంపేట నియోజకవర్గంలో అంగుటూరు, ఒబ్బిలి మధ్య వెయ్యేరు నదిపై వంతెనను నిర్మించాలనే ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం వద్ద వున్నదా:

(బి) అయితే, ఆ వంతెనను ఎప్పటిలోగా నిర్మిస్తారు?

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):– (ఎ) అవునండి.

(బి) రూ. 3.65 కోట్ల వ్యయంతో ప్రతిపాదన రివోర్టును ఆమోదం కోసం నాబార్డుకు పంపడమైనది. నాబార్డు ఆమోదించిన తర్వాత పనిని చేపడమవుతుంది.

శ్రీ పి. బ్రహ్మయ్య:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో ఇప్పటికే ఆర్.ఐ.డి.ఎఫ్.–2 క్రింద పంపడం జరిగింది అన్నారు. దాదాపు 8 నెలలు అలస్యం జరిగింది. ఇది ప్రాధాన్యత కలిగిన అంశం. ఇప్పటికే వేయ్యేరు పరివాహకంలో చాలామంది 68 నుంచి 70 వరకు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ప్రక్కనే ఉండే మండలానికి వెళ్లాలంటే రెండు కిలో మీటర్ల ప్రయాణం. కోడూరు నియోజకవర్గం, రాజంపేట నియోజకవర్గంలో ఉండే వారికి దాదాపు 4 మండలాలు 75 కి.మీ. చుట్టు తిరిగి పోయే పరిస్థితి ఉంది. రాయచోటి, గూడూరు నుంచి కూడ కడపకు రాజంపేట నుంచి వచ్చే 6 మండలాల జిల్లా హెడ్ క్వార్టర్సు కడపకు పోవడానికి దాదాపు 50 కి.మీ. తగ్గుతుంది. ఎప్పటి నుంచో పెండింగ్ ఉన్న ప్రతిపాదనను యుద్ధప్రాతిపదిక పైన

గౌరవ మంత్రిగారు పూర్తి చేయించాలని కోరుతున్నాను· ముఖ్యముగా కడప జిల్లాలో ఉండే నాలుగు మండలాలకే కాకుండా నెల్లూరు జిల్లాకు చాలా ప్రాధాన్యత ఉంటుంది· దూర ప్రయాణం తగ్గడానికి అవకాశం ఉంటుంది· త్వరగా నాబార్డ్ నుంచి క్లియరెన్స్ తెప్పించగలరని మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ వి· చెన్నయ్య:– చెయ్యూరు నదిపై వంతెన చాలా అవసరం· ఇది కోడూరు నియోజకవర్గం, రాజంపేట నియోజకవర్గం రెండిటికీ సంబంధించిన ప్రజలకు ప్రయాణ సౌకర్యమే కాకుండా, రవాణా సౌకర్యానికి చాలా ప్రాధాన్యత వహిస్తుంది· ప్రయాణం రెండు మూడు గంటల కాలవ్యవధి తగ్గే అవకాశం ఉంది· ఆ సమయంలో వేరే పనులు నెరవేర్చుకోనే సమయం కలసి వస్తుంది· దయ ఉంచి ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరలో నిర్మాణం పూర్తి చేసి రెండు నియోజకవర్గాల ప్రజలకు సహాయం చేయమని కోరుతున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– రాజంపేట నియోజకవర్గంలో బంగుచూరు, ఒబ్బిలి మధ్యలో చెయ్యూరు నదిపైన ప్రతిపాదించడమైనది· ప్రాథమిక అంచనాల ప్రకారం రూ· 1·50 కోట్లుగా రూపొందించడమైనది· డీటెయిల్ సర్వే చేసిన తరువాత నదిలో ఉన్న నీటి వేగాన్ని తీసుకున్న తరువాత డీటెయిల్డ్ అంచనాలు వేసినప్పుడు రూ·3·65 కోట్లు అయింది· వీనిని నాబార్డ్‌కు ఆర్·ఐ·డి·ఎఫ్–4 క్రింద పంపడం జరిగింది· ప్లానింగ్ అప్రయిజల్ చేసిన తరువాత వారు కొన్ని సూచనలు చేశారు· వాటిని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రాజెక్టు రివోర్టును ఇటీవల మళ్లీ నాబార్డ్ ఆమోదం కోసం పంపడం జరిగింది· ఆమోదం రాగానే పనులు పూర్తి చేస్తాము·

ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

SANCTION OF GOVERNMENT LAND FOR PLANTATION OF TODDY TREES IN VITTAMPET VILLAGE, KARIMNAGAR DISTRICT

61–

8118-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that a representation for sanction of Government land to plant toddy trees in Vittampet Village in Metpalli Mandal in Karimnagar District pending with the Government; and

(b) if so, the action taken by the Government to sanction the land and the time byt which the same will be sanctioned?

A-(a) A representation for sanction of Government land for planning toddy trees in Vittampet village of Metpalli is received from toddy tappers society.

(b) The representation could not be considered since no Government land is available in Vittampet Village of Metpalli Mandal, Karimnagar District.

SANCTION OF GOVERNMENT LAND FOR TODDY TREES PLANTATION IN KOTHADAMRAJPALLI, KARIMNAGAR DISTRICT

62-

8120-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that representations for sanction of Government land for planting toddy trees in Kothadamrajpalli, MOgalipet and Waligonda Villages in Mallapur Mandal in Karimnagar District; and

(b) if so, the action taken by the Government to sanction the lands and the time by which it will be sanctioned?

A-(a) and (b) Representations were received from tappers Co-operative Societies of Damrajpalli, Mogalipet and Waligonda Villages of Mallapur Mandal for sanction of Government land for raising toddy trees. Since no Government land is available in the above villages, the requests could not be considered.

TASK FORCE RAID ON GOLD SHOP, SECUNDERABAD

63-

7912-Q-Sri K. Rambhupal Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the West Zone task Force Team and the Customs Officials have raided a Gold Shop in General Bazar, Secunderabad and seized gold biscuits during May, 1995; and

(b) if so the number of persons arrested and the quantity of gold biscuits recovered and to which country the gold biscuits belong?

A-(a) No, Sir.

(b) Does not arise.

COLLECTION OF TAX ARREARS FROM INDUSTRIALISTS IN HYDERABAD CITY

64-

6536-Q-Sarvasri Jakka Venkaiah and Paturu Ramaiah:- Will the Minister for Commercial Taxes be pleased to state:

(a) whether it is a fact that appropriate steps under 'Deferment of Tax'', has not been taken against three Industrialists belonging to Khairatabad, Narayanaguda and Jeedimetla areas of Hyderabad City, which resulted in arrears of Rs.320 lakhs; and

(b) the action taken against persons responsible therefor and the steps taken to collect those arrears?

A-(a) No, Sir. Inspite of timely action, arrears could not be collected from two firms as they became sick and arrears from the third firm are being collected as per the directions of Hon'ble High Court of Andhra Pradesn.

(b) Action is being taken under R.R. Act in one case and in other case enquiry into the assets possessed by the firm are being ascertained for further action.

DEMOLITION OF HOUSES IN TALAPANURU VILLAGE

65-

6578-Q-Sarvasri Ch. Vittal Reddy, D. China Mallaiah, Ch. Rajeswara Rao and P. Saraiah:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the residents of Talapanuru Village have decided to demolish their houses and to leave the place; and

(b) if so, the reasons therefor and the steps taken by the Government in the matter?

A-(a) No, Sir.

(b) Does not arise.

MINI P.W.S. SCHEMES IN SIRPUR CONSTITUENCY

66-

7790-Q-Sri P. Purushothaam Rao:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the works related to Mini Protected Water Supply and Protected Water Supply Schemes sanctioned in Sirpur Constituency is pending since past several years;

(b) if so, the reasons therefor and the persons responsible for the same; and

(c) whether there is any scarcity of funds to complete the said schemes?

A-(a) No, Sir. Out of 16 Mini Protected Water Supply Schemes taken up in Sirpur Constituency, 13 Schemes are completed and the remaining Schemes are in progress. Out of 4 Mini Protected Water Supply Schemes, 1 Scheme was completed and the remaining 3 Schemes are in progress.

(b) Does not arise.

(c) No, Sir.

INCREASING THE STRENGTH OF DOCTORS IN PRIMARY HEALTH CENTRES

67-

3278-Q-Sri Chikkala Ramachandra Rao:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether there is any proposal with the Government to increase the strength of Doctors in Primary Health Centres; and

(b) if so, whether there is any proposal to appoint another Doctor (2nd Doctor) in Tallarevu P.H.C. in East Godavari District?

A-(a) Yes, Sir.

(b) Tallarevu Primary Health Centre in East Godavari District will be provided with another Doctor.

HEALTH CAMPS ORGANISED BY S.D. HOSPITAL DURING MARCH-AUGUST, 1998

68-

8154-Q-Sri K. Rambhupal Reddy:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) the number of Health Camps organised by Sarojini Devi Eye Hospital in the State during March to August, 1998;

(b) number of persons treated in the said Camps;

(c) whether any compalints received for not taking proper care while treatment during that period; and

(d) if so, action taken against the persons responsible?

A-(a) Total number of Health Camps organised are 96 out of which Surgical Camps are 5, one day screening Camps are 78 and school children survey camps are 13.

(b) Total number of persons treated are 55,777 out of which 54,854 are out patients were treated 686 for cateract 207 I.O.L. Surgeries were performed and 30 other cases treated.

(c) No, Sir.

(d) Does not arise.

INSURANCE POLICY FOR VOLUNTARY BLOOD DONORS

69-

8161-Q-Sri K. Rambhupal Reddy:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether the Government is contemplating the accident Insurance Policy for Voluntary Blood Donors in the State; and

(b) if so, the details in this regard?

A-(a) Yes, Sir.

(b) The Scheme was launched on 15th August, 1998. As per the Scheme every Voluntary Blood Donor is given a Certificate by the Government Blood Bank where the donation was given, for an Accident Insurance Policy worth Rs. 25,000/- for a period of one year from the date of Blood Donation. So far, 8,128 certificates were issued to Blood Donors all over the State. Under this Scheme, a donor can donate blood 3 to 4 times in a year and can get a benefit of Rs. 25,000/- accident insurance cover each time.

P.E.T. SCAN CENTRE AT NIMS

70-

8340-Q-Sri K. Rambhupal Reddy:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that the Department of Atomic Energy has sanctioned amount for P.E.T. SCAN Centres at the NIMS for treatment of Cancer disease; and

(b) if so, the cost of the same and from which company the machine was purchased?

A-(a) No, Sir.

(b) Does not arise.

OFFICE OF M.V.I. IN METPALLI, KARIMNAGAR DISTRICT

71-

7712-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that there is no Office of M.V.I. in Metpally, Karimnagar District; and

(b) if so, there is any proposal to establish the M.V.I. Office?

A-(a) It is a fact that there is no Office of Motor Vehicles Inspector in Metpally.

(b) No, Sir.

RECRUITMENT OF TEACHER POSTS IN MUNICIPALITIES

72-

7776-Q-Sarvasri K. Ramakrishna and V. Narayana Rao:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) number of Teacher Posts that are vacant in various Municipalities in the State; and

(b) steps taken by the Government to fill those vacancies?

A-(a) 2,162 (Two thousand One Hundred and Sixty Two)

(b) In G.O.Ms.No.220, M.A. & U.D. Department, dated 20.4.1988 orders were issued with regard to direct recruitment to the posts of Teachers in Municipality permitting the Commissioner and Director of Municipal Administration, to notify the vacancies in the Municipalities in the State to the District Selection Committees. Accordingly the Commissioner and Director of Municipal Administration, has notified 2,162 Teacher Posts to all the District Selection Committees concerned. Where the matter stands thus, the orders issued in G.O.Ms.No.220, M.A., dated 20.4.1998 were

Questioned before the A.P. High Court by the President, A.P. Chamber of Municipal Chairman and the High Court in its interim order dated 24.6.98 in W.P.M.P.No. 18969/98, in W.P.No. 15902/98, suspended the said G.O. In view of the interim orders of the High Court, the Question of amending the A.P. Municipal Act, 1965 suitably is under consideration of the Government.

WORKS IN L.B. NAGAR MUNICIPALITY

73-

7848(J)-Q- Sarvasri . Ranga Reddy, P. Ramulu, Y. Srinivasa Rao and K. Harishwar Reddy:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the works in the L.B. Nagar Municipality in Malakpet Constituency have come to a halt only for want of required number of Engineering Staff even though funds are there in the said Municipality; and

(b) if so, the action taken thereoin by the Government?

A-(a) No, Sir.

(b) Does not arise.

SICK INDUSTRIES REFERRED TO B.I.F.R.

74-

3711-Q-Sarvasri G. Vijaya Rama Rao, K. Sadasiva Reddy, Seethamsetti Venkateswara Rao and M. Ranga Reddy:- Will the Minister for Major Industries be pleased to state:

(a) the member of Sick Industries referred to B.I.F.R. in the State, District-wise details of industries assisted by B.I.F.R.; and

(b) the total number of employees retrenched due to sick industries?

A-(a) 215, cases of sick industries have been referred to the B.I.F.R. from the A.P. State and 82 Industries are under rehabilitation as per recommendations of B.I.F.R.

(b) The B.I.F.R. ordered for winding up of 35 Units which are assisted by A.P. Industrial Development Corporation. Number of employees retrenched are 5568. (Statement Printed as Annexure-I at Page Nos. 10, 11 & 12).

OPENING OF NEW GOVERNMENT JUNIOR COLLEGE IN GANDHIJI HIGH SCHOOL BUILDINGS, VIJAYAWADA

75-

7506-Q-Sarvasri K. Subba Raju, Vanka Satyanarayana and G.M.N.V. Prasad:- Will the Minister for Higher Education be pleased to state:

(a) whether it is a fact that delay is taking place in the matter of implementation of the proposal that a new Government Junior College should be opened in the Gandhiji High School Buildings located in the old city of Vijayawada; and

(b) if so, the steps being taken on the issue?

A-(a) No, Sir. There is no such proposal. The Question of delay does not arise.

(b) Does not arise.

ELECTRIC SUB-STATION IN DAMMANNAPET VILLAGE, KARIMNAGAR DISTRICT

76-

8057-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Energy be pleased to state:

(a) whether it is a fact tnat there is no electric transformer in Dammannapet Village in Maidpalli Mandal of Karimnagar District; and

(b) if so, the time by which the electric transformer will be set up?

A-(a) No, Madam. There are eight distribution transformers existing in Dammannapet Village in Maidpalli Mandal i.e. three of 100 KVA and five of 63 KVA distribution transformers

(b) Does not arise.

7796-Q-Smt. Kamareddi Gyanni Devi:- Will the Minister for Energy be pleased to state:

(a) whether it is a fact that there is no Electric Sub-Station at Bandalingapur in Ibrahimpatnam Mandal, Karimnagar District; and

(b) is so, the time by which the Electric Sub-station will be set up?

A-(a) Yes, Madam.

(b) The 33/11 KV Sub-station Bandalingapur is covered under Integrated System Improvement Scheme of Karimnagar District which was submitted to Rural Electrification Corporation for posing to external funding. Recently Rural Electrification Corporation has informed that O.E.C.F., Japan's aid is available for System Improvement Schemes for the year 1999-2000. The Integrated System Improvement Scheme for Karimnagar District has been sent to Rural Electrification Corporation for posing to O.E.C.F. funding. The works will be taken up as soon as the scheme is cleared and financial assistance approved by O.E.C.F.

CONSTRUCTION OF VANASAMRAKSHANA SAMITHIS IN KAGAZNAGAR

78-

7792-Q- Sri P. Purushotham Rao:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) the number of 'Vanasamrakshana Samithis' constituted in the forest divisions of Kagaznagar and Bellampally;

(b) the amount spent till now;

(c) whether it has been brought to the notice of the Government that misappropriation has taken place in those 'Vana Samrakshana Samithis'; and

(d) if so, the steps taken in the matter?

A-(a)

		Andhra Pradesh Forestry Project	Out side A.P. Forestry Project
i.	Kagaznagar	35	17
ii.	Bellampally.	40	33

(b)

		Andhra Pradesh Forestry Project	Outside A.P. Forestry Project
		Rs. in Lakhs	
i.	Kagaznagar	82.930	30.761
ii.	Bellampally.	83.137	80.623

(c) 7 (seven) complaints were received, but no misappropriation instances were established except minor procedural deviations were found in (2) sections of Kagaznagar Forest Division.

(d) Disciplinary action against the concerned staff has been initiated.

CASHEW/BAMBOO PLANTATIONS RAISED BY FOREST DEPARTMENT

79-

7875-Q- Sarvasri G. Demudu and K. Subba Raju:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) the number of acres in which fruit gardens (Cashew nut etc.) and Bamboo are being grown by the Forest Department in the State; and

(b) the income being derived every year there from by the Government?

A-(a) During the period from 1978-1987 Cashew Plantations were grown up on an extent of Ha. 18761.00, Bamboo Plantations were grown up even an extent of Ha. 9,918.00 during the period from 1976-1998 by Andhra Pradesh Forest Development Corporation Limited. A statement showing the details of the above said Cashew/Bamboo Plantations raised in the State is placed on

the Table of the House. (Printed as Annexure-II at Page Nos. 13, 14 & 15).

(b) So far an amount of Rs. 1547.43 lakhs is derived from Bamboo Plantations from 1985-86 to 1996-97. Thus the average annual income is about Rs. 200 lakhs. From 1979-80 to 1996-97 an amount of Rs. 2480.21 Lakhs was derived as income from Cashew Plantations. The present annual income varies from Rs. 200 to Rs. 300 lakhs on Cashew sale.

A statement showing the particulars in respect of income being derived every year from out of Bamboo Plantations/Cashew Plantations is placed on the Table of the House. (Printed as Annexure-II at Page Nos. 13 & 14).

LOSSES IN ANANTHAPUR DISTRICT DAIRY

80-

8220-Q- Sri K. Ramakrishna:- Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state:

(a) whether it is a fact that the Ananthapur District Dairy is running in losses;

(b) if so, the reasons therefor; and

(c) the steps taken by the Government for the improvement of its functioning?

A-(a) The Ananthapur District Dairy is Part of the Ananthapur Milk Shed being operated under the control of A.P. Dairy Development Cooperative Federation Limited. The District Dairy is functioning at 19% capacity utilisation. Due to the low procurement, its operating costs are higher when compared to Milk Chilling Centre, Hindupur, where the procurement level is higher and the capacity utilisation is 42%. The Ananthapur District Dairy is treated as a cost centre and the milk procurement is transported to M.P.F., Hyderabad, after processing to cater to the Twin Cities consumers, as in the case of Hindupur also. As such the Anantapur Dairy as a constituent of Ananthapur Milk Shed and can be stated to be operating on no loss/no profit basis.

(b) Does not arise.

(c) Breed upgradation is being taken up to improve milk production with the Technical Assistance of B.A.I.F. and Department of Animal Husbandry which will improve milk production and thereby procurement.

ANNEXURE-I

(Vide answer to clause (b) of L.A.Q. No. 3711)

Sl. No.	Name of the Company	Location of the Company	No. of Employees	Remarks
(1)	(2)	(3)	(4)	(5)
II.	No. of cases where Rehabilitation Package sanctioned by BIFR.			
1.	Amareshwari Cements Ltd.	Nalgonda District	98	Co. is irregular in payments, requesting for DIS.
2.	Annapurna Cements Ltd.	Adilabad	126	Co. is irregular in payments, requesting for C.S.
3.	Reddy Labs Limited.	Medak Dist.	150	The Co. implemented the Rehabilitation Scheme.
4.	A.P. Heavy Machinery and Engg. Ltd.	Vijayawada, Krishna	350	As per the package, the Co. is taken over by SCL.
5.	Circar Papers Ltd.	Nellore	229	
6.	Clean Foods Ltd.	Chittoor Dist.	130	Scheme was implemented and Instn. Banks sanctioned.
7.	Coastal Chemicals Ltd.	Visakhapatnam	133	BIFR felt that the existing management be confirmed.
8.	Coromandal Cements Ltd.	Nalgonda Dist.	250	Package approved.
9.	Crown Casting Ltd.	Sanathnagar, Hyd.	160	The Co. has not paid the dues as per the BIFR Scheme.
10.	Delta Paper Mills Limited.	East Godavari.	263	

(1)	(2)	(3)	(4)	(5)
11.	Exel Rubber Ltd.	Bollaram, Medak.	70	BIFR approved Rehb. package, the Co. paying instalments.
12.	Godavari Plywoods Ltd.	East Godavari.	70	APIDC's stand is to support Rehab. Scheme.
13.	G.S.B. Forge Ltd.	Jinnaram, Medak.	195	BIFR approved Rehb. package, the Co. paying instalments.
14.	Hemadri Cements Limited.	Krishna Dist.	220	
15.	Insulations Plastics Ltd.	Medak Dist.	50	Unit sold.
16.	Jaya Krishna, Aluminium Ltd.	Medak Dist.	150	
17.	Kohinoor Cements Limited.	Nalgonda District.	95	The Co. is not adhearing to BIFR package.
18.	Hyderabad Polyeers Ltd.	Ranga Reddy Dist.	80	
19.	Lumino Lamps Ltd.	Medak Dist.	161	
20.	Monarch Pipes Ltd.	Ananthapur Dist.	77	Reh. Scheme involving DTS is under consideration.
21.	Bassi Ceramics Ltd.	Isnapur, Medak.	300	
22.	Reliance Cellulose products Ltd.	Medak Dist.	200	DTS Case.
23.	Seetharama Cements Ltd.	Mahaboobnagar Dist.	1120	The Co. is paying dues as per BIFR package.
24.	Seven Star Food Products Ltd.	Chittoor Dist.	55	The Co. implemented the Rehab. Scheme.
25.	Sir Silks Ltd.	Adilabad	120	
26.	Sree Rayalaseema Paper Mills Ltd.	Kurnool	700	
27.	Sri Ambuja Astro Chemicals Ltd.	Patancheru, Medak.	200	
28.	Sri Guruvayappan Swamy Oil Fats.	West Godavari Dist.	134	Running unit.

(1)	(2)	(3)	(4)	(5)
29.	Stallion Tyres Limited.	Nacharam, Hyd.	100	Running unit.
30.	Sudha Sewing Threads Ltd.	Samalkot E.G. Dist.	60	BIFr Approved package, under process.
31.	Survarna Cements Ltd.	Nalgonda	213	
32.	PVEC Ploypack Pvt. Ltd.	Kodad Nal-gonda Dist.	70	
33.	VBR Co. Nylons Pvt. Ltd.	Srikakulam	50	BIFR approved Reh. package.
34.	Visakha Fire Ropes Ltd.	Visakhapatnam	54	The Co. is not paying the dues as per the BIFR package.
35.	Aybre utomet Ltd.	Nalgonda	87	
36.	Mildion (I) Ltd.	Medak Dist.	55	The Co. could not imple-ment the scheme.
		Total :	5568	

ANNEXURE-II

(Vide Answer to clause (b) of L.A.Q.No. 7875)

A STATEMENT SHOWING THE PARTICULARS IN RESPECT OF INCOME BEING DERIVED EVERY YEAR FROM OUT OF BAMBOO PLANTATIONS/CASHEW PLANTATIONS

A. Bamboo Plantations (Revenue from 1985-86 to 1996-97) (Rs. in Lakhs).

Year	Revenue (Rs. in Lakhs)
1985-86	2.21
1986-87	60.64
1987-88	55.25
1988-89	44.52
1989-90	86.06
1990-91	103.72
1991-92	152.81
1992-93	195.61
1993-94	149.11
1994-95	241.79

Year	Revenue (Rs. in Lakhs)
1995-96	263.03
1996-97	192.68*
	1,547.43

*unreconciled revenue figure.

B. Cashew Plantations (ARDC + World Bank)

From 1979-80 to 1996-97 (Revenue)

Year	Revenue Rs. in Lakhs
1979-80	6.53
1980-81	13.16
1981-82	18.06
1982-83	14.64
1983-84	13.37
1984-85	33.71
1985-86	26.73
1986-87	56.48
1987-88	106.15
1988-89	138.18
1989-90	138.70
1990-91	145.26
1991-92	166.97
1992-93	374.42
1993-94	208.20
1994-95	297.86
1995-96	325.53
1996-97	296.46*
Total :	2,480.21

*Unreconciled Revenue.

THE STATEMENT SHOWING THE DETAILS OF THE CASHEW/BAMBOO PLANTATIONS RAISED BY A.P. FOREST DEVELOPMENT CORPORATION LIMITED

A. Cashew Plantations:

	Year of Raising	Area in Ha.
i) Taken over Plantations from the Forest Dept.	--	2,964.00

(ii) A.P. Forest Development Corporation

1978	951.00
1979	1,676.00
1980	3,463.00
1981	4,864.00
1982	1,115.00
1983	1,567.00
1984	936.00
1985	930.00
1986	178.00
1987	67.00
Total:	18,761.00

B. Bamboo Plantations:

Year of raising	Area in Ha.
1976	419.00
1977	714.00
1978	1,237.00
1979	1,698.00
1980	2,333.00
1981	1,954.00
1982	938.00
1983	353.00
1989	13.00
1990	29.00
1991	18.00
1998	212.00
Total:	9,918.00

జీరో అవర్

10·40 ఉ· శ్రీ బి· జీవన్‌రెడ్డి:- అధ్యక్ష, ప్రజాస్వామ్యంలో 5 సంవత్సరాల కొరకు ఎన్నికైన ప్రభుత్వం ప్రజాభిప్రాయం మేరకు ప్రజలకు ఉపయోగపడేందుకు పరిపాలన చేయడం సహజం· కాని, ప్రస్తుతం తామే శాశ్వతం అన్నట్లు రాష్ట్రప్రభుత్వం ఒకవైపు రాష్ట్రాన్ని ప్రపంచబ్యాంకుకు తాకట్టుపెట్టడం జరిగింది· గడచిన మూడు సంవత్సరాలలోనే ప్రజానీకంపై 15 వేల కోట్ల రూపాయలు ఆర్థిక భారాన్ని మోపడం జరిగింది· ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆలోచనా విధానంతో ప్రభావితమైన కరీంనగర్ జిల్లా కలక్టరుగారు ఏకంగా రోడ్లు, భవనాల శాఖకు చెందిన కార్యాలయ భవనాలు వున్న దాదాపు 20 వేల చ· అడుగుల స్థలం, కోటి రూపాయలు విలువగల భవనాలను నిర్మూలించి, ఆ స్థలాన్ని అమ్మకానికి పెట్టడం జరిగింది·

ది. 25-2-99న వారి స్వహస్తాలతో జిల్లా కలక్టరుగారి సంతకంతో రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన భవనాలు, సబ్‌డివిజన్ కార్యాలయం, డిప్యూటీ ఎక్సిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, క్వాలిటీ కంట్రోల్ బిల్డింగు, రోలర్స్ రిపేరింగు సెంటరు వున్నాయి. వాటిని నిర్మూలించడం జరిగింది. అన్నిటికంటె ముఖ్యమైంది: ఈ మధ్యలో స్టేట్ హైవేకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం 10 లక్షలతో నిర్మాణం చేసి కనీసం ప్రారంభోత్సవానికి కూడా నోచుకోనటువంటి దానిని తొలగించడం జరిగింది. కేవలం నిధులు సమకూర్చాలనే నెపంతో యీ కార్యాలయాలను అమ్మకానికి పెట్టడం జరిగింది. ప్రభుత్వ విధానం ఏమిటి? ఏ జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా, ఆ జిల్లాలో వుంటే ప్రభుత్వ కార్యాలయాలను కమ్మి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలనే ఆలోచనా విధానం సరైంది కాదు. రోడ్లు, భవనాలు శాఖకు సంబంధించిన చీఫ్ ఇంజనీరుగారు కూడా వివరకు వ్యతిరేకతను వ్యక్తం చేయడం జరిగింది. మేరు ఎక్కడ అయినా స్థలం నిరుపయోగంగా వుంటే, అటువంటి స్థలాన్ని వేలం వేసి ఖజానాను నింపుకుంటే అభ్యంతరం లేదు. కాని రోడ్లు, భవనాల శాఖకు చెందిన భవనాలను పూర్తిగా ఉపయోగించకుండా దాదాపు ఒక కోటి రూపాయలు వివిధ వేసేవాటిని తొలగించి అమ్మకానికి పెట్టే పరిస్థితిని చూస్తుంటే, రాబోయే కాలంలో స్వయంగా శాసనసభ భవనాన్ని కూడా అమ్మకానికి పెట్టి, మాదాపూర్‌లో ...

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి:- వారికి మైకు ఇవ్వండి సార్ ... నేను చెపుతాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ప్రపంచబ్యాంకుకు రాష్ట్రాన్ని తాకట్టుపెడుతోంది. ఇంకోవైపు ప్రభుత్వం కార్యాలయాలను అమ్మకానికి పెడుతున్నారు. ఉదా: కరీంనగర్ జిల్లాలో జిల్లా కలెక్టరుగారు రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన భవన సముదాయ స్థలాన్ని అమ్మకానికి పెట్టారు. ఈ పరిస్థితి ఎలావుందంటే, శాసనసభ భవనాన్ని అమ్మకానికి పెడతారా? పరిపాలనదేసేవారు ఎవరు కూడా శాశ్వతంగా వుండరు. ఎక్కువ డబ్బు వస్తుందని సెక్రటేరియట్‌ను కూడా అమ్మి, మాదాపూర్‌లో సెక్రటేరియట్‌ను కడతారా? వారికి వున్న స్థలాలకు ధర వస్తుందని నిర్ణయం తీసుకుంటారా? ...

శ్రీ టి. గోపాల కృష్ణారెడ్డి:- జిల్లాలలో కలెక్టరు కాంప్లెక్సు కడుతున్నారు. ఆ పథకము వున్నది. ప్రత్యేకంగా వారు చెప్పేది, ఆ పరిధిలోకి వస్తుందా లేదా అవన్ని చెప్పడానికి ....

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా ....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– గవర్నమెంటు ఆస్తులను ఇట్లా అమ్మితే ఎట్లాసార్ ··· వారు చెప్పింది ఓప్పుకుంటున్నారు· అవకాశం యివ్వండి? ····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టరుగారు ఎంక్వయిరీ వేసి చెపుతామన్నారు·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ఒక సూచన సార్ ···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు చెప్పారు కదా? సూచన ఏమి చెపుతారు?

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– మంత్రిగారు చెప్పిన ఇవాళ మూసేస్తే, వారి శాఖకు సంబంధించిన – జిల్లా కేంద్రంలో వున్న భవనాన్ని తొలగించి అమ్మకానికి పెట్టింది కూడా వారి నోటీసులో లేదు అంటే – ప్రభుత్వ పని తీరు ఏ విధంగా వుందో మీరండి? అధ్యక్షా, రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన జిల్లా కార్యాలయాల భవనాలను నిర్మాణించి, ఆ స్థలాన్నీ అమ్మకానికి పెడితే గౌరవ మంత్రిగారి దృష్టికి రాలేదట· వారు ఎంక్వయిరీ చేసి చెప్పుతామంటే, ఇంతకంటే ఘోరం ఏమి వుంటుంది? ···

శ్రీ టి· గోపాల కృష్ణారెడ్డి:– టీరో అవర్‌లో సమాధానం చెప్పకూడదని సంప్రదాయం వుంది· నోటు చేసుకున్నాను· లిఖితపూర్వకంగా వారికి తెలియచేస్తాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– మీ కార్యాలయాలు అమ్ముతుంటే, మీ దృష్టిలో లేదు అంటే, సిగ్గు పడాలి ·····

శ్రీ కె· రామకృష్ణ:– విద్యాశాఖ మంత్రులు లేరు కాబట్టి, శ్రీ పి· అశోక గజపతి రాజుగారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను· రాష్ట్రవ్యాప్తంగా వున్న 10వ తరగతికి సంబంధించిన 9 లక్షల మంది విద్యార్థుల ప్రాబ్లమ్ ఇది· మార్చి 20వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు వ్రాసే విషయం· 9 లక్షల మంది, దాదాపు 7 వేల జిల్లా పరిషత్తు హైస్కూల్లు, ప్రైవేటు స్కూల్లు 1600 మాత్రమే వున్నాయి రాష్ట్రవ్యాప్తంగా· ముఖ్యంగా జిల్లా పరిషత్తు హైస్కూల్లు అన్నిటిలో కూడా సిలబస్ కంప్లీట్ కానందువల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు· సిలబస్ కంప్లీట్ కాకపోవడానికి రెండు కారణాలున్నాయి· ఒకటి, సిలబస్ పర్సెంట్, పాఠ్యపుస్తకాలు ప్రింటు చేయడం, దొరకడం ఆలస్యం అయింది· అంతకుముందు టీచర్సుకు శిక్షణా కోర్సులను జూన్ నెల నుంచి ప్రారంభం కావాలసినవి ఈ సంవత్సరం నవంబరు, డిసెంబరు నెలలో వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది· వారు జనవరి నుంచి మాత్రమే యీ సిలబస్‌ను బోధించడం మొదలు పెట్టారు· ప్రత్యేకంగా మాథమెటిక్స్, సైన్సు గ్రూపులవి ఇంతవరకు సిలబస్ కంప్లీట్ కాలేదు· 20 రోజుల్లో కంప్లీట్ చేసి, పరీక్షలు వ్రాయడం చాలా కష్టం· అందుకోసం నేను మంత్రిగారివి

కోరేది ఏమిటంటే, ఇది చాలా ముఖ్యమైన విషయం. పోయిన సంవత్సరం పరీక్షల్లో కూడా దాదాపు పదవకు షెగా పాఠశాలలు జీరో పర్సెంటు వచ్చింది. రాష్ట్రంలో 30 పర్సెంటు మాత్రమే పాసు అయ్యారు 10 తరగతి పరీక్షల్లో. కాబట్టి పరీక్షను పాయిదా వేయాలని కోరుతున్నాను. ఆమ్లి జిల్లాల నుంచి వరంగల్లు, నల్లగొండ, చిత్తూరు, అనేక జిల్లాల నుంచి కూడా పేపర్ రిపోర్టు వస్తున్నాయి. కొన్ని చోట్ల సిలబస్ కంప్లీట్ అయినట్టు సమాచారం వుందని శ్రీ విజయకుమార్, కమీషనరుగారు అన్నారు. నేను మంత్రిగారితో కోరేది ఏమిటంటే, క్లిష్ చాలా తక్కువగా వుంది. 9 లక్షల మంది విద్యార్థులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. సిలబస్ పూర్తి కాకుండా పరీక్షలు నిర్వహించడం అవమానకరం. అందువల్ల జీరో పర్సెంట్ రిజల్ట్ వచ్చే అవకాశం వుంది. 10-50 అందువల్ల ఈ పరీక్షలను కనీసం మరొక నెల వాయిదా వేయవలసిందిగా ఉ- కోరుతున్నాను. ఆ తరువాత పరీక్షలను నిర్వహించడం ద్వారా సిలబస్ కంప్లీట్ చేయడానికి వీలు కలుగుతుంది.

Sri P. Ashok Gajapathi Raju:- The Hon'ble Member has talked about 10th class syllabus. The matter will be brought to the notice of the concerned Minister for necessary action.

శ్రీ వి.వెంకట్ రాంరెడ్డి:- అధ్యక్షా, ఇది గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుగారికి సంబంధించిన అంశం. వారు సభలో లేరు. వేరే మంత్రివర్యులను హాజరు చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఎగువనుండి తెలంగాణాకు గోదావరి నదీ జలాలు ఎంతో ఉపయోగపడతాయి. గోదావరి నదీ జలాల సమస్య తీవ్ర ఆందోళనకరంగా వుంది. రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల నుండి వేలాది మంది రైతులు ఇక్కడకు వచ్చి బొయ్యిలు పెట్టి వంట చేసుకుంటూ ధర్నాలు చేస్తున్నారు. ఈ రోజు ముండి ఆరవ తేదీ వరకు గోదావరి నదీ జలాలతోపాటు, వివిధ పెండింగ్ ప్రాజెక్టుల కోసం అన్నిజిల్లాల నుండి వచ్చి ఆందోళన చేస్తున్నారు. వారు శాసనసభ ద్వారా సమస్య పరిష్కారం కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. అధ్యక్షా, గోదావరి నదీ జలాల సమస్య గురించి తమకు తెలుసు. గోదావరి వీరు వృధాగా పసుర్తం పాలవుతోంది. ఆ యొక్క నీటిని లిఫ్ట్ సిస్టం ద్వారా ఉపయోగిస్తే తెలంగాణా ప్రాంతానికి ఉపయోగపడుతోందని అనేక మంది ఇంజినీర్స్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. మన ప్రభుత్వం దీనికి సంబంధించి యింతవరకు ప్రత్యేకమైన నిర్ణయం తీసుకోలేదు. వరద కాలువకు సంబంధించి కూడా గత ఐదు సంవత్సరాలుగా విజ్ఞప్తి చేస్తున్నాము. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రూ. 850 కోట్లకు సంబంధించి జీవో యిస్తి వరకైనా కూడా ఖర్చు చేయలేదు. యస్ఆర్యస్పీకి సంబంధించి క్లియరెన్స్ వచ్చింది. ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసినప్పటికీ, పని ప్రారంభించలేదు. క్లియరెన్స్ వచ్చిన ప్రాజెక్టులకు కూడా పని ప్రారంభించలేదు.

క్లియరెన్సు రావలసినటువంటి ఇచ్చంపల్లి, పోలవరం, పెనుగంగ మొదలైన యింటర్‌స్టేట్ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వారు చాలా సుష్టంగా వున్నారు· వారి నుండి అనుమతిని సంపాదించి వెంటనే పనిని వేపట్టుటకు ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను· లిఫ్ట్ యిరిగేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి లిఫ్ట్ ద్వారా తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలకు సంబంధించిన పనులు పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను· గోదావరి నదీ జలాల ద్వారా 50 లక్షల ఎకరాల భూమికి నీరు సమకూరుతుంది· తద్వారా ప్రజలకు జీవనోపాధి దొరుకుతుంది· దీనికి సంబంధించి కాలయాపన చేయకుండా, ప్రజలను క్షుభ్యపెట్టకుండా వెంటనే తగుచర్యలు చేపట్ట వలసిందిగా కోరుతున్నాను రైతులు ఎంతో ఆందోళనచెందుతున్నారు· రైతులు తమ గ్రామాలకు వెళ్లి చేసేది కూడా ఏమీ లేనందున ఇక్కడే, ఇందిరాపార్కు దగ్గర ధర్నా చేస్తున్నారు· రైతులు ప్రీకర్‌గారికి, మంత్రిగారికి మెమోరాండాలు సమర్పించాలని అనుకుంటున్నారు· పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది· మేము మిత్రపక్షంగా అవాడు గోదావరి నదీ జలాలకు సంబంధించిన తప్పక తీసుకు వస్తామని చెప్పాము· ప్రజలకు హామీ యిచ్చాము· ఈ రోజు మా మాటలకు తెల్లముఖం లేకుండా వుంది· ఇది చాలా ముఖ్యమైన అంశం· ఈ శాసనసభలో గోదావరి నదీ జలాలకు సంబంధించి ఎక్స్‌పర్ట్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను·

(మైక్ కట్ చేయడం జరిగింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో స్పీచ్ ఏమిటండీ? తరువాత మాట్లాడండి·

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, ఒక్క నిమిషం· వివిధ ఇంజినీర్ల ద్వారా రిపోర్టులు తెప్పించాలంటే కాలయాపన జరుగుతుంది· శివరాము కృష్ణయ్యగారు చెప్పడం జరిగింది· ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి శాసనసభా సమావేశాలు పూర్తయ్యే నాటికి గోదావరి నదీ జలాలకు సంబంధించి ఎంత డబ్బు కేటాయిస్తారో, ఎప్పటికల్లా పూర్తి చేస్తారో చెప్ప వలసిందిగా కోరుతున్నాను· వరద కాలువకు ఒక్క నయాపైసా కేటాయించలేదు· రైతులు మొత్తుకొని వస్తున్నారు· ఇది రాష్ట్రానికి ఆశాంతి కలిగించే సమస్య· గోదావరి నదీ జలాలకు సంబంధించి ప్రభుత్వం వెంటనే ఫ్లోర్ లీడర్స్‌ను సమావేశపరచి, ఈ శాసనసభ ముగిసేలోపే నిధులు కేటాయించాలని కోరుతున్నాను· కేంద్రం నుండి డబ్బు తీసుకురండి· వారు చాలా స్పష్టంగా వున్నారు· వారు అనుకూలంగా వున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో యింతసేపు స్పీచ్ ఏమిటండీ?

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, ఒక్క మాట·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– అధ్యక్షా,

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, ఒకటే మాట· వెప్పనివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారిని చెప్పనివ్వండి. ఇప్పటికే మీకు చాలాసేపు అవకాశం యిచ్చాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, తమరు 1998, నవంబర్ 15వ తేదీ నాడు ఒక రూలింగ్ యిచ్చారు. జీరో అవర్‌ను ఎలా ఉపయోగించుకోవాలనే దానికి సంబంధించి తమరు రూలింగ్ యిచ్చారు. ఆ రూలింగ్‌కు వ్యతిరేకంగా గౌరవసభ్యులు చాలా విషయాలు లేవనెత్తారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సివాచ్. రాజిరెడ్డి:– అధ్యక్షా, నా చివరి సూచన, చెప్పనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బడ్జెట్ సందర్భంగా చెప్పవచ్చు. ఇప్పుడు కూర్చోండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:– అధ్యక్షా, తమరి రూలింగ్‌కు వ్యతిరేకంగా, అనేక అంశాలను లేవనెత్తితే వారం రోజుల్లో రిప్లయ్ ఇవ్వడం అసాధ్యం తమ ద్వారా గౌరవ సభ్యునికి తెలియజేస్తున్నాను. గోదావరి నదీ జలాల సమస్య తీవ్రంగా వుందని అర్థమైంది కనుక, క్యాబినెట్ సబ్ కమిటీ దీన్ని చూస్తుంది కనుక, దానికి నేను నోట్ చేసుకున్నది అందిస్తాను ఆ సబ్ కమిటీవారు తగు నిర్ణయాలు తీసుకుంటారు.

శ్రీ సివాచ్. రాజిరెడ్డి:– అధ్యక్షా, చివరి మాట పూర్తి చేయనియండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, కూర్చోండి- బాలిరెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ సివాచ్. రాజిరెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో యింతకంటే ఎక్కువ అవకాశం రాదు. కూర్చోండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, వారిని కూర్చోబెట్టండి. సభ ఆర్డర్‌లో వుండాలి కదా.

శ్రీ సివాచ్. రాజిరెడ్డి:– అధ్యక్షా, మమ్మల్ని కాపాడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వేరే రూపంలో రండి. యిస్తాను. రాజిరెడ్డిగారూ, ఇది పద్ధతి కాదు.

శ్రీ సివాచ్. రాజిరెడ్డి:– అధ్యక్షా, నేను రిప్లయ్ కావాలని అడగడం లేదు. ముగింపు చెప్పనీయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాజిరెడ్డిగారూ, నేను చెప్పేది అర్థం చేసుకోండి· జీరో అవర్‌లో యింతకంటే అవకాశం లేదు, రిప్లయ్ లేదు·

శ్రీ సివెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, ఒక్క మాట చెప్పి కూర్చుంటాను·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– అధ్యక్షా, గౌరవసభ్యుడు చాలా విషయాలు లేవనెత్తారు· పెండింగ్ ప్రాజెక్టులన్నింటికి సంబంధించి లేవనెత్తారు· ఇరిగేషన్ డిమాండ్ సందర్భంగా మాట్లాడే విధంగా మాట్లాడారు· జీరో అవర్‌లో సమాధానం చెప్పడం సాధ్యం కాదు· అయినా నోట్ చేసుకున్నాము· సభా కమిటీ దృష్టికి తెస్తాము· సమాధానం యివ్వలేము· అదీ నేను చెప్పేది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బాల్‌రెడ్డిగారూ, మాట్లాడండి·

శ్రీ సివెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, ఒక్కమాట చెబుతాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెన్షన్ చేశారు కదా·

శ్రీ జులకంటి రంగారెడ్డి:– అధ్యక్షా, వారికి (కాంగ్రెస్ వారిని వుద్దేశించి) ఎన్నిసార్లు యివ్వలేదు సార్? మాకు ఇవ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి·

శ్రీ సివెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, ఒక్కమాట చెప్పి కూర్చుంటాను· గౌరవ మంత్రిగారు అసెంబ్లీని కించపరుస్తూ ఏమీ జవాబు చెప్పలేను అనే పదం వాడారు· వారి వర్డింగ్‌ను సంబంధించి ప్రొసీడ్స్ చేస్తున్నాను· ఆ మాటను రికార్డు నుండి తొలగించాలి· గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం నుండి డబ్బు తేవడంతోపాటు రైతుల నుండి బాండ్స్ ద్వారా డబ్బు సేకరించి పనులు చేపట్టాలని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను· ఎక్స్‌పర్ట్స్ కమిటీని ప్రకటించి ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి, డబ్బు గురించి ప్రకటించండి· రైతులకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు· వారు – అశోక గజపతిరాజుగారు – "జవాబు చెప్పలేము" అని చెప్పి తెలంగాణా రైతాంగాన్ని కించపరచడం సమంజసం కాదు· గోదావరి నదీ జలాలకు సంబంధించి మరొకసారి పిటిషన్ చేస్తున్నాను·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– అధ్యక్షా, తమరు రూలింగ్‌ను పరిశీలించండి· గౌరవ సభ్యులకు తమపైన గౌరవం వుండకపోవచ్చు కానీ ప్రభుత్వం ఖచ్చితంగా తమ రూలింగ్‌ను పాటించడానికి నూటికి నూరు పాళ్లూ ఉంది· అధ్యక్షా, తమరు రూలింగ్ యిచ్చారు·

(ఇంటరప్షన్స్)

దాన్ని మేము పాజిస్తూ వుంటే, ఇదేమిటి అధ్యక్షా, ఈ అభాండాలు? I condemn this type of attitude.

11.00 ఉ. శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:– సార్, మీ మీద అభాండాలు వేస్తున్నారు. మేము మిమ్మల్ని గౌరవించడం లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు రెస్పెక్ట్ ఇస్తున్నారండీ.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, కడప జిల్లా బద్వేలు పట్టణంలో వ్యభిచారం, మట్కా, జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తున్నాయి. వాటి గురించి మా బి.జె.వై.ఎం. నాయకులు సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు 24–2–1999వ తేదీన లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇస్తే, బద్వేలు పట్టణ ఎస్.ఐ. సుదర్శన్ రెడ్డి వాళ్లను బూతులు తిడుతూ, ఇష్టానుసారం వాళ్లపైన దౌర్జన్యం చేస్తూ, రోడ్డు మీద నుండి ఈడ్చుకుంటూ స్టేషన్‌కు తీసుకొని వెళ్లాడు. అక్కడ ఒక వ్యభిచార గృహం నడిపే నిర్వాహకురాలితో మా బి.జె.వై.ఎం. నాయకులను 100 చెప్పుదెబ్బలతో కొట్టించాడు. అనాడు శిశుపాలుడు 100 తప్పులు చేసినందుకు శ్రీకృష్ణుడు శిశుపాలుడిని తల తీసెశాడు. అదేవిధంగా మరి మాధవరెడ్డిగారు ఏమి చేస్తారో తెలియదు. ఆ ఎస్.ఐ.ని వెంటనే డిస్‌మిస్ చేయాలి. ఈనాడు బి.జె.పి. కార్యకర్తలపైన తప్పుడు కేసులు బనాయించి, ఇష్టానుసారం పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారు.....

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సార్, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సార్, ఎందుకు వెనకవేసుకొస్తున్నారు? ఇంతకుముందు బాబ్లీప్రాజెక్ట్‌లోని ముఖ్యమంత్రి ఇంటికి బి.జె.పి. నాయకులు వెళ్లితే వాళ్లపై మీద కూడ తప్పుడు కేసులు పెట్టారు. ఇప్పుడు బద్వేలు పట్టణలో జరిగింది. మీరు వెంటనే ఆ ఎస్.ఐ.ని సస్పెండ్ చేయాలి. బాబ్లీప్రాజెక్ట్ విషయంలో ముఖ్యమంత్రి వెంటనే స్పందించిన విషయం మంత్రిగారు గుర్తెరిగినదే. ఈ విధంగా మా బి.జె.పి., బి.జె.వై.ఎం. కార్యకర్తల మీద తప్పుడు కేసులు బనాయించి, జైలుకు పంపి, మమ్మల్ని అవమానపరుస్తున్నారు. ప్రతి జిల్లాలో కూడ ఇదే విధంగా అరాచకాలు చేస్తున్నారు పోలీసులు. మాకు సరైన న్యాయం చేయాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– వారు గట్టిగా మాట్లాడితే యాక్షన్ కూడ గట్టిగా ఉంటుందని ఆయన భావిస్తున్నారు.

శ్రీ వి. రామస్వామి:– సార్, ఈ విధంగా మా కార్యకర్తల్ని హరాస్ చేయడం న్యాయం కాదు ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు చెప్పారు కదండీ· మళ్ళీ మేమ్ ఇష్యూ ఎందుకు మంత్రిగారు చెపుతున్నారు కూర్చొండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– సార్, వాళ్ళు చెప్పింది నోట్ చేసుకున్నాను· ఆ ఎస్·ఐ·ని సస్పెండ్ చేయడం జరిగింది· బాల్‌రెడ్డిగారు అంటూ ఇక్కడ తెలుగుదేశం ప్రభుత్వం ఉంది· బి·జె·పి· కార్యకర్తల మీద అరాచకాలు చేస్తున్నారని అంటున్నారు· మరి కేంద్రంలో వాళ్ళ ప్రభుత్వమే ఉంది· మేము ఇక్కడేమి తప్పులు చేయడం లేదు· మరి వారు అక్కడేమైన అప్పులు చెస్తున్నారో ఏమో? చర్య తీసుకున్నాం· మా తెలుగుదేశం ప్రభుత్వం స్పందించినంత వేగంగా ఏ ప్రభుత్వం అయినా స్పందిస్తున్నదా?

శ్రీ బాద్యం బాల్‌రెడ్డి:– జుడీషియల్ విషయంలో కూడా చర్యతీసుకోవాలి సార్·····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– జీరో అవర్‌లో ఒక్క ఇష్యూ మాత్రమే చెప్పాలండీ·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– సార్, వారు చెప్పిన దానికి నోట్ చేసుకోవడం జరిగింది· ఏ చర్య తీసుకోవాలో తరువాత తీసుకొంటాం· అంతే తప్ప, వారిని సస్పెండ్ చేయండి, డిస్‌మిస్ చేయండి అంటే వారు చెప్పిందల్లా చేయడానికి మేము లేము·

శ్రీ బద్యం బాల్‌రెడ్డి:– పోలీసులు ఇష్టం వచ్చినట్లు చేయవచ్చా? పోలీసులు అకృత్యాలు చేస్తున్నారు···

శ్రీ పి· రామస్వామి:– అధ్యక్షా, ఒకసారి వినండి ····

శ్రీ బద్యం బాల్‌రెడ్డి:– సస్పెండ్ చేయడం కాదు, డిస్‌మిస్ చేయాలి· ఆ ఎస్·ఐ·ని డిస్‌మిస్ చేయాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డిస్‌మిస్ చేయడానికి ఒక ప్రొసీజర్ ఉంటుందండీ· కూర్చోండి· అమానుల్లాఖాన్‌గారు మాట్లాడండి·

శ్రీ محمد امان اللہ خان :— یہ مسئلہ ہوم منسٹر صاحب سے تعلق رکھتا ہے۔ اس سے پہلے بھی میں صفر ہاؤر میں اسی ایوان میں اس مسئلہ کو اٹھایا تھا۔ اسوقت ہوم منسٹر صاحب کارروائی کرنیکا یقین دیئے تھے۔ الفلاح کمپنی کے اونر مسٹر سعید صاحب نے کروڑہا روپئے اپنے پاس جمع کئے تھے وہ لوگوں کو واپس نہیں کر رہے ہیں۔ پولیس کا بیان ہے کہ صرف ۱۰ کروڑ روپئے، ۱۵ کروڑ روپئے کا معاملہ ہے۔ یہ بات بالکل غلط ہے۔ یہ ۳۰۰ کروڑ روپیوں کا معاملہ ہے۔ سعودی عرب اور دوبئی اور دوسرے خلیجی ملکوں میں رہنے والے لوگ اپنی کمائی کا پیسہ انکے پاس رکھوائے تھے اور اسکے علاوہ یہاں کی کئی عورتیں اور مرد لوگ جو اپنے وظیفے بچا کر الفلاح کمپنی میں جمع کروائے تھے۔ پولیس انھیں گرفتار تو کی ہے لیکن صرف ان پر ۲۰۰ دفعہ کے تحت کیس درج کئے ہیں۔ انھیں عدالت میں بھی پیش کیا جارہا ہے۔ وہ دو تین دن بعد عدالت سے بیل پر چھوٹ جائیگا۔ پولیس کو چاہیئے کہ وہ ۳۰ دن کیلئے پولیس ریمانڈ حاصل کریں اور سارے معاملات کی تفصیلی جانچ پڑتال کریں۔ اسکے پاس کتنا روپیہ ہے کتنی جائدادیں کہاں کہاں پر ہے معلومات حاصل کرنا ضروری ہے۔ اخبارات میں روز آئے کئی ایسی کمپنیوں کے اشتہارات آتے ہیں کہ اس پر بھی نگرانی رکھی جائے۔ الفلاح کمپنی کے اندر کئی عورتوں اور وظیفہ یابوں کے پنشن کو فروخت کرنے پر جو روپیہ آتا ہے وہ جمع کئے ہیں۔ یہ لوگ کافی پریشان ہیں۔ پولیس والے اسکے خلاف کوئی کارروائی نہیں کر رہے ہیں۔ اسکو پولیس والے صرف ۲۰۰ کیس میں بک کر کے عدالت میں پیش کر رہے ہیں۔ وہ دو چار روز کے اندر بیل حاصل کریگا اور آزادی کے ساتھ گھومتے پھریگا۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ سٹنگ جج کے ذریعہ اسکی تحقیقات کروائی جائے یا کم سے کم ڈی سی پی کے برابر آفیسر سے اسکی انکوائری کروائی جائے۔

شری اے۔ مادھو ریڈی :— الفلاح کے تعلق سے امان اللہ خاں صاحب نے کہا تھا اور آج مسٹر اسد الدین اویسی صاحب نے بھی تحریک التواء دیا تھا کہ الفلاح کمپنی کے اونر مسٹر سعید کو گرفتار کیا جائے اسکے خلاف کارروائی کیجائے۔

شری محمد امان اللہ خان :— ۳۰۰ کروڑ روپیئے کا معاملہ ہے۔ آپ ہمارے اس مسئلہ کو بھیجئے۔ ۱۹۳ قاعدہ کے تحت میں نے جو سوال دیا تھا آپ نے بحث کیلئے منظور کیا ہے۔ یہ بات ٹھیک ہے۔

لیکن اس آدمی کو صرف ۱۴۰ دفعہ کے تحت گرفتار کیا گیا ہے اور پولیس عدالت میں پیش کر رہی ہے۔ میرا حکومت سے مطالبہ ہے کہ پولیس ریمانڈ حاصل کریں کم سے کم ایک مہینہ کا ریمانڈ حاصل کریں اور پوری تحقیقات کریں۔ کچھ اور کمپنیاں روزانہ اشتہارات اخبارات میں دے رہے ہیں۔ آپ ضرور اس تعلق سے بل لانے والے ہیں۔ ایسی نون کمپنیاں شہر حیدرآباد میں چل رہی ہیں۔ آج بھی کے اخبار میں ایک اشتہار آیا جسمیں ایک ایم ایل اے کے ذریعہ ایک کمپنی کا افتتاح کروا رہے ہیں۔ لوگ بہت ہی پریشان ہیں۔ پولیس والے بھی ان لوگوں کی درخواستیں لینے سے انکار کر رہے ہیں۔ میرچوک پولیس اسٹیشن میں درخواستیں دینے والوں کی کثیر تعداد میں لوگ جمع ہو رہے ہیں۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس کمپنی کے تعلق سے فوری کارروائی کریں۔

مسٹر ڈپٹی اسپیکر:۔ اسمبلی میں کس طریقہ سے پولیس ریمانڈ لے سکتے ہیں۔

شری محمد امان اللہ خان:۔ جس طریقہ سے پولیس مرڈر کیس میں ملزمین کو پولیس ریمانڈ میں لیتی ہے۔ اسی طریقہ سے اسکو بھی پولیس ریمانڈ ایک مہینہ کا حاصل کریں اور اس کیس کی مکمل تحقیقات کروائیں۔ اسکے پاس جو بھی دنا ہے اسکو حاصل کرلیں۔ ایک کمیشن بٹھا کر اس کیس کی پوری انکوائری کروائی جائے۔ یہ غریب لوگوں کا مسئلہ ہے۔

شری اسدالدین اویسی:۔ یہ کروڑہا روپیوں کا مسئلہ ہے اسمیں غریب لوگ کافی سے زیادہ پریشان ہیں۔ اسپر فوری کارروائی کرنے کی ضرورت ہے۔

شری اے۔ مادھو ایڈی:۔ پولیس ریمانڈ لیکر ضرور اسکے خلاف کارروائی کرینگے۔

شری ممتاز احمد خان:۔ آرمور کے قبرستان میں سے ایک سڑک نکالی جارہی ہے۔ پورے آرمور کیلئے صرف وہ ایک ہی قبرستان ہے اسمیں سے سڑک نکالنے کی ضرورت نہیں ہے۔ حکومت کو چاہئے کہ فوری اس کام کو رکوالیا جائے۔

شری اے۔ مادھو ایڈی:۔ نوٹ کرلیتے ہیں۔

شری ممتاز احمد خان:۔ فوری کارروائی کرنے کی ضرورت ہے۔

شری اے۔ مادھو ایڈی:۔ ریونیو منسٹر صاحب ایوان میں موجود نہیں ہیں۔ آپکے مسئلہ کو انکی نوٹس میں لادینگے وہ ضرور اس پر کارروائی کرینگے۔

11.10 ఉ. శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి కార్మికులు ఎక్కువ నష్టానికి గురవుతున్నారు. అనేక సంస్థలు, మిల్లులు మూత బడుతున్నాయి. అయినా ప్రభుత్వం ఎందుకు నష్టాలు వస్తున్నాయో గమనించకుండా, యాజమాన్యాల అవినీతిని పక్కించుకోకుండా ఈ బరువు బాధ్యతలను కార్మికులపై పెట్టి, వారి మీదకు నెట్టివేసి పై పైకి దేషను వేయడానికి, అమ్మివేయడానికి ప్రయత్నం చేస్తోంది. కార్మికుల మొరలు పట్టించుకోవడం లేదు. రాజమండ్రి స్పిన్నింగ్ మిల్లు ఒక మంచి ఉద్దేశంతో 1970లో ప్రారంభమైంది. బర్మా, సిలోన్ కాందిశీకులకు పునరావాసం కల్పించే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వ ఫండ్స్ దీనికి కేటాయించడం జరిగింది. మన రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు తమ షేర్స్ పెట్టి నాణ్యమైన నూలును సప్లయి చేయడానికి దీనిని ప్రారంభించారు. రెండు దశాబ్దాల పాటు ఈ మిల్లు బాగా నడిచింది. జాతీయస్థాయిలో నాణ్యమైన నూలు అమ్మడం జరిగింది. దురదృష్టవశాత్తు యిందులో లోటు వేసుకున్న అవినీతి కారణంగా ఈ స్పిన్నింగు ఫెడ్ వాళ్లు నాసిరకం నూలును కొని దాదాపు రూ. 8 కోట్లు నష్టం తీసుకురావడం జరిగింది. దానితో వారు కరెంటు బిల్లు కూడా కట్టలేని పరిస్థితులలో వుండి, మిల్లు నష్టాలలో నడుస్తూ వుంటే, 1991 వరకూ సమర్థవంతంగా నడిచిన ఈ మిల్లులో ఎం.డి. అవినీతిని ఆలోచించకుండా నష్టాలకు కారణాలు తెలుసుకోకుండా అమ్మివేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇందులో 790 మంది కార్మికులు పని చేస్తున్నారు. ప్రభుత్వం కార్మికులకు వి.ఆర్.ఎస్. యిస్తామని చెప్పి, వారిని ఒప్పించడం జరిగింది వేతనాలు చెల్లించివేస్తామని చెప్పారు. తర్వాత 18 నెలల మంది మిల్లును మూసి వేయడం వల్ల కోట్లాది రూపాయలు కార్మికులకు బకాయిలు యివ్వవలసిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం పెట్టిన వి.ఆర్.ఎస్.కు 790 మంది కార్మికులు అంగీకరించి తలవొగ్గారు. 6 నెలల క్రితం విజ్ఞేశ్వరం వీవ్యుత్ ప్లాంటు ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రిగారు 2 నెలల్లో ఆ స్కీము క్రింద బకాయిలు, వేతనాలు చెల్లిస్తామని ప్రకటించారు. కాని అధ్యక్షా, యింతవరకూ వారి నుంచి సమాధానం లేదు. రెండు నెలల క్రితం కౌశిక్ శాఖామంత్రిగారు వెళ్లి వారి కోరికలు నెరవేరుస్తామని ప్రకటించారు. అది కూడా పరిష్కారం చేయలేదు. మొన్న జనవరి 9వ తేదీన ఇన్నభూమి క్రింద కార్మికులు నిరశన తెలియజేస్తూ మానవ హారానికి బదులు ఆకలి హారం చేయడం జరిగింది. వారు ప్రస్తుతం నిరాహార దీక్షలు చేస్తున్నారు. వారి బ్రతుకులు బజారు పాలయ్యాయి. భార్యాపిడ్డలతో పేదవర్గాలైన కార్మికులు వేతనాలు లేక నానా యిబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన వి.ఆర్.ఎస్. క్రింద వారికి వేతనాలు ఎందుకు చెల్లించడం లేదని వారు ప్రశ్నిస్తూ 750 మంది కార్మికులు రోడ్డు మీద నిరాహారదీక్ష చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఇది పరిశ్రమలు, కౌశి, చేనేత కార్మికశాఖ 3 శాఖలకు సంబంధించింది. ముగ్గురు మంత్రులూ కలిసి చర్చించి తగు చర్య తీసుకుంటాము.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:– మీటింగులో సిఫార్సు కూడా చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనికి సంబంధించిన ప్రశ్న బోస్టపోస్ చేయడం జరిగిందండి·

శ్రీ ఎం· రంగారెడ్డి (మలక్‌పేట్):– అధ్యక్షా, హైదరాబాదు నగరంలో చుట్టుపక్కల రంగారెడ్డి జిల్లా ···

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– స్పీకర్ సార్····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండమ్మా·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ఎప్పుడో చర్చించి చర్య తీసుకుంటామంటే ఎట్లాగండీ?

శ్రీ ఎం· రంగారెడ్డి:– కోట్లాది రూపాయలు ఖర్చు చేసూ పూర్తిగా నిరుపయోగంగా ····

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– కార్మికులు మాదాపు 1991 నుంచి యిప్పటివరకూ వారనుభవిస్తున్న బాధలు మీ దృష్టికి తేవడం జరిగింది· ప్రభుత్వం ఆ మిల్లును మూసి వేయడానికి, తమ్మివేయడానికి వి·ఆర్·ఎస్· స్కీము కింద కార్మికులను ఒప్పించడం జరిగింది· వేతనాలు లేక వారు భార్యాబిడ్డలతో అల్లాడిపోతూ వుంటే ప్రభుత్వం ఏమీ యాక్షను తీసుకోకుండా ముగ్గురు మినిస్టర్లమూ ఆలోచించి చేస్తామని, కమిటీ వేస్తామని అంటున్నారు· ఎంతకాలం వారి జీవితాలను బలిచేస్తారు? ప్రభుత్వం దీనికి సరైన జవాబు యివ్వకుండా వారి జీవితాలు బజారుపాలుచేలా చేస్తోంది· ఇందుకు నిరసనగా నేను సభనుంచి వాకవుట్ చేస్తున్నాను·

శ్రీ ఎం· రంగారెడ్డి:– హైదరాబాదు నగరంలో నగరం చుట్టుపక్కల ఉన్న రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన పురపాలక సంఘాల ప్రాంతాలలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి కొన్ని సంవత్సరాల క్రితం సర్వేసు రోడ్లు వేశారు· రోజు రోజుకు పెరుగుతున్న
11·20 ట్రాఫిక్‌కు అనుగుణంగా ప్రజల ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశ్యంతో
ఉ· సర్వేసురోడ్లు వేస్తే అవి పూర్తిగా నిరుపయోగంగా వున్న పరిస్థితిలో చాలా సందర్భాలలో అధికారుల దృష్టికి గానీ ఆయా ప్రాంతాలలో వున్న పోలీసు అధికారుల దృష్టికి గానీ తెచ్చినా, ఈ రోజు వరకు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పెట్టిన రోడ్లను ఉపయోగంలోకి తేలేకపోయారు· దీనికై వెంటనే సంబంధిత మంత్రిగారు చర్య తీసుకోవాలి· ఈ రోజు ముఖ్యంగా నా నియోజకవర్గంలో విజయవాడ జాతీయ రహదారి ఆకోనగరీ చారదీఫూట్ వరకు సర్వేసురోడ్లు వేస్తే ఈ రోజు కిళ్లకొట్లు, వర్షాపులు రకరకాల షాపులు ఆ సర్వేసురోడ్లను ఆక్రమించుకొన్న పరిస్థితిలో వనస్థలిపురం నుండి హైదరాబాదు రావాలంటే 10 కిలోమీటర్లకే 2 గంటల సమయం పట్టే పరిస్థితి వుంది· వీటిని క్లియర్ చేస్తే ఏ ఉద్దేశ్యంతో ఆ రోడ్లు వేయబడినాయో ఆ ఉద్దేశ్యం నెరవేరుతుంది· ఎప్పటివరకు సర్వేసు రోడ్లు క్లియర్ చేస్తారు? హైదరాబాదీ నగరం

మున్సిపాల్కిల వున్న సర్వీసు రోడ్లు ఎన్ని నిరుపయోగంగా ఉన్నాయి? ఎందు వలన వున్నాయి? కారణం తెలపాలనీ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి:– గౌరవసభ్యులు రంగారెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ జి. బాబూరావు:– అధ్యక్షా, మీ ద్వారా లేబర్ మినిస్టరుగారికి ఒక విన్నపం చేస్తున్నాను. వెనుకబడిన జిల్లా అయిన విజయనగరంలోని నా నియోజకవర్గం దేవుపురపల్లి లోని గరివిడిలో ఫెర్రో ఎల్లాయిస్ కార్పొరేషన్ అనే పరిశ్రమ ఉంది. ఇది 1956 సంవత్సరంలో స్థాపించబడినది. సుమారు 44 సంవత్సరాల నుండి యాజమాన్యం, కార్మికులు కూడా ఏ ఒక్క సమస్య లేకుండా ఈ రోజు వరకు నడవడం జరిగింది. ఈ పరిస్థితిలో యాజమాన్యం సుమారు 700 మంది కార్మికులను రిట్రెంచ్‌మెంట్ చేస్తామని ప్రకటించడం, దానికి వాలంటరీగా రిజైన్ చసే విధంగా ఎరకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. యాజమాన్యం, కార్మికులు అక్కడ ఉన్న 4 యూనియన్లు దీనికి సుముఖంగా అఖిలపక్ష కమిటీ వేసుకొని చర్చలు జరుపుతున్నారు. దీనిపై కమిటీ రిపోర్టు, పిటీషన్స్ కమిటీకి ఇచ్చిన పిటీషన్ తమరు కూడా చూచారు. దాదాపు మంది వాతావరణంలో ఈ చర్చలు జరుగుతుంటే, ముఖ్యంగా తమకు మనవి చేసేది ఏమిటంటే ఇందులో ఏ ఒక్క కార్మికునికి కూడా చట్టపరంగా న్యాయపరంగా వారి న్యాయమయిన కోర్కెలను విచారణ జరిపి న్యాయం చేయాలనేది ఒకటి, రెండవది ఈ పరిశ్రమ మూతపడకుండా చూడాలని మనవిచేస్తున్నాను. దీనిపై కొంతమంది పెద్దలు రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ రాజకీయాలకు వాడుకోవాలని చూస్తున్నారు ఇది మంది పద్ధతి కాదు. అని ఆ పెద్దలకు మనవిచేస్తున్నాను. అక్కడ ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరగకుండా, పరిశ్రమ మూతపడకుండా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యుల అవేదనను, వారి నియోజకవర్గంలో జరుగుతున్న దానిని గురించి చెప్పింది నోట్ చేసుకొన్నాను. చట్టపరిధిలో తగు విధంగా న్యాయం చేస్తాను.

శ్రీ పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):– అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం నియోజకవర్గంలో తోకలపల్లి – సాయంపాలెం గ్రామముల మధ్య తోకలపల్లి డ్రయినేజ్ వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. దీనివలన తోకలపల్లి, చెన్నేపల్లి, ఆముదాలవల్లి మొదలయిన గ్రామాలు ప్రయోజనం పొందుతాయి. ఇక్కడ బ్రిడ్జి లేకపోవడం వలన అక్కడి ప్రజలు దాదాపు 15 కిలోమీటర్లు తిరిగి వెళ్లవలసి వస్తున్నది. ఆ గ్రామాలలో ఎక్కువగా ఎస్.సి., బి.సి.లు గత సమావేశాలలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాను. దీనికి 1994లో టెక్నికల్ శాంక్షన్ చేశారు. ఇంతవరకు ఎటువంటి పని అక్కడ జరగలేదు. 1994లో ఈ బ్రిడ్జి వీలువ రూ. 54 లక్షలు కాగా ఇప్పుడు అది రూ. 95 లక్షలకు పెరిగింది. దయచేసి ఈ బ్రిడ్జి కట్టించేందుకు అనుమతి, నిధులు ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ కె· శివప్రసాదరావు:– గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకొన్నాను· తప్పకుండా పరిశీలిస్తాను·

శ్రీ ఎం· మల్లేశం (మ్యాదారం):– అధ్యక్షా, ఇది ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం· మన రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన వున్న ఎంతోమంది కవ్వలు అమ్ముకొని, బంక అమ్ముకొని పెప్పులు కుట్టుకొని రోజువారీ కూలిపని చేసుకొనే పిల్లలు ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల్లో వదువుకొంటున్నారు· గత సంవత్సరం వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాము· ఈ సంవత్సరం కూడా అదేవిధంగా పాఠ్యపుస్తకాలు ఇస్తారా లేదా? కరీంనగర్ జిల్లాలో దాదాపు 250 పిఇటి టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి· గత సంవత్సరమే వాటిని భర్తీ చేస్తామని ఒప్పుకొన్నారు· ఇంతవరకూ ఎవరినీ అపాయింట్ చేయలేదు· ఇటువంటి వారు టీచర్లు లేకపోతే ఏ విధంగా వదువుతారు? వారు వదువుకొనే అవకాశం ఉందా లేదా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ డి· వెంకటరమణ:– గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది· తప్పకుండా దీనిపై యాక్షన్ తీసుకొంటాను·

Mr. Deputy Speaker:- Both the issues under Rule 304 are postponed. The calling attention is also postponed.

సభా సమక్షములో ఉంచిన పత్రము

Mr. Deputy Speaker:- The Paper intended to be laid on the Table of the House is deemed to have been laid on the Table of the House.

7TH ANNUAL REPORT OF A.P. URBAN DEVELOPMENT & HOUSING CORPORATION FOR 1995-96:

"A copy of the 7th Annual Report of Andhra Pradesh Urban Development & Housing Corporation for the year 1995-96, as required under Section 619-A(3) of the Companies Act, 1956."

ప్రకటనలు

Mr. Deputy Speaker:- I am to announce to the House that Working Lunch has been arranged at 1.30 P.M. to all the Hon'ble Members in the Members Lounge. All the Hon'ble Members, are therefore, requested to attend the Lunch. The Press is also invitedd to participate in the Lunch.

1. శాసనసభ్యుల స్పోర్ట్స్ మీట్ గురించి.

Mr. Deputy Speaker:- I am also to announce to the House that the Legislative Sports and Cultural Meet will commence from 4th March, 1999. The meet will be inaugurated by the Hon'ble Chief Minister at. 4.00 P.M. on Thursday, the 4th March, 1999 in the Lal Bahadur Stadium with the Cricket between the Speaker 11 and the Chief Minister 11. On 27th March, 1999 there will be distribution of prizes. All the Members are requested to actively participate in the event. The Hon'ble Members are informed that forms are available in the Members' Counter. The Members who participate in the event are requested to fill the three forms and hand over to the Special Secretary by 11.00 A.M. on 3rd March.

2. శ్రీ డి. నాగేందర్ అరెస్ట్ మరియు విడుదల గురించి

Mr. Deputy Speaker:- I am to further announce to the House that Sri D. Nagender, MLA, Asifnagar Constituency was arrested along with others at 14.30 Hrs on 27.2.1999 at Secunderabad while he was causing obstruction to the MCH authorities who were conducting the demolition operations on either side of the road behind the DBR Mills, Lower Tank Bund, Hyderabad and later he was released on the same day.

I request the Home Minister to make statement.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మొన్న 304 నిబంధనకు సంబంధించి అమానుల్లాఖాన్‌గారు ఇతరులు రెయిజ్ చేసిన దానిపై వివరణ ఇస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, నన్ను అరెస్ట్ చేసిన కారణం కూడా సభలో ప్రకటించాలి సార్. లేకపోతే నాకు ఒకసారి అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎందుకు అరెస్ట్ చేశారో పేపర్లో ఉంది కదా నాగేందర్. ఈ స్టేట్‌మెంట్ కానివ్వండి ముందు.

11.30 ప.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)

(అంతరాయం)

మరియు విడుదల గురించి.

శ్రీ డి. నాగేందర్:– ఏమీ అన్యాయం చేసామని నన్ను అరెస్టు చేశారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవ సభ్యులు నన్ను స్టేట్‌మెంట్ ఇవ్వమని అడిగారు. ముందు నన్ను స్టేట్‌మెంట్ ఇవ్వనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను వదివాను కదా మళ్ళీ మీరెందుకు లేచారు?

శ్రీ కె. జీవన్‌రెడ్డి:– సర్, ఈ ప్రభుత్వంలో పేదవారికి రక్షణ లేదా?

(తేవ్) అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కోదండరెడ్డిగారూ, ప్లీజ్ – మీకు ఆరోగ్యం బాగోలేదు. కూర్చోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సర్, వారిని ఎందుకు అరెస్ట్ చేసారో వారికి బాగా తెలుసు.

(ఈ దశలో శ్రీ డి. నాగేందర్ స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు)

శ్రీ డి. నాగేందర్:– సర్, నన్ను ఎందుకు అరెస్టు చేసారో చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు ఆ వివరాలు చెప్పడానికి మన దగ్గర రూల్స్ లేవు. కోదండరెడ్డిగారూ, మీరు 10 సంవత్సరాలకు పైగా నుంచి ఎం.ఎల్.ఎ.గా వున్నారు. అరెస్టు చేసిన విషయంపై ఎప్పుడైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అరెస్ట్ అవుతున్నాం సరే, కానీ తప్పుడు కేసులు పెడుతున్నారు. మీరు దయచేసి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రూల్స్ లేవండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (అత్మకూరు):– ఎటువంటి పరిస్థితులలో అరెస్ట్ చేసారో ఈ ప్రభుత్వాన్నీ చెప్పమనండి. ఆ రూల్స్‌ను ప్రక్కన పెట్టమనండి.

శ్రీ డి. నాగేందర్:– ఫ్లోర్ లీడర్స్‌కు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సర్, మొన్న గౌరవ సభ్యులు అడిగిన సబ్జక్ట్ మీదనే నేను స్టేట్‌మెంట్ ఇస్తున్నాను. మొన్న 304 మీద డిస్కస్ చేసినప్పుడు వారు అడిగారు.

ఈ స్టేట్‌మెంట్‌ను ముందు ఇవ్వనివ్వండి· వారు ఎందుకు అరెస్ట్ అయ్యారో, అరెస్ట్ అయిన వారికే తెలుసు· అందరికీ తెలుసు·

(తిరిగి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్, అలా చెప్పే అనవాయితీ లేదు·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– సర్, నాగేందర్‌ను ఎందుకు అరెస్ట్ చేసారో, అది కూడా ఒక స్టేటమెంట్ ఇవ్వమనండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– తప్పకుండా ఇస్తాను· ఏ విషయం మీద మీకు కావాలంటే ఆ విషయం మీద ఇస్తాను· మీరు 304 వేయండి, డిస్కస్ చేద్దాము, రిప్లయి ఇస్తాను·

(తిరిగి అంతరాయం)

శ్రీ డి· నాగేందర్:– సర్, అధికారులకు స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ వున్నాయి· అన్నిటికీ చేద్దాం, చూద్దాం అనడం అలవాట్లైపోయింది·

(అంతరాయం)

శ్రీ కె· జీవన్‌రెడ్డి:– పేదవారికి రక్షణ కల్పించడమంటే వారికి హాస్యాస్పదంగా వుంది·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– నాగేందర్‌ను అరెస్ట్ చేసిన దానిమీద మాట్లాడడానికి మాకూ అవకాశం ఇవ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రూల్స్ ఒప్పుకోవు·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– ఏ రూల్స్ ప్రకారం వారు అరెస్ట్ చేసారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎవర్నైనా అరెస్ట్ అయితే స్టేట్‌మెంట్ ఇచ్చారేమో అడగండి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అక్కడ జరిగిన దారుణమ్మైన సంఘటన సభ్యులకు తెలవాలని మా ఉద్దేశ్యం·

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారు అడిగిన విషయం మీదే మేము స్టేట్‌మెంట్ ఇస్తుంటే వారు సహకరించకపోతే ఎట్లా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అడిగిన దానికి కావాలంటే రేపు స్టేట్‌మెంట్ ఇస్తానని హోం మినిస్టర్‌గారు చెప్పారు. కూర్చోండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, రెవిన్యూ మినిస్టర్‌గారికి అధికారులు రిపోర్టు ఇస్తారు కదా, వారికి న్యాయం చెప్పమనండి. అక్కడకు ఫోర్స్ లీడర్స్‌ను పంపించండి.

శ్రీ డి. నాగేందర్:- 26 జనవరినాడు 25,000 రూపాయలు ఇస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వ విధానం ఏమిటో చెప్పమనండి? ఇదేనా గవర్నమెంట్ పాలసీ?

శ్రీ పి. దేవేందర్‌గౌడ్:- కలెక్టర్‌గారు నాకు ఉదయం రిపోర్ట్ పంపించారు. నేను చూసాను ఇంతకుముందే. కోదండరెడ్డిగారిని కూడా రమ్మనమనండి. అవసరమ్మైతే వారిని పిలిపించి మాట్లాడుదాం.

శ్రీ డి. నాగేందర్:- వారు 20 సంవత్సరాల నుండి గుడిసెలలో వుంటున్నారు ..

(కాంగ్రెస్ సభ్యులు తమ తమ స్థానాలలో కూర్చున్నారు)

శ్రీ పి. దేవేందర్‌గౌడ్:- ఇప్పుడు వారిని రమ్మని అంటున్నాము. I will show the entire record. కావాలంటే కన్సర్న్‌డ్ ఆఫీసర్‌ను పిలిపిద్దాము. Let us solve the problem.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సర్, శ్రీమతి ఫాతిమా మర్డర్ విషయంలో గౌరవసభ్యులు అందరూ ఆందోళన చెందారు. నేను వారికి అస్యూరెన్స్ ఇచ్చాము. ఎవర్నైతే నిందితులు వున్నారో వారిని పట్టుకుని మీకు తెలియజేస్తానని చెప్పాను. ఆ సందర్భంలోనే స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతోంది.

హోం మంత్రి స్టేట్‌మెంటు
శ్రీమతి బిల్‌కిస్ ఫాతిమా హత్యను గురించి

Sri A. Madhava Reddy:- The Sleuths of City Police in cooperation with the Forensic Experts solved the Mystery of murder of Bilquis Fatima on Feb. 24th 1999 at Badi Chowdi, Sultanbazar.

J. 18-10

After sustained investigation of the clues the daughter-in-law of the deceased Smt. Sana, aged 20 years, W/o Abdul Aziz Manan was taken into custody on Feb. 288, 1999.

On police interrogation she confessed to the murder of her mother-in-law. She revealed that her mother-in-law used to ill treat her for trivial matters every now and then and had even threatened to perform second marriage of Abdul Aziz Manan with a girl of good family who could bring in good dowry.

Unable to bear this constant nagging she decided to kill her mother-in-law so as to prevent her from performing another marriage of her husband.

On Feb. 24, 1999 at about 2.00 P.M. when Bilquis Begum was performing mid day prayers and no one else was around she went behind and hit her with a big stone pounder on the head as a result of which the old laddy fell on the ground. As the deceased was still struggling Sana continued to atttack her inflicting severe injuries which finally caused the old lady's death.

To screen herself, Sana removed the gold bangles from the body of deceased and took away some cash kept in the cash bag. Both these were kept in a Rexene bag and concealed on 1st floor to make it appear as murder for gain.

Sana also inflicted some injuries on her person i.e. wrists, chest and neck to make her story appear authentic.

On confession of Sana, Police has recovered the stolen property from the house. The Forensic experts had also confirmed that injuries on her body were self-inflicted.

The accused was remanded to judicial custody on Feb. 28, 1999.

I congratulate the Commissioner of Police and his team of officials for solving the mystery of this murder case in a very short time.

I congratulate the Commissioner of Police and his team of officials for solving the mystery of this murder case in a very short time.

11.40 ఉ. మొన్ననే నేను 304 డిస్కషన్‌కు సభ్యులు ఇచ్చినప్పుడు వివరంగా చెప్పాను. ఇది హౌల్‌సు స్టేషన్ ప్రక్కనే జరిగినా, ఆ డెడ్‌బాడీని, ఆ ఫ్యామిలీ పరిస్థితిని ఎగ్జామిన్ చేయాలని చెప్పడం జరిగింది. ఎగ్జామిన్ చేసిన తరువాత కోడలే మర్డర్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అక్కడ మజ్లిస్ పార్టీ వారి సమాచారంతో త్వరలోనే పట్టుకోవడం జరిగింది. ఇంటిదొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడని అంటారు కానీ నిందుతురాలిని పట్టుకొన్నాము. ఆమెను రిమాండ్ చేయడం జరిగింది. ఈ విషయంలో గౌరవసభ్యులు లా అండ్ ఆర్డర్ మీద పోలీసు ఆఫీసర్స్ మీద వారి ఇష్టం వచ్చినట్లుగా ఆపవాదులు వేయడం జరిగింది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ముందు పూర్తి సమాచారాన్ని సేకరించుకొని దానిని బట్టి తప్పకుండా న్యాయం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మేము ఇష్టం వచ్చినట్లు మాట్లాడామని అంటున్నారు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ పేరు చెప్పారా? ఆయన ఎవరి పేరు చెప్పలేదు. అన్నారని అన్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవ సభ్యులు ఎవరు మాట్లాడారో వారి నోటికి వచ్చినవి మాట్లాడారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు ఎవరి మీద మాట్లాడలేదు బాల్‌రెడ్డిగారూ.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎవరు మర్డర్ చేశారో వారిని పట్టుకొని అరెస్ట్ చేశాము రిమాండ్ చేశాము. చర్యలు తీసుకొంటామని మీకు ఇచ్చిన హోమ్ మేరకు స్టేట్‌మెంట్ ఇచ్చాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– స్పీకర్ సర్ ఈ రోజు బడ్జెట్ చర్చకై వివరిస్తారు. ఈ రోజు మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, కరెంటు సరఫరా విషయంలో రైతులు చాలా బాధపడుతున్నారు సార్. దీనిమీద ఇచ్చిన 304 ఎందుకు పోస్ట్‌పోన్ చేశారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పోస్ట్‌పోన్ చేశాము. ఈ రోజు బడ్జెట్ కానివ్వండి.

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ఇది రైతాంగం సమస్య సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎట్లుండి ఇస్తామని వారు చెబుతున్నారు కదా· అప్పుడు మాట్లాడండి·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– అక్కడ ఇప్పటికే పంటలు ఎండిపోతున్నాయి సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– బడ్జెట్ మీద చర్చ ఈ రోజు పూర్తి కావాలిసార్·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– 5 నిముషాలు మాట్లాడనివ్వండి సార్· తరువాత సబ్జక్టులు చాలా వున్నాయి· తెలంగాణా ప్రాంతానికి పంటలకు నీటి సౌకర్యం లేదు· మీరు 9 గంటలే విద్యుత్తు ఇస్తానంటే లాభం లేదు సార్·

శ్రీ జి· యాదగిరి రెడ్డి (రామన్నపేట):– ఈ రోజు వోసు చేస్తామని అన్నారు· అక్కడ పంటలు ఆరిపోతున్నాయి సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మనం ప్రొసీజరు ఫాలో కావాలి· ఈ రోజు బడ్జెట్‌పై చర్చకు చివరిరోజు·

శ్రీ కె· కేవన్‌రెడ్డి:– పవర్ మినిస్టరుగారిని స్టేట్‌మెంటు ఇవ్వమనండి· పంటలు ఎండిపోయిన తరువాత మీరు సప్లయి చేసి లాభం ఏమిటి? బాల్‌రెడ్డిగారూ మీరు కూడా రైతే కదా? మాట్లాడండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది కానిస్టిట్యూషనండీ· ముందు మీరు ప్రొసీజర్ తెలుసుకోండి·

శ్రీ టి· కేవన్‌రెడ్డి:– మేము మాట్లాడము సార్· మంత్రిగారినే మాట్లాడమనండి· కానిస్టిట్యూషన్ పేరుతో మా నోరునొక్కి రైతులకు అన్యాయం చేయవద్దు సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మనకు ఒక ప్రొసీజర్ వుంది· ఎట్లుండి వస్తుంది మాట్లాడండి· బాల్‌రెడ్డిగారూ మీరు మాట్లాడండి·

1999–2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ – వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరము

శ్రీ ఒన్·ం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, 1999–2000 సంవత్సరానికి ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ ప్రవేశపెట్టారు· దానిమీద చివరిరోజు మా పార్టీకి అవకాశం

ఇచ్చినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏ రకంగా అయితే, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1994లో ఏ రకంగా బడ్జెట్ ప్రవేశపెట్టారో అదేరకంగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల బడ్జెటును ప్రవేశపెట్టింది. ఇందులో ఏ రకమయిన పన్ను వేయకుండా ప్రవేశపెట్టడం జరిగింది. ఈ లోటును ఏ రకంగా భర్తీ చేస్తారు అనే విషయం వివరంగా తెలియజేయ లేదు. అయినప్పటికీ, ఈ బడ్జెట్‌పై ఎన్నో ఆశలతో ఎదురుచూసిన రాష్ట్ర ప్రజలకు నిరాశాజనకంగానే మీరు ఈ బడ్జెట్‌ను సమర్పించారు. ఇందులో ముఖ్యంగా చెప్పుకోదగిన విషయం ఏమీలేదని మీ దృష్టికి తెస్తున్నాను. ఎంతసేపు చూసినా చెప్పేది ఒకటే కనిపిస్తుంది. ఈ బడ్జెట్‌లోగానీ, గవర్నరుగారి ప్రసంగంలో గానీ 2020 సంవత్సరానికి స్వర్ణ ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మాణంచేస్తామనే ఉద్దేశ్యంతో రూపకల్పన చేస్తున్నామని అన్నారు. తరువాత విజన్ 2020 అని ఇది ఎందుకు ప్రకటించారో నాకు అర్థం కావడం లేదు. ఇది అరవేతిలో వైకుంఠం చూపించిన విధంగా కనిపిస్తున్నది. దీని గురించి ప్రజల 20 సంవత్సరాలు ఎదురు చూడవలసిన పరిస్థితి ఏమిటి? ఏమి జరుగుతోందో మాకు అర్థం కావడం లేదు అనే విషయాన్ని ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకోగలుగుతున్నారు ఏ రకంగా అయితే ఈ ప్రభుత్వం ప్రదారానికి ఎంతో శ్రద్ధ చూపుతున్నదో, అవరణలో అంత శ్రద్ధ చూపుతోంది. స్వర్ణాంధ్ర రాష్ట్రం నిర్మాణ చేస్తామని అంటున్నారు. అన్నపూర్ణ అయిన ఆంధ్రప్రదేశ్‌లో వున్న బీడుభూములను సస్యశ్యామలం చేయడానికి గతంలో పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఎటువంటి చర్యలు చేపడతారు? గోదావరి, కృష్ణా జలాలు గ్రామ గ్రామానికి తరలిస్తామని అన్నారు. ఈ విషయంలో మా బిజెపి ఒక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. కేనెక్ట్ 11వ తేదీన పండిట్ దీన్‌దయాల్‌గారి వర్ధంతిని పురస్కరించుకొని ఇచ్చంపల్లి ప్రాజెక్టు దగ్గర గోదావరి తల్లి పూజ జరిపి, స్మృతి నిర్మాణం చేసి అక్కడనుండి పాదయాత్రకు బయలుదేరాము. ముఖ్యమంత్రిగారు ఈనాడు బడ్జెట్ సమావేశాల గురించి ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేశారు. అది కేవలం కంటితుడుపు అనే విషయం మర్చిపోవద్దు. ప్రతిరోజు క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చుంటున్నారు. గోదావరి జలాలకు ఈ బడ్జెట్‌లో ఎంత ఖర్చు చేస్తున్నారు? చిత్తశుద్ధి అంటున్నారు. 760 టిఎంసి వినియోగించుకొనే అవకాశం ఉన్న గోదావరి జలాల వినియోగానికి మీరు ఇచ్చిన బడ్జెట్ ఎంత? తెలియజేయాలి. పేరుకు బడ్జెట్ గానే ఇచ్చిన బడ్జెటును ఖర్చు చేయడంలేదనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. 1996లో ఎన్నికలు దృష్టిలో వుంచుకొని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు 25 కోట్ల రూపాయలు కేటాయించి ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదు. అక్కడ బిజెపి నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో ఆ జిల్లా మంత్రి అక్కడకు వెళ్ళి నిరాహార దీక్షను విరమింపజేయడానికి ఆ ప్రాజెక్టుకు రూ. 137 కోట్లు కేటాయిస్తున్నట్లుగా జి.వో. ఇచ్చారు. ఆ జి.వో. ఎక్కడా కనిపించడం లేదు. వెలిగొండకు 98–99లో రూ. 10 కోట్లు అంటున్నారు. 1999–2000 లకు రూ. 10 కోట్లు అంటున్నారు.

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరము·

(శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అప్పుడు జీవో ద్వారా శాంక్షన్ చేసిన రూ· 137 కోట్లు ఎక్కడకు పోయాయి? అంటే ఆ జీవో ఫాల్స్ జి·వో·నా కేవలం ఆ నిరాహార దీక్షను విరమింపజేయడానికి ప్రజలను మభ్య పెట్టడానికి ఆ జి·వో· చేశారు అనే అనుమానం కలుగుతోంది· ప్రభుత్వం ఏమీ చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు· సబ్ కమిటీ పెట్టి ఒరగబెట్టింది ఏమీ లేదు· ఎక్స్‌పర్ట్స్ కమిటీగానీ, లేకపోతే సాంకేతిక నిపుణుల కమిటీగానీ అఖిల పక్ష సమస్యలు, రెండు సమస్యలు పరిష్కరించడానికి కూర్చున్నారు· గోదావరి జలాల విషయమ్మీ ఏమి చెబుతారు? 11-50 | స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలయ్యింది· కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఉ· | 38 సంవత్సరాల పరిపాలించింది· 12 సంవత్సరాలు తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలించింది· ఏ ఒక్క ప్రభుత్వమూ గోదావరిపై ప్రాజెక్టులను చేపట్టలేదు· తెలంగాణా ప్రజలు తమకు అన్యాయం జరిగిందంటున్నారు· కొందరు ప్రాంతీయతత్వాన్ని రెచ్చకొట్టే పద్ధతిలో ఉన్నారు· మీరు రెచ్చకొట్టే వారికి అవకాశాలను కల్పిస్తున్నారు· మీరు ఈ ప్రాంతములో ప్రాజెక్టులను చేపట్టాల్సి ఉంది· ఆర్థిక, సామాజిక ఇబ్బందులతో ఉన్న తెలంగాణా ప్రజలను ఆదుకోవడానికి ఈనాడు 'అన్నలు' ముందుకు వచ్చి మేము కాపాడతామని చెప్పే వారికి, మీరు అవకాశం కల్పించే విధంగా జొతోండని తెలియయ జేస్తున్నాను· గోదావరి జలాల గురించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయండి· లేకపోయినప్పుడైతే ఈ బడ్జెట్‌లో 1200ల కోట్ల రూపాయలు కేటాయిస్తామని మీమే ఇవ్వండి· అలా మీమే ఇచ్చినప్పుడైతే ప్రజలు హర్షిస్తారు· మీకు 'ప్రాంతీయతత్వం లేదని' మేము సర్టిఫికెట్ ఇస్తాము· ఏ విషయంలో చూసినా మీరు తెలంగాణాకి అన్యాయం చేస్తున్నారు· గతంలో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నపుడు పెండింగ్ ప్రాజెక్టులను సాధించడానికి మీరు (తెలుగుదేశం) మేము రాష్ట్రంలో ఉన్న ఎం·ఎల్·ఎల మందరం కలిసి ధర్నాలు చేశాము· అరెస్టు అయినాము· మీకు 1994లో కనబర్చిన శ్రద్ధ 1998లో కనబర్చడం లేదు· ఇంటినగరాలకు నీరందివ్వాలని కోరితే ఎలక్షన్లని దృష్టిలో పెట్టుకొని కృష్ణానదీ జలాలు హైదరాబాద్‌కి తరలిస్తామని ఎన్·టి· రామారావుగారు చెప్పి ఆ పథకానికి శంకుస్థాపన చేశారు· కానీ నేటి వరకు పనులు ఏమీ జరుగలేదు· శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు అయన కూడా శంకుస్థాపన చేశారు· 5·5 టి·ఎం·సి·ల నీరు ఇవ్వడానికి ఆ రోజుల్లో రెండు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండేది· కానీ నేడు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసినా కానీ హైదరాబాద్ సిటీకి నీరు లభ్యమౌతుందని అనుకోవడం లేదు· ప్రపంచబ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకొన్నామని అన్నారు· కానీ వాటి వివరాలు ఇక్కడ చెప్పలేదు· విజన్ 2020లో 30 లక్షల బడ్జెట్ ప్రపంచ బ్యాంకు నుండి తీసుకు వచ్చి 'స్వర్ణాంధ్రాప్రదేశ్' చేస్తామని చెప్పినప్పుడు హైదరాబాద్ సిటీ నీటి గురించి వెయ్యి కోట్ల రూపాయలు ఎందుకు తీసుకురావడం లేదని అడుగుతున్నాను· గోదావరి జలాలు సద్వినియోగం చేసుకోడానికి 30 వేల కోట్ల రూపాయలు కావాల్సి ఉంటుందని

ఒక పథకంకి రూపకల్పన చేసి మేము ముఖ్యమంత్రిగార్కి ఇవ్వడం జరిగింది. ఆ ప్రాజెక్టులను మేరు ఎందుకు చేపట్టడం లేదు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు ద్వారా 270 టి.ఎం.సి.ల నీరు లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద మేనం సాధించగల్గుతాము. ఎల్లంపల్లి క్రింద 30 టి.ఎం.సి.ల నీరు సాధించగల్గుతాము. దుమ్ముగూడెం క్రింద 50, టి.ఎం.సి.ల నీరు పోలవరం క్రింద 250 టి.ఎం.సి.ల నీరు సాధించగల్గుతాము. ఈ రోజు 760 టి.ఎం.సి.ల నీరు సముద్రములోకి వెళ్ళి వృధా ఔతోంది. ఆరు వందల టి.ఎం.సి.ల నీరు సద్వినియోగం చేసుకొంటే, ప్రాజెక్టులను నిర్మించుకొంటే మొత్తం 50 లక్షల ఎకరాల పంటను పండించుకొనే అవకాశం ఉంటుంది. తెలంగాణా ప్రాంతములో 30 లక్షల ఎకరాల పరు పండించుకొనే అవకాశం గత 50 సంవత్సరాల నుంచి కోల్పోయాయి. కృష్ణానది నీరు పారకుండా ఏడ్చెతే అప్ ల్యాండ్స్ ఉన్నాయో వాటికి గోదావరి జలాలతో అనుసంధానం చేసినట్లయితే 7 లక్షల ఎకరాలకు పంట పండించ టానికి అవకాశం ఉంటుంది. రాయలసీమకు కృష్ణ నీరు సరిపోకపోతే గోదావరి నీటిని అనుసంధానము చేసినట్లయితే 8 లక్షల ఎకరాల్లో పంట పండించేందుకు అవకాశం ఉంటుంది. మనము ఆరు వందల టి.ఎం.సి.ల నీటిని మాత్రమే సద్వినియోగం చేసుకొంటున్నాము. ఇంకా 160 టి..ఎం.సి.ల నికర జలాలు ఉన్నాయి. ఇది బచావత్ అవార్డు క్రింద వున్న అంశము. 1480 టి.ఎం.సి.ల నీటికి గాను 720 టి.ఎం.సి.ల నీటి నిమిత్తమే పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. మిగతా 760 టి.ఎం.సి.ల నీరు వృధాగా సముద్రములోకి వెళుతోంది. శ్రీరాం సాగర్ ప్రాజెక్టుని ఇంతవరకు పూర్తి చేయలేకపోయాము. కాలువలు పూర్తి చేసుకోలేకపోయాము. కేంద్రంలో అప్పుడు తెలుగు బిడ్డ అధికారంలో ఉండి వరద కాలువలకు శంకుస్థాపన చేశారు. వాటి విషయం మర్చే పోయాము. ఏ ప్రభుత్వం వచ్చినా ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని శంకుస్థాపనలు చేయడమే జరుగుతోంది. తరువాత ప్రాజెక్టులను పట్టించుకోవడం లేదు. మర్చే పోతున్నారు. శ్రీ అంగుటూరి అంజయ్యగారు 1981వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశారు. ఆ ప్రాజెక్టుని మర్చేపోయాము. 1956లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత నాగార్జునసాగర్ ప్రాజెక్టుని కట్టుకొన్నాము. శ్రీశైలం ప్రాజెక్టుని కట్టుకొన్నాము. కోస్తా జిల్లాలు సస్యశ్యామలం ఔతున్నాయి. తెలంగాణా బీడుగా మారుతోంది. జూరాల ప్రాజెక్టుని 1981లో శంకుస్థాపన చేసినప్పటికీ పూర్తి చేయలేకపోయాము. భీమా ప్రాజెక్టు ఇంకా ప్రారంభంచలేకపోయాము. తెలంగాణా ప్రాంతములో ఉన్న ఏ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయలేక పోయాము. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మెహబూబ్‌నగర్ జిల్లాలో కరువు కపికాలు ఉన్నాయి. 5.65 లక్షల ఎకరాల భూమి అక్కడ సాగుబడిలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తే లక్ష ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. లోయర్ పెనుగంగ విషయంలో అదిలాబాద్ జిల్లాలో 5 లక్షల ఎకరాలు సాగులోకి తెవడానికి 80 శాతం మహారాష్ట్ర కాంట్రిబ్యూషన్, 20 శాతం మన రాష్ట్ర కాంట్రిబ్యూషన్‌తో 1993లో ఒప్పందం కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసుకోవడం జరిగింది. దీనికి అంతర్ రాష్ట్ర వివాదం కానీ, సెంట్రల్ గవర్నమెంట్ క్లియరెన్స్ గానీ అక్కర లేదు. అయినప్పటికీ మనం 20 శాతం కాంట్రిబ్యూషన్ చేయలేకపోతున్నాము.

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ వర్షా – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరము·

నేటికీ లోయర్ పెనుగంగ ప్రాజెక్టుని పూర్తి చేయలేకపోతున్నాము· పెండింగ్ ప్రాజెక్టులు ఏ రకంగా పూర్తిఅవుతాయి· బడ్జెట్‌లో కేటాయించిన సొమ్ము కేవలం టోకెన్‌మాత్రమే, సర్వేకే సరిపోదు· పనులు ఎక్కడ ప్రారంభిస్తారో తెలియడం లేదు· తెలంగాణాలో 1998-99కి గాను 82·71 కోట్ల రూపాయలు కేటాయించారు· 1999-2000 సంవత్సరానికి 60 కోట్ల రూపాయలు కేటాయించారు· శ్రీశైలం ఎడమగట్టు కాల్వకు రూ·70 కోట్లు 1999లో కేటాయించారు· నీలంసాగర్‌కి 47 లక్షలు ఇవ్వగా నేడు 20 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించారు· ఏలేరుకి 10 కోట్ల రూపాయలు గత బడ్జెట్‌లో కేటాయించారు· ఈ సంవత్సరం కూడా 10 కోట్ల రూపాయలే కేటాయించారు· గత సంవత్సరం సింగూరు ప్రాజెక్టుకి 5 లక్షల రూపాయలు కేటాయించి ఈ సంవత్సరం బడ్జెట్‌లో 4 లక్షల రూపాయలే కేటాయించారు· దిగ్వావతికి మూడు కోట్ల రూపాయలు కేటాయించగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో 14 లక్షల రూపాయలు కేటాయించారు· తుంగభద్ర ఎగువ కాలువకి 3 కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించగా ఈ సంవత్సరం రెండు కోట్ల రూపాయలనే కేటాయించారు· రాజోలీబండకి గత సంవత్సరం 60 లక్షల రూపాయలు కేటాయించారు· ప్రస్తుత సంవత్సరంలో కూడా 60 లక్షల రూపాయలే కేటాయించారు· కృష్ణా డెల్టా సిస్టంలో 25 లక్షల రూపాయలు గత సంవత్సరం కేటాయించగా, నేడు 30 లక్షల రూపాయలు కేటాయించారు· భీమా ప్రాజెక్టుకి 8 కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించగా ఈ సంవత్సరం 3 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు· కరువు జిల్లాగా ఉన్న మెహబూబ్‌నగర్‌ని ఆదుకోడానికి, వలసమారుని పూర్తి చేయడానికి మూడు వందల కోట్ల అవసరమున్న భీమా ప్రాజెక్టుకి మూడు కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చారు· ఇదెక్కడి న్యాయం· తెలంగాణా ప్రాంతం యెడల ఎటువంటి ఆదరణ ప్రభుత్వంకి ఉందో అర్థం చేసుకోవచ్చు పులిచింతల ప్రాజెక్టుకి గత సంవత్సరం 4 కోట్ల రూపాయలు ఇవ్వగా నేడు 4·50 కోట్ల రూపాయలు ఇచ్చారు· శ్రీరాంసాగర్ రెండవ దశకి 20 కోట్లు గత సంవత్సరం కేటాయించగా ఈ సంవత్సరం కూడా 20 కోట్ల రూపాయలనే కేటాయించారు· గాలేరు, నగరికి గత సంవత్సరం 20 కోట్ల రూపాయలు కేటాయించి ఈ సంవత్సరం కూడా 20 కోట్ల రూపాయలే కేటాయించారు· హంద్రీ నీవాలకు గత సంవత్సరం 20 కోట్లు కేటాయించి ప్రస్తుత సంవత్సరం కూడా 20 కోట్ల రూపాయలే ఇచ్చారు· · వరద కాలువలకు గత సంవత్సరం 20 కోట్ల రూపాయలు కేటాయించారు· ప్రస్తుత సంవత్సరం కూడా 20 కోట్ల రూపాయలే కేటాయించారు· వెలుగొండ బడ్జెట్‌లో ఈ సంవత్సరం 10 కోట్ల రూపాయలు కేటాయించారు· జి·ఓ· 37 కోట్ల రూపాయలకు ఇచ్చారు· ఈ సొమ్ముతో దాండ్ల ద్వారా వసూలు చేస్తున్నారా? లేక కేంద్ర ప్రభుత్వం నుంచి వసూలు చేస్తారా? మొత్తం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది· ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి వందలాది రూపాయలు సరిపోవు· వేలాది కోట్ల రూపాయలు ఇవ్వాలి· రాష్ట్రం సస్యశ్యామలం కావాలి· రాష్ట్రి మొత్తంలో 350 లక్షల ఎకరాలు సాగుబడి చేసుకోవచ్చు· ట్యాంలు, చెరువులు, కుంటల ద్వారా, చెక్‌డ్యాముం ద్వారా 43 లక్షల ఎకరాలు సాగులోకి వస్తున్నాయి· భగవంతుని దయవల్ల వర్షాలు కురిస్తే 50 లక్షల ఎకరాలకు నీరు పారుతుంది· దీనివల్ల ఫుంద ఎకరాల్లో పూర్తి

కురిస్తే 50 లక్షల ఎకరాలకు నీరు పారుతుంది· దీనివల్ల వంద ఎకరాల్లో పూర్తి వేసుకోగలుగుతాము· 250 లక్షల ఎకరాలు బీడుగా మారుతున్నాయి· గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పేదరికంలో ఉన్నారు· ఆకలిచావులకు గురౌతున్నారు· నిరుద్యోగ సమస్య ఉంది· ఆర్థిక, సామాజిక సమానత్వం తీసుకువస్తామన్న ప్రభుత్వాలు ఏమిచేసే చర్యలు చేపట్టడం లేదు· 250 లక్షల ఎకరాలను సాగుబడిలోకి తీసుకు రావడం లేదు· 5 లక్షల ఎకరాలు సాగుబడిలోకి తెచ్చామనే గొప్పగా చెప్పుకొంటున్నారు రెండు సంవత్సరాలలోపు 10 లక్షల ఎకరాలకంటే స్థాగు చేయడం లేదు· 240 లక్షల ఎకరాల భూమి మీగిలి ఉంది· దీనిని ఎప్పుడు సాగులోకి తెస్తారని అడుగుతున్నాను·

12·00| 50 సంవత్సరాలు అయిందికి· మరి ఈనాటివరకూ మేము ఇచ్చిన సలహా
ము· | మూలంగాగానీ, లేకపోతే అపోజిషన్ వారు చెప్పిన విధంగా రైతు సంఘాలు యిచ్చిన సలహాలను, లేకపోతే నిపుణుల సలహాలను తీసుకుని గోదావరి జలాలనిమిత్తం మీరు 30 వేల కోట్ల రూపాయలను మీరు మాకు సమకూర్చితే 50 లక్షల ఎకరాలలో పంటను పండించడానికి అవకాశం వుండుంది ప్రాజెక్టులను నిర్మించడానికి అవకాశం వుండ· లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద వచ్చే ఇచ్చంపల్లి, పుల్లంపల్లి, దమ్ముగూడ, పోలవరం ప్రాజెక్టులకు ఇరిగేషన్ కావాలంటే కరెంటు ఉత్పత్తి కావాలి· భూపాలపల్లిలో బొగ్గుగనులు పీపరీతంగా వున్నాయి· దానికి క్లియరెన్స్ కావలసిన లేదు· అంతర్జాతీయ వివాదం లేదు· రెండువేల మెగావాట్ల థర్మల్ పవర్ మనం ఉత్పత్తి చేసుకోవచ్చు· దానికి కూడా మీరు ఎన్·టి·పి·సి·వారు చేయాలంటారు· ఇలా ప్రతిదానికీ కేంద్ర ప్రభుత్వం మీద తోచ్చే ప్రయత్నం చేస్తున్నారు· అనాడు జాతీయ ప్రాజెక్టులన్నీ కేంద్ర ప్రభుత్వమే చేసింది· భాక్రానంగల్ ప్రాజెక్టు విషయంలోనూ, దానీ తరువాత రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ప్రతిపత్తితో తమ ప్రాజెక్టులను చేసుకోవాలని అనుకున్నాము· హక్కులను సాధించాము· అందుకోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నాము· మీరు ఏ ప్రాజెక్టులను ప్రారంభించకండి, మేమే ప్రారంభించుకుంటాము, మాకు డబ్బు యివ్వండి· మా ప్రాజెక్టులను మేము స్వయం సమర్థంగా ఏర్పాటు చేసుకుంటాము అని· మనం అంటున్నాము అలాంటప్పుడు మనం ఈ ప్రాజెక్టుల విషయంలో క్లియరెన్సులు తెచ్చుకోవాలి తప్ప మరోటికాదు· అంతర్రాష్ట్ర వివాదం విషయంలో కేంద్ర ప్రభుత్వంతో మనం ఒప్పందం చేసుకున్నాము· అలాంటికి యిప్పుడు మీరే జాతీయ ప్రాజెక్టుల క్రింద నిర్మాణం చేయాలంటే సాధ్యం అవుతుందా? 3,500 కోట్ల రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి మనకు యిచ్చింది· ముఖ్యమంత్రి స్పందించి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు· ఇంకా ఎక్కువ డబ్బులు రాబట్టుకోండి· అందుకు మాకు అభ్యంతరం లేదు· మేము మీ గురించి పోరాటం చేస్తాము· అంతర్ రాష్ట్ర వివాదంగానీ, క్లియరెన్స్ విషయంలోగానీ మేము వాజ్‌పాయ్‌గారిని ఒప్పిస్తాము· కావేరీ జలాల విషయంలో మద్రాసు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వున్న దశాబ్దకాలపు గొడవలను వాజ్‌పేయ్‌గారు ఒక్క గంటలో తీర్చారు· మీరు కేంద్ర ప్రభుత్వంలో 12 మంది ఎం·పి·లతో, ఆ ప్రభుత్వాన్ని సాగిస్తున్నారు· సంకీర్ణ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారు·

చేయూతనిస్తున్నారు. మేము మీకు వ్యతిరేకులం కాదు. తప్పకుండా మీకు సహకరిస్తాము. మేము మీకు మిత్రులమే. అయితే ఇక్కడ వున్నటువంటి ప్రజలకు అన్యాయం జరుగుతూ వుంటే మాస్తూ ఊరుకునేది లేదు. ఎన్నో సంవత్సరాలుగా ఓపిక పట్టాము. ఇంకా ఇక్కడ ఉన్న దారిద్ర్యానికి మేము బానిసత్వంగా వ్యవహరించాలా? అని అడుగుతున్నాను. కనుక అసమానతలను తొలగించేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ మేము కోరుతున్నాము. మీరు 30 లక్షల రూపాయలు తెచ్చినప్పుడు 30 వేల కోట్ల రూపాయలు ఎందుకు యివ్వరు? భూపాల్ పల్లిలో 10 వేల కోట్ల రూపాయలు పెట్టినట్లయితే మనం అక్కడ 2 వేల మెగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి తేసుకోవచ్చు. నాలుగునెలలు ఇరిగేషన్ క్రింద పెట్టుకుంటే, 8 నెలలు జిల్లాలో పవర్ సరఫరా చేసుకోవచ్చు. మనకు లో ఓల్టేజ్ ప్రాబ్లం వుంది. మనం ఎలక్ట్రిసిటీ విషయంలో ప్రపంచ బ్యాంకును ఒప్పించుకున్నాము. అనాడు క్లింటన్ ఏరకంగా వోక్కాన్ అబివిన్చోటం మూలంగా అంక్షలు పెట్టారో, ఈనాడు వాజపేయిగారి ఘనకార్యం వలన, ధైర్యసాహసాలవల్ల అంక్షలు తొలగాయి. వాజపేయిగారు పాకిస్తానుతో ఏర్పారచుకున్న స్నేహసంబంధాల వల్ల, అమెరికా ఈ అంక్షలను తొలగించింది. ఈ అంక్షలు తొలగి మనకు ఎలక్ట్రిసిటీ విషయంలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మనకు రావలసిన బడ్జెటు మనకు వచ్చింది. అందుకు నేను వ్యతిరేకించడం లేదు. ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అయితే ఇందులో కూడా జంటనగరాలకు అన్యాయం జరగడాన్ని నేను గర్హిస్తున్నాను. మీరు ప్రాజెక్టుల నిమిత్తం 1000 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేకపోతే, 50 వేల కోట్ల రూపాయలు ఎలా ఖర్చు పెడతారు? కనుక ప్రపంచ బ్యాంకును ఒప్పించుకునీ ఇక్కడ వున్నటువంటి ప్రాజెక్టుల గూర్చి ప్రయత్నాలు చేయండి. స్వర్ణాంధ్రప్రదేశ్ అంటూ 30 కోట్ల రూపాయలు అంటే ఎలా మేము నమ్ముతాము? ప్రజలు ఎలా నమ్ముతారు? మీ విధానం అంతా ప్రచారం మీద శ్రద్ధ, ఆచరణలో అశ్రద్ధలా వుంది. దీనిని ఎలా అర్థం చేసుకోవాలో తెలియడంలేదు. కనుక మీరు ప్రాజెక్టుల విషయంలో మాకు అన్యాయం జరుగకుండా చూడాలి. అందుకుగాను అశోకగజపతిరాజుగారిని అడిగి 1200 కోట్ల రూపాయలను మైనర్, మేజర్ ఇరిగేషనులకు కేటాయించే ప్రయత్నం చేయండి. దానిని సాధించడానికి తప్పకుండా మేము ప్రయత్నం చేస్తాము. అప్పుడు ప్రజలు నమ్ముతారు. ఈ రోజు రైతు సంఘాల వారు అమరణ నిరాహారదీక్షలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగ్‌లు చేస్తున్నారు. మీరు ప్రాజెక్టుల విషయంలో సానుకూలంగా ప్రయత్నించి గోదావరి జలాలను, కృష్ణా జలాలను అనుసంధించి ప్రాజెక్టులను చేపట్టినట్లయితే వారంతా మీకు సానుకూలంగా స్పందిస్తారని కూడా తెలియజేస్తున్నాను. కృష్ణా జలాలు రాయలసీమకు అందే విధంగా ప్రయత్నం చేయాలి. తెలుగుగంగ పేరుతో 16 సంవత్సరాల క్రితం ఎన్.టి. రామారావుగారు శంకుస్థాపన చేశారు. మద్రాసు, హైదరాబాదులకు మంచినీరు అందించే పథకం అది. ఇంతవరకు అది కాలేదు. ఎందుకు యింత జాప్యం జరిగిందో? మీకు ఒకసారి అత్మ విమర్శ చేసుకోవాలని కోరుతున్నాను.

ఈ బడ్జెటు ప్రకారం 1999–2000 సంవత్సరానికి ప్రభుత్వ రుణభారం 25 కోట్ల రూపాయలకు చేరుకుంటుంది. అంటే ఈ వేళ వున్న రుణభారం 25 వేల కోట్లు కానీ ఇది 1990–91లో 6 వేల 120 కోట్ల రుణభారం మనకు వుండేది. అది యిప్పుడు 25 వేల కోట్లకు పెరిగింది. ఈ రుణభారం 8 సంవత్సరాలలో 4 రెట్లు పెరిగింది ఈ ఏషయాన్ని ఆశోకగజపతిరాజుగారు గుర్తించాలి. ఇక వడ్డీల విషయంలో ప్రభుత్వం అసలు చెల్లించడంలో 695 కోట్ల రూపాయలు వినియోగించింది. కేవలం 695 కోట్ల రూపాయలు చెల్లించడంలో అది 1999–2000 సంవత్సరానికి 3,211 కోట్లకు చేరుతుంది. అంటే అది కూడా దాదాపుగా 7 శాతం ఎక్కువగా చెల్లించవలసి వస్తున్నదని మనం అర్థం చేసుకోవాలి. అంటే ముసం వడ్డీని ఎక్కువ చెల్లించడం జరుగుతోంది. ఇక ఎక్సైజు సుంకం, స్టాంప్ డ్యూటీల ద్వారా ప్రభుత్వం, ప్రజలందరి రక్తాన్ని పీలుస్తున్నది. ప్రతి వస్తువు మీద వాళ్లు సుంకాన్ని వేయడం జరిగింది. దేని మీద మేరు పన్ను పెంచలేదో చెప్పండి? ఇతర రాష్ట్రాలలో 4 శాతం వున్న వస్తువుకు మన రాష్ట్రంలో 8 శాతం పన్ను మీరు వేశారు. పెట్రోలు మీద పన్నును మీరు మూసినట్లయితే ఇది స్పష్టంగా తెలుస్తున్నది. అలాగే పేదలు తినేటువంటి బ్రెడ్‌మీద కూడా మీరు పన్ను వేశారు. పేదవాడు మైదాతో తయారుచేయబడే బ్రెడ్‌ను కొనుక్కుని తినే పరిస్థితిలో వున్నాడు. ఎందుకంటే అతను గోధుమలను కొనే పరిస్థితిలేదు. అలాంటప్పుడు దేని మీద కూడా పన్ను వేయడం శోచనీయం. ఇతర రాష్ట్రాలలో బ్రెడ్‌మీద ఫ్రీ టాక్స్ వుంటే, మన ఎడ్ల 8 శాతం పన్ను వేశారు. దీనివల్ల ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు.

మద్యపాన నిషేధం పేరుతో ఎలక్షన్స్‌లో ఓట్లపడి ప్రభుత్వాన్ని వేజిక్కించుకున్న ఈ ప్రభుత్వం, ఈ రోజు దానిమీదే 2, 3 వేల కోట్ల రూపాయలను సంపాదిస్తున్నది. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో చెప్పండి? ఇక స్టాంపు డ్యూటీను పెంచారు. గతంలో 100 రూపాయలు గజం వున్న చోట్ల 1000 రూపాయలకు స్టాంప్ డ్యూటీ వేస్తున్నారు. నిజానికి ఎవరు కొంటున్నారో? ఎవరు అమ్ముతున్నారో భూములు తెలియదు. వాల్యూయేషన్ మాత్రం 1000 రూపాయలు వున్నచోట్ల 10,000 వేల రూపాయలు, 500 రూపాయలు వున్న చోట్ల 5 వేల రూపాయలు చేశారు. 2,500 రూపాయలు వున్న చోట్ల 25 వేల రూపాయలు చేశారు. రెండు లేక మూడు వేల రూపాయలకు గజం స్థలం కొనడానికే ఎవరూ ముందుకు రాని పరిస్థితులు యిపుడు వున్నాయి. మరలాంటప్పుడు ఎవరు భూములను కొంటున్నారో అర్థం కావడం లేదు. ఈ పరిస్థితులు రెవిన్యూ మంత్రిగారికే తెలియాలి స్టాంపు డ్యూటీ గురించి కక్కుర్తిపడి ఇవాళ

12.10 వ్ర. | విపరీతంగా పెంచారు. ప్రభుత్వం పెద్ద వాళ్లకు సహాయపడుతున్నది. ఇవాళ సామాన్య ప్రజలు భూమి కొని ఇల్లు కట్టుకొనే పరిస్థితిలో లేరు. అర్బన్

ల్యాండు సీలింగ్ తీసివేయమని సెంట్రల్ గవర్నమెంటు క్లియరెన్సు ఇచ్చింది· బడుగు వర్గాలకు ఒరగపెడతామని ఉద్దేశ్యంతో మీరు సీలింగ్ తీయలేదు అన్నారు· పెదవాళ్ళ 30, 50 సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకొంటే రెవెన్యూ వాళ్ళు, పోలీసు వాళ్ళు వచ్చి వాళ్ళకి అల్టర్‌నేటివ్ ఏమీ ఇవ్వకుండా జబర్దస్త్‌గా పీకి పారవెస్తున్నారు· ప్రభుత్వ భూములు కూడా ఇవ్వడం లేదు· భూఆక్రమణదారులు ప్రభుత్వ భూములు కూడా ఇవ్వడం లేదు· భూఆక్రమణదారులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని డాక్యుమెంట్సు సృష్టించుకొంటున్నారు· పేదవర్గాల వాళ్ళు 30 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని వుంటే తిసివేసే అధికారం ఎవరిచ్చారు· మా యొక్క ఎం·ఎల్·ఎ· రామస్వామిగారి సమక్షంలో ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చి వచ్చేటప్పుడు బిజెపి సిటీ వైస్ ప్రెసిడెంటు శ్రీ నేలం సుభాష్, స్టేటు బిజెవైఎం సెక్రటరీ నాగేశ్వరరావు, దశమోర్చ సెక్రటరీ రాములు, సియోజకవర్గం ఇన్‌చార్జ్ దనరాజ్ మీద తప్పుడు కేసులు పెట్టారు· ఎవరిఅబ్బ సొమ్మురా, ఎవరీ జాగీరురా, మీ బీజెపి వాళ్ళ పనిరా అవే సద్దతిలో బూతులు తిట్టారు· అమ్మ, అక్క అంటూ పార్టీని కూడా తిడుతున్నారు· ప్రతి చిన్న విషయాన్ని పెద్దది చేస్తున్నారని హోం మంత్రిగారు చ పెబుతావుంటారు, వ్యక్తిగతంగా తీసివలసిన అవసరం లేదు· ముఖ్యమంత్రిగారికి రిప్రజంటేషన్ ఇస్తే వ్యక్తిగతంగా తిసివలసిన అవసరం ఏమిటీ? అటువంటి అధికారులను మీరు సస్పెండు చేయండి· మా పార్టీ వాళ్ళను హత్యచేస్తున్నారు· నెల్లూరు జిల్లాలో మా పార్టీ పెరుగుతావుంటే లోకల్‌గా వున్నటువంటి సి·పి·ఎం· వాళ్ళు· పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డినీ పొట్టన పెట్టుకొన్నారు· వాళ్ళు హత్య చేసిన విషయం చెప్పినా, ఈ రోజు వరకు వాళ్ళను అరెస్టు చేయలేకపోయినారు· ఈ రకంగా అక్కడక్కడ రాజకీయ హత్యలు జరుగుతున్నాయి· మాకు రక్షణ ఎక్కడ? బడ్జెట్‌లో మట్కా జూదం, వ్యభిచారం జరుగుతావుంటే, వ్యభిచారం విషయంలో మా పార్టీ నాయకుడు వంగపేశ్వరరెడ్డి ఎస్·ఐ· వేసేటటువంటి అకృత్యాల గురించి రిప్రజెంటు చేయడానికి డిఎస్‌పి దగ్గరికి వెళ్ళితే ఎస్·ఐ· పోలీసు స్టేషన్‌కు పిలవి వంద పెంపదెబ్బలు కొట్టాడు· ఆ రకంగా కొంతమంది పోలీసు వాళ్ళు చేస్తున్నటువంటి అకృత్యాలను మేరు ఏరకంగా సమర్థిస్తున్నారని నేను అడుగుతున్నాను· రంగారెడ్డిజిల్లా ఎస్·పి·గారు· మాట్కాజూదం, వ్యభిచారం, బార్లు అన్నీ క్లోజ్ చేయిస్తే తెలుగుదేశం పార్టీ వాళ్ళే, ఇంకా ఎవరో ఆయన్ను ట్రాన్స్‌ఫర్ చేయించడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు· పోలీసు ఆఫీసరున్ను కమ్మదిట్టమైన చర్యలు తిసుకొంటే ఆయన్ను ట్రాన్సఫర్ చేయించడానికి చర్యలు తిసుకొంటారు· తెలుగుదేశం పార్టీ వాళ్ళు చెబితే వింటారు· మేము చెబితే మా మీద తప్పుడు కేసులు పెడతారు· జైల్లో పెడతారు· మేము వేరే పార్టీల మాదిరిగా కాకుండా పార్టీ సిద్ధాంతాలపరంగా రిప్రజంటేషన్ చేస్తాము ఆ విషయం దేవేందర్ గౌడ్‌గారికి తెలుసు· తప్పుడు కేసులు పెట్టి బి-జె-పి-పార్టీని అణిచి వేయాలనే ప్రయత్నం చేస్తున్నారు· అది మంచి పద్ధతి కాదు· మానవుని సేవయే మాధవ సేవగా స్వీకరించి మేము రాజకీయాల్లో పనిచేస్తున్నాము· దీనదయాల్ ఉపాధ్యాయుడు

మాకు ఇచ్చినటువంటి త్యాగ ఫలమే మేము ఈనాడు పనిచేస్తున్నాము. మెము ఏది చెప్పినప్పటికి కూడా చేజిమే చెబుతాము ఆభూపత కల్పనచేసి మాత్రం చెప్పడంలేదు. జూబిలిహిల్స్‌లో ఉండే ఎస్.ఐ.సి. సి.ఐ.సి. సస్పెండు చేయమని చెప్పాము. ఈ విషయాన్ని మరొకసారి మీ దృష్టికి తేసుకొనివస్తున్నాను. ఈనాడు రబీ కాలంలో వ్యవసాయరంగం 10.85 శాతం ఉన్నది. అదేరకంగా 22,409.6 కోట్ల రూపాయలకు చేరుకొంది. ఈనాడు ఉత్పత్తి శాతం ఎక్కువ పెరిగిందని గొప్పగా చెప్పుకొంటున్నారు. 1997–98 లో 2,413 ఉండగా 2,643 చేరుకొన్నది. ఈనాడు 108.22 లక్షల టన్నులకు దిగజారిపోయినటువంటి విషయాన్ని మనవిచేస్తున్నాను. మనం పంటను ఎగుమతి చేయడం కాదు, ఈ పంట దిగిపోయినటువంటి విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో 168 కోట్ల రూపాయలతో సేద్యపు నీటి కాలువలు బాగు చేస్తామని చెప్పారు. అన్నీ సేద్యపు కాలువలు బాగుచేసి ఒక ఎకరం కూడా ఎండిపోకుండా నీరు అందించే అవకాశం వుంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను మొన్న మహబూబునగర్ జిల్లాలో పర్యటించాను నాగర్‌కర్నూలు గ్రామంలో 200 ఎకరాల భూమికి ఒక్క బొట్టు కూడా నీరు లేకపోవడంవలన ఎండిపోవడం జరిగింది. ట్యాన్సఫారాలు కాలిపోతున్నాయి. ట్యాన్సఫారాలు కాలిపోతే వెంటనే ప్రభుత్వం బాగు చేస్తామని ఒక ప్రక్క చెబుతూనే ఉన్నది. కొన్ని వందల ఎకరాలలో ట్యాన్సఫారాలు కాలిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ప్రతి జిల్లాలోను లో ఓల్టేజి ప్రాబ్లమ్ ఉన్నది. మనం లో ఓల్టేజి ప్రాబ్లమ్‌ను తీర్చడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం, గుజరాత్, మహారాష్ట్ర, రాష్ట్రాల నుంచి తక్కువ రేటుతో సరఫరా చేయడానికి ఆ రాష్ట్రాలతో ఒప్పందం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నది. పంటలు వచ్చే సమయం కనుక తొందరగా ఒప్పందం చేసుకోండి. మీరు కరెంటు ఇవ్వకపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. రైతులకు 9 గంటలు కరెంటు ఇస్తామన్నారు కాని 3, 6 గంటలకు మించి కరెంటు లభ్యం కావడం లేదు కాబట్టి 9 గంటలు కరెంటు సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు తేసుకోవాలి. 1998 డిసెంబరు వరకు 14,144.83 కోట్ల రూపాయలు పెట్టుబడితో ఏర్పాటు చెసినటువంటి 1269 యూనిట్స్‌లో 1,87,148 మందికి ఉపాధి కల్పించినట్లు చెప్పారు. 3046 కొత్త ప్రాజెక్టులు ఏర్పాటుకు 1,07963 కోట్ల రూపాయలకు పెట్టుబడి పెట్టడానికి ప్రతిపాదనలు రాగా కొద్ది యూనిట్స్ మాత్రమే వచ్చాయి. ఇవాళ విజన్ 2020 క్రింద ఎన్-ఆర్-ఐ-లను పిలుస్తున్నారు. పిలిచినా కూడా ఈనాడు యూనిట్స్ రావడంలేదు. నిరుద్యోగ సమస్య తీర్చడానికి ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొన్నామని చెబుతున్నారు. ఎంప్లాయిమెంటు ఎక్చేంజీలలో నమోదు చేసుకొన్న ఫిగర్సు 1997–98లో 30 లక్షలు ఉండగా 1998 వరకు 31 లక్షల మంది ఉన్నారు. 1999 మార్చి వరకు 32 లక్షల దాకా పెరగవచ్చు. జీవనోపాధి గురించి నిరుద్యోగులు పనిచేసుకోడానికి మీరు ఇచ్చే అవకాశాలు ఏమిటి అని నేను అడుగుతున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి ప్రాజెక్టు అన్నీ నష్టాలతో కూడుకొని ఉన్నాయి. పబ్లిక్ సెక్టార్‌లో

ఉన్నటువంటి ప్రాజెక్టుల్ని అన్నీ కూడా మూతవేస్తున్నారు· వాటికి ఉన్నటువంటి అస్థులను అమ్ముకొంటున్నారు· పిఆర్ఎస్· ఇస్తామని చెబుతున్నారు· కాని సంవత్సరాల కొద్ది పిఆర్ఎస్ ఇవ్వడంలేదు· ఉద్యోగస్థులను తొలగిస్తున్నారు· అల్యూన్, స్టూవర్ ఫ్యాక్టరీలను అమ్ముకొన్నారు· పాడీఎంటి వాటి ఫ్యాక్టరిని అమ్ముకోడానికి ప్రయత్నం చెస్తున్నారు· పబ్లిక్ సెక్టారులో ఉన్న ఫ్యాక్టరీలు బిడిపిఎల్· ఎస్సిఎల్, పాడ్ఎంటి మూతపడవేస్తే లక్షలాది మంది కార్మికులు బజారు పాలుఅయ్యే ప్రమాదం వుంది·

Lastly, Speaker Sir, by supporting the BJP at the Centre, the Telugu Desam Government has lost its secular credentials. By supporting Article 356, you have also alienated the dalits. I would like to remind the Hon'ble Finance Minister that when he had gone to Inter State Council Meeting, he stated that Article 356 should be taken out of the Constitution. For the imposition of the President's Rule, the Governor will have send a factual report to the Union Government. Then the Union Government will serve a notice to the respective State Government to take remedial action. In spite of that, if the Union Government is not satisfied, it can recommend to the President for the imposition of the President's Rule. In the instant case, it has not been done, and the procedure was not followed. He also stated that 2/3 of

the majority of the Parliament is essential. But what happened to all these things? You have supported the BJP and you have used the words, 'with lot of pain, and with heavy heart'. In want to know what has happened in Karamchedu when you were in power? What happened in the Constituency of the Hon'ble Chief Minister? I would like to quote here the Press Conference of the Director General of Police wherein he has given some crime figures pertaining to the year 1998. He has stated that crimes against SC, ST in the year 1998; 49 murders, in 1997 - 53 murders, rape of SC, ST women in 1998 - 75 and in the year 1997 - 105 cases. Cases registered in 1998 297 and in the year 1997-426. Speaker Sir, I want to know the opinion of the Government. Does Article 356 warrants over here or not. These figures are not given by the Congress leaders. These figures are given by the DGP. It is there on record. Does Article 356 warrants over here or not. I leave it to your wisdom. You are alienating the dalits by supporting the BJP. Then why do you use the words 'with heavy heart and with lot of pain'. Come out of it. Let us see. But I can tell you one thing. Whatever you do, even if you withdraw support to BJP also, minorities are not going to come near you. You have deceived us. it is true that we have been cheated by the Congress Party several times. We have learnt the art of deceit. At the right time, at the opportune time, we will show our political wisdom. I once again reiterate that reservation should be given to minorities. It is the need of the hour. Unless and until reservation is given, there cannot be social justice. We are the weaker sections of the Society. We are backward in every sphere of life. Let us also be part and parcel of the Society. We also want to take part in the development of the Society. I am not asking for the moon or stars. I am asking the things which are there within your limits. Lastly, Sir, I thank you for the opportunity given to me. I would like to end my speech with a famous couplet.

علامہ اقبال کا ایک شعر ہے

جس کھیت سے دہقاں کو میسر نہ ہو روٹی
اس کھیت کے ہر خوشۂ گندم کو جلا دو

1.40 మ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, 19వ తేదిన ప్రవేశపెట్టిన బడ్జెట్ మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అందచేస్తున్నాను.

ఒక్క మాటలో చెప్పాలంటె ఈ బడ్జెట్ నా దృష్టిలో మృత్యుప్రాయంగానే కనిపిస్తున్నది దినిలో ఏ మాత్రం చైతన్యం కనిపించడం లేదు. ఎందుకంటే రెవెన్యూ లోటు 185 కోట్ల రూ.లుగా చూపిస్తున్నారు. అంటే అసలు ఈ లోటు లోటె కాదు. ఇది అసలు డిస్కస్ చేయడానికి తగ్గ పెద్ద సబ్జెక్టు కాదు అనే విధంగా ఉంది. అదేవిధంగా పన్నులు భారం పడలేదని చెపుతున్నారు. ఒక వ్యాపారి 2500 కోట్ల రూ.లు అప్పులు తీసుకొని వచ్చారు. మొత్తం ఈ రెండు వేల సంవత్సరం నాటికి 25 వేల కోట్ల రూ.ల అప్పుల భారం పడుతుందంటున్నారు. ఈ ముఖ్యమంత్రి ఎంత తెలివిగలవారంటె అధ్యక్షా, వీషం త్యాగిస్తూ కూడ ఇది మీ మంచి కోసమే అని చెప్పగలిగే సమర్థత గల్గిన వ్యక్తి ఆయన. ఎందుకంటే వీషం త్యాగిస్తే, జనం చచ్చిపోతారు, జనాభా తగ్గితే ప్రభుత్వం ఎక్కువ పనులు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఇదంతా మీ మేలు కోసమే అంటూ అయన విజన్ 2020లో భవిష్యత్తును చూపిస్తూ, ఈ మూడు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా విన్నాభిన్నం చేశారు.

నాకు ఇక్కడ ఒక సంఘటన గుర్తుకొస్తున్నది. ఒక క్లాసులో డ్రాయింగ్ మాస్టారు పిల్లందర్నీ బొమ్మలు వేయమంటాడు. అందరూ రకరకాల బొమ్మలు వేసి చూపిస్తారు. ఒక స్టూడెంట్ మాత్రం వైట్ పేపర్ చూపిస్తాడు. వైట్ పేపర్ ఇస్తావేమిటి; బొమ్మ ఏదని మాస్టారంటాడు. అప్పుడు ఆ స్టూడెంట్ ఆవు గడ్డి మేస్తున్న బొమ్మను వేశానని చెపుతాడు. బొమ్మలో ఆవు లేదు, గడ్డి లేదు ఎక్కడ వేశావంటాడు మాస్టారు. ఆవు గడ్డిని వేసేయడం వల్ల గడ్డి లేదు, మేసిన ఆవు కూడ పెళ్లిపోయింది కాబట్టి ఆవు కూడ లేదని ఆ తెలివిగల స్టూడెంట్ చెపుతాడు. ఆ విధంగా ఊరికే 20 సంవత్సరాలపాటు నేను ముఖ్యమంత్రిగా ఏకధాటిగా పరిపాలిస్తాను. నేను ఈ రంగంలో ఇది చేస్తాను, ఆ రంగంలో అది చేస్తాను చెప్పి, రంగుల కల చూపిస్తున్నటువంటి ముఖ్యమంత్రిగారు వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌ను మాత్రం పూర్తిగా అప్పుల భారంలో ముంచేసిన విషయాన్ని అందరూ ఏకాభిప్రాయంతో ఒప్పుకోవలసిన సత్యం.

ఒకసారి ఈ బడ్జెట్‌ను గురించి కూడ మనం పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ బడ్జెట్, అందులో కేటాయించినటువంటి నిధులను బట్టి ప్రతిపార్టీ

ఆయా లక్ష్యాలను పెట్టుకోవడం జరుగుతుంది· పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో అధిక శాతం ఉత్పత్తులు సాధించి, వాటిని సమాజ వ్యవస్థకు పంపిణీ చేసి, మౌలికమైన సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్య రంగాల్లో సామాన్యుడిని అందుబాటులోకి తేసుకొనిరావడానికి కొన్ని లక్ష్యాలను, నిర్దేశించుకోవడం జరుగుతుంది· ఆ లక్ష్యాలు, నిర్దేశాలని తమ తమ మ్యానిఫెస్టోల్లో లక్ష్యాలుగా ఏర్పాటు చేసుకొని, మా ప్రభుత్వాలు వస్తే ప్రజలకు ఇవి చేస్తాం, అవి చెస్తాం అని చెప్పడం జరుగుతుంది· ఇటువంటివి గత 50 సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం· "గరీబ్ హఠావో" కానివ్వండి, "ఇంటికో దీపం" కానివ్వండి, "ఇంటికో ఉద్యోగం" కానివ్వండి, అదేవిధంగా ఇప్పటి విజన్ 2020లో కానివ్వండి అన్నీ కూడ మేము చెస్తామన్న హామీలు ఆచరణలో ఎంతవరకు సాధ్యమవుతాయో తరువాత బడ్జెట్లో కెటాయించిన నిధులను బట్టి చూస్తే, అవన్ని సత్య దూరమైన వాస్తవాలని మనం గమనించుకొంటాం·

ఆనాడు నిజంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏదయితే చెప్పారో, దానిని చెయగల్గిన ఏకైక ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుగారి అధ్యక్ష· వారు చెప్పారు "ఏ రాజకీయం నాకు తెలియదు, నాకు తెలిసిందల్లా సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న పేద వర్గాలు తినడానికి తిండి లేక, ఉండడానికి ఇల్లు లేక, కట్టుకోవడానికి బట్ట లేక దైన్య స్థితిలో ఉండి దారిద్ర్యం అనుభవిస్తున్నారో, వాళ్లకు న్యాయం చెయడమే నా పార్టీ యొక్క లక్ష్యం, నా సిద్ధాంతం" ఏదయితే చెప్పారో నిజంగా దానిని చేసి చూపించగలిగారు· రెండు రూ·లకు కిలో బియ్యం మొదటిసారిగా తేసుకొని వచ్చి దాదాపు ఒక కోటి మంది కుటుంబాలకు ఆయన అన్నం పెట్టించడం జరిగింది· ఎన్·టి· రామారావుగారి హయాంలో అధికారిగా ఉన్న వెణుగోపాలరావుగారు ఈ స్కీమి పాజిబులా కాదా అని అంతం మీద ఒక అర్థికవేత్త రూపొందించడం జరిగింది· దానిని నేను ఈ మధ్యనే చదివాను· ఈ స్కీమ్ ఏ విధంగా సాధ్యమో ఆయన గణాంకల ద్వారా పూర్తి వివరాలందించడం జరిగింది· నిజానికి ఈ ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేవలం హామీలివ్వడం కాకుండా, ఆచరణలో చూపించాలి· కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అప్పటికప్పుడు తయారుచెసుకోవడం తప్ప, శాశ్వత పథకాలు లేవు· 1996 సంవత్సరపు ఎన్నికలకు ముందు దాదాపు 30 లక్షల కార్డులను అన్యాయంగా పంపిణీ చేయడం జరిగింది; ఈ గవర్నమెంట్, అంటే అర్థికంగా అన్ని రకాల అవకాశాలు ఉన్న వాళ్లకే ఈ 30 లక్షల కార్డులను పంపిణీ చేయడం ద్వారా వందల కొట్ల రూపాయల భారాన్ని పంపిణీ చెసి, వాస్తవానికి ఈ పథకం ద్వారా లబ్ధి పొందవలసిన వారికి న్యాయం జరగకుండా పొయింది· దానిని ఈ ప్రభుత్వం అంగీకరించవలసిన అవసరం ఉంది· అందువల్ల ఎన్నికలు వచ్చేసరికి ఒకరకంగా అవకాశవాదంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది· ఇదెలా ఉందంటె, ఏరు దాటె వరకు ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న విధంగా ఉంది· ఈ రెండు నాల్కల ధోరణికి ప్రవర్తించడం వల్ల ఈ రోజు ఈ ప్రభుత్వం రోజు రోజుకు దూరమైపోతున్న దనె విషయాన్ని గ్రహించవలసిన అవసరం ఉంది· అదేవిధంగా వ్యవసాయ, పారిశ్రామిక

రంగాల్లో ఈ ప్రభుత్వం కేటాయించిన నిధుల గురించి అతి గొప్పగా చూపిస్తున్నది· అసలు బిజినెస్ 2020 లో ఈ రంగాలకు వరల్డ్ బ్యాంక్ నుండి తీసుకొని వచ్చిన అప్పుల్ని కేటాయింపులుగా చూపిస్తున్నారు· కనీసం ఆ రంగాల్ని చూసినా, వాటిని ఆలోచించి చూసినా, ఇప్పటివరకు కేటాయించిన నిధులు కానివ్వండి, వాటి అభివృద్ధికంటూ ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన లక్ష్యం మాత్రం కనిపించడం లేదు· దానిని కూడ ఒకసారి ఆలోచించి చూడాలి·

ఆనాడు ఎన్·టీ· రామారావుగారికి లోకు బడ్జెట్‌తో ప్రభుత్వం చేతికి రావడం జరిగింది· అటువంటి బడ్జెట్‌ను ఆయన పెంపు చెసుకున్నారు· అదివిధంగా క్రింది వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలను వర్తింపచేయడం వల్ల ఆయన అన్ని వర్గాల వారికి దగ్గరయ్యారు· ఇప్పటికి కాంగ్రెస్ పార్టితో సహా అన్ని ప్రతిపక్షాలు ఎన్·టీ· రామారావుగారి పెరు చెప్పడమే, దానికి నిదర్శనం· అన్ని పార్టిలు ఎన్·టీ· రామారావు చేసిన మంచి పనులను అంగికరిస్తున్నారు· వారిని ఆదర్శంగా తీసుకొవచ్చిన తెలుగుదెశం పార్టి ఆయన సిద్ధాంతాలను కొనసాగిస్తున్నాం అని చెప్పుకొని తెలుగుదెశం పార్టి రామారావుగారి పాలసీలను ఏమీ ఫాలో అవుతున్నారో హుర్టీగా ఆత్మ విమర్శ చెసుకొవలసిన అవసరం ఉంది· ఆయన కొటి కుటుంబాలకు కిలో రెండు రూపాయికు బియ్యం అందించారు· ఈ రోజు ఆ ప్రభుత్వం దానిని మూడున్నర రూ·లు చెసింది· సబ్సిడి మూపించెది రెండు వెల కొట్ల రూ·లు·, సబ్సిడి ఎత్తివెసి మూపించెది ఎనిమిది వెల కొట్ల రూ·లు మొత్తం 5 వెల కొట్ల రూ·లను ప్రజల మీద భారం మోపడానికి ఈ ప్రభుత్వం ఈనాడు వెలాది కొట్లాది రూపాయలను వరల్డ్ బ్యాంక్ నుండి అప్పులు తీసుకొని రావడం, ద్వారా రెండు వెల సంవత్సరం నాటికి 25 వెల కొట్ల రూపాయలు, అంది పుచ్చె బిడ్డ కూడ ఈ బుణాల్ని మోసె పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించిందని విషయాన్ని అంగికరించవలసిన అవసరం ఉంది· ఏదో ఎ·స· రూములో అధికారులు కూర్చొని, చెన్నా ఇండొనెషియా డాక్యుమెంట్స్ ముందు పెట్టుకొని బిజినెస్ 2020 తయారుచెశారు తప్ప, వాస్తవ పరిస్థితులను పరిగణనలొకి తీసుకొలేదు· రాష్ట్రంలొ 70 శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడి ప్రజలు జీవిస్తున్నారు· అదివిధంగా పెద వర్గాలు 80 శాతం వరకు ఉంటారు· కెవలం వరల్డ్ బ్యాంక్ నుండి అప్పులు తీసుకొని వస్తే ఏ విధంగా ఈ పెదవాళ్లకు దొహదొ పడుతుందో ఆలొచించాలి· ఆనాడు ఎన్·టీ· రామారావుగారు ఏడు సంవత్సరాలు చాలా సక్సెసఫుల్‌గా పరిపాలి చెయగలిగారు· అదివిధంగా వ్యవసాయరంగం ప్రధానమైనదిగా గుర్తించారు· వ్యవసాయ రంగంలొని 80 శాతం ఉత్పత్తులే రాష్ట్ర ఖజానాను డెవలప్ చెస అవకాశం ఉంది· కాబట్టి అటువంటి వ్యవసాయరంగానికి తగినటు వంటి రాయితీలు కల్పించినపుడె వ్యవసాయొత్పత్తులు పెరిగి, రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని తలంచి, ఎన్·టి·ఆర్·గారు ఒక హార్స్ పవర్‌ను 50 రూ·లకె ఇచ్చారు· అదివిధంగా అటు రాయలసీమ, ఇటు తెలంగాణా, ఉత్తరాంధ్ర జిల్లాల్లొ ఉన్న ప్రాజెక్టులకి ఎక్కువ శాతం బడ్జెట్‌లొ నిధులు కెటాయించడం జరిగింది· ఆయన కృషి ఫలితమె తెలుగుగంగ ప్రాజెక్టు రావడం· మిగులు జలాలు ఉపయొగించుకొవాలని ఆయన

300 1 మార్చి, 1999· 1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థికమంత్రి ప్రత్యుత్తరము·

అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు· కాని ఈ రోజు ఈ ప్రభుత్వం వాటి గురించి ఏమి చెసిందో ఆలొచిస్తె, ఆ రోజు కెంద్రంలొ తనకు వ్యతిరెకమైన గవర్నమెంట్ ఉన్నప్పటికి ఎన్·టి· రామారావుగారు నిధుల్ని, ప్రాజెక్టుల్ని సాధించుకొగలిగారు· ఈ రోజు ఈ ప్రభుత్వానికి అనుకూలమైన ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పటికి ఏమి చేయలెకపొతున్నారు· ఒక్క ప్రాజెక్టును కూడ సాధించుకొలెకపొయాం· అనాడు దెవగౌడను ప్రైమ్ మినిస్టరిను చెయడం ద్వారా, అయన ఆలిమట్టి డ్యామ్ కొసం కొన్ని వందల కొట్ల రూ·లు విడుదల చెయించుకొన్నాడు· 521 అడుగులకు డ్యామ్ ఎత్తును పెంచుకొన్నారు· అంటె మన చెతులతొ మనమె మన తలకాయల్ని పగులగొట్టుకొవలసిన పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించింది· ఆ రొజున దెవగౌడ ప్రభుత్వానికి సహొర్ం చెయడం వల్ల ఈ రొజు మనం సుప్రీం కొర్టు చుట్టూ తిరగవలసి వస్తున్నది· ఈ రోజు ఆంధ్రప్రదెశ్ ర్తెతాంగం అల్లాడిపొయే పరిస్థితి వచ్చింది· అక్కడ వాళ్ళు కృష్ణ గేట్లు కూడ ఓపెన్ చెసె పరిస్థితి వచ్చింది· మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం ఇరిగెషన్ రంగానికి ఎంతెంత కెటాయిస్తున్నది ·ఆలొచించి మాట్లె అధ్యక్షా, ఏ ఏడాదికి ఆ ఏడాది బడ్జెట్‌లొ నిధుల కెటాయింపు తగ్గిపొతున్న మాట వాస్తవం·

(శ్రీ కరణం రామచంద్రరావు అధ్యక్ష స్థానంలొ ఉన్నారు)

1·30 అందువల్ల ఏడాదికి వ్యవసాయ రంగం నుంచి వచ్చె ఉత్పత్తులు మ్· తగ్గిపొతున్నాయి· దానికి ఉదాహరణ – శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ గురించి మాట్లాడెటప్పుడు తుమ్మల నాగెశ్వరరావుగారు చెప్పారు, బడ్జెట్‌లో ఈ సంవత్సరం రూ·1200 కొట్ల కెటాయించవలసివుండగా, మత్స్యపక్షాలు చెప్పిన రూ· 310 కొట్ల కాకుండా ఈ బడ్జెట్‌లో రూ· 185 కొట్ల కెటాయిస్తామని చెప్పి, మిగిలిననవి వచ్చె బడ్జెట్‌లొ కెటాయిస్తామని ఈ సెప్టెంబరులో పూర్తి చెస్తామని అన్నారు· ఎట్లా పూర్తి చెస్తారో ఆలొచించండి· ఈ బడ్జెట్‌లో రూ· 185 కొట్ల కెటాయిస్తారని, వచ్చె బడ్జెట్‌లొ అంటె 2000 వ సంవత్సరంలొ కెటాయించబొయె నిధులు కలుపుకుని ఈ సెప్టెంబరులో ఈ ప్రాజెక్టును ఎట్లా పూర్తి చెస్తారు? ఈ విధంగా అవాస్తవాలతొ ప్రతిపక్షాలను, ప్రజలను తప్పుదొవ పట్టించడం చాలా దురదృష్టకరం· పెండింగు ప్రాజెక్టులను ఏమి తెమ్చుకొలెదు· నీటిపారుదల శాఖకు ఎక్కువ నిధులు కెటాయించకుండా వ్యవసాయాన్ని మెము చాలా డెవలప్ చెస్తామని చెప్పడం చాలా హాస్యాస్పదమైన విషయం· శ్రీరామసాగరి ప్రాజెక్టు రెండవ దశ, శ్రీశైలం ఎడమగట్టు కాలవ నిర్మాణానికి ఎన్·టి· రామారావుగారు ఎంతెంత బడ్జెటు కెటాయించి ఈ పనులు పూర్తి కావడానికి ప్రొత్సాహం యిచ్చారొ ఆలొచించండి· ఈ రొజు కెటాయించిన నిధుల లొనె తగ్గిస్తె, రూ· 100 కొట్ల 96-97లో కెటాయించి అందులొ కెవలం రూ· 18 కొట్ల మాత్రమె శ్రీశైలం ఎడమ కాలువకు యివ్వడం జరిగింది· 1997-98కి మరో రూ·100 కొట్ల కెటాయించి కెవలం రూ· 60 కొట్ల మాత్రమె ఖర్చు చెయడం

జరిగింది. ఒక్క శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ విషయంలోనే ఈ విధంగా వుంటే మిగతా ప్రాజెక్టులు ఏ విధంగా వున్నాయో ప్రభుత్వం ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు వరంగల్‌లో గొప్పగా ప్రకటించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువ కింద గతంలో ఎప్పుడో శ్రమతి ఇందిరాగాంధీ నిర్మించిన కాలువ మనుషులు జగజ్జీవన్, బాపు నుంచి వరద కాలువ నిర్మాణానికి ఎన్. టి. రామారావుగారి క్రిందలో రూపకల్పన జరిగింది. ఎన్. జి. రామారావుగారి క్రిందలో నిధుల కేటాయింపు కూడా జరిగింది. దురదృష్టం వశాత్తూ ఎన్. టి. రామారావుగారి గవర్నమెంటు కూలిపోవడం, తర్వాత వచ్చిన ఈ ప్రభుత్వం వరద కాలువ కోసం పరంగల్లు వెళ్లినపుడు 3 కిలోమీటర్లతో 3 లక్షల ఎకరాలు సాగులోనికి తేసుకురాగలిగినదానికి రూ. 800 కోట్లు ఇస్తానని గౌరవ ముఖ్యమంత్రిగారు వారికి ప్రామిస్ చేయడం జరిగింది. కాని ఆర్థికమ్ యిప్పటివరకూ రూ. 8 కోట్లు కేటాయించలేని పరిస్థితి. హామీలు ఎక్కువ మాటలు ఎక్కువ కాని ఆచరణలో మాత్రం శూన్యం. కృషిరంగంలో ఈ మాత్రం అభివృద్ధిని సాధించలేకపోతే ప్రభుత్వం ఏ విధంగా వీజన్ 2020ని సాధిస్తుందో ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

ఇరిగేషన్‌లో ఎన్. టి. రామారావుగారి హయాములో 14 లక్షల ఎకరాల యొక్క నిర్మాణ నిర్మాణానికి రూపకల్పన చేశారు. 14 లక్షల ఎకరాల యొక్క నిర్మాణం తేలాలి. ఈ రోజు ఏకర్ సెక్షన్ కోసం ఈ గవర్నమెంటు ఎక్కడ 5 లక్షలో 6 లక్షలో చెప్పి, ప్రాక్టికల్‌గా మాత్రం 3 సంవత్సరాలలో 10 లక్షల యిళ్లు కూడా నిర్మాణం చేయలేని పరిస్థితి వచ్చింది. అందువల్ల చెప్పారు. ఈ 14 లక్షల యిళ్లను వారు కట్టిస్తే, ఈ ప్రభుత్వం రోడ్డు వెడెనింగు పేరుతో 60 లక్షల మందిని నిరాశ్రయులుమ చేశారు. వీరికి ఇవాళ కట్టిస్తామని, యిళ్లు కట్టిస్తామని చెప్పి ఇంతలో సగం కూడా ప్రభుత్వం కట్టించలేని పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం లెక్కలు చూపించడమే గాని ప్రాక్టికల్‌గా ఏ విధంగా వున్నదనేది ఆలోచించాల్సిన అవసరం వుంది.

ఈ రోజు పారిశ్రామిక రంగం గురించి గొప్పగా చెబుతున్నారు. ఈ విజన్ 2020 ప్రాజెక్ట్ స్కూల్స్, టెక్నికల్ బిజినెస్ స్కూల్స్ గొప్పగా చెబుతున్నారు. ఆ బిజినెస్ పద్ధతి అందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు వీరి చేత తెగ పొగిడించుకోవడమూ వున్నారు. వారికి బెస్ట్ బిజినెస్‌ను అవార్డు ఇస్తే అది వారికి పరిలోతుంది తప్ప ఒప్పు ముఖ్యమంత్రి అవార్డు మాత్రం వీరికి సరిపోదని మనవి చేస్తున్నాను. పారిశ్రామిక రంగంలో ముఖ్యమంత్రిగారు 2000వ సంవత్సరం వాళ్లకి రూ. లక్ష కోట్లు పెట్టుబడులు తీసుకు వస్తామని చెప్పారు. దీనికోసం విదేశీపర్యటనలు, యితర రాష్ట్ర పర్యటనలు కూడా చాలా చేశారు. అనేకమందినీ వారు ఆహ్వానించారు. కాని సాధించిందేమిటంటే, ఈ ప్రభుత్వ లెక్కల ప్రకారమే 1997-98 సంవత్సరానికి ఏడేళ్ల నుంచి ప్రత్యక్షంగా పెట్టుబడులు (ఎఫ్. డి. ఐ.) పెట్టడానికి రూ. 1814.5 కోట్లు ప్రతిపాదనలు వస్తే 1998 డిసెంబరు 30 నాటికి రూ. 66 కోట్లు ప్రతిపాదనలు మాత్రమే అందాయి. దీనిని బట్టి పారిశ్రామిక రంగం ఎంత వెనకబడిపోయిందో ఆలోచించవలసిన అవసరం వుంది. అదే విధంగా

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థికమంత్రి ప్రత్యుత్తరము.

దీదినెస్సు స్కూలు ఉచిత నిర్వహణకు యిచ్చేక దాని నుంచి ఒక్కరూపాయి సంపాదన రావడం లేదు. అదేవిధంగా ప్రభుత్వం ఆర్భాటంగా మెగా యిండస్ట్రియల్ పార్కులలో పాడపల్లిలో 64 ఎకరాలు, కృష్ణపట్నంలో 54 ఎకరాలు, కాకినాడలో 864 ఎకరాలు మెగా యిండస్ట్రీస్ నడపడానికి సేకరించాలనుకుని కన్నకలలు కల్లలయ్యే పరిస్థితి వచ్చింది. అందులో ఒక్క ఎకరం కూడా ప్రభుత్వం సేకరించిన పాపానపోలేదు. బొట్టిటి, దామనచెర్ల, హిందూపురాలలో గ్రోత్ సెంటర్ల గాలికి ఊగిపోయాయి. ఉన్న ఒక్క పారిశ్రామిక కేంద్రంలోనూ కనీస సౌకర్యాలు లేవు. త్రాగడానికి నీరు, సకాలంలో కరెంటు యివ్వలేని పరిస్థితులలో కలలు గనే పారిశ్రామిక రంగం ఏ విధంగా డెవలప్ అవుతుంది?

ఈనాడు గొప్పగా చెబుతున్నారు, వరల్డ్ బ్యాంకు వచ్చిన ఫండ్సులో ప్రాథమిక ఆరోగ్యం, విద్య రంగాలకు ఎక్కువ కేటాయిస్తున్నామని చెబుతున్నారు. వీటిని గురించి ఆలోచించాలి. గ్రామీణ స్థాయిలో వుండే స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు కేవలం రాజకీయనాయకులుగా మారిపోతున్నారు తప్ప పిల్లలకు సరైన పాఠాలు చెప్పగలిగిన జ్ఞానంలో కూడా లేకుండా వుంటే ప్రభుత్వం వాటి నిర్వహణ బాధ్యతను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నది వాస్తవం.

ఇక హెల్త్ సెంటర్సు. మొన్నకూడా చూశాం. తగినంతమంది సిబ్బంది లేరు. నిధులు తగిననన్ని కేటాయించడం లేదు. అతిసార వ్యాధితో ఆదిలాబాదు, నిజామాబాదు, విశాఖపట్నం జిల్లాల్లో ప్రజలు బాధపడుతూ, మలేరియా కూడా వ్యాపించి అనేకమంది చనిపోతే మండల పి.హెచ్.సి.లలో సరైన సిబ్బంది, మందులు కొరత వల్ల కంట్రోలు చేయలేని పరిస్థితి వున్నట్లు రిపోర్టులో వచ్చింది. మరి నిధులన్నీ దేనికోసం కేటాయిస్తున్నారు? గొప్పగా చెబుతున్నారు. హెల్త్ సెంటర్సు గురించి. కాని అవి సక్రమంగా పనిచేయడం లేదని ముఖ్యమంత్రిగారు తమ ఆకస్మిక పర్యటనలలో మారుమూలల వుండే ప్రభుత్వ ఆసుపత్రులలో గమనించి వారే ఒప్పుకోవడం జరిగింది. వారే స్వయంగా ఒప్పుకున్న సత్యం ఏమంటే డాక్టర్సు ఉండి కూడా సరైన వైద్యం చేయడం లేదనీ, పేదవాళ్లకు సరైన న్యాయం జరగడం లేదనీ. అక్కడ సరైన సిబ్బంది, మందులు లేవు. మందులు అమ్ముకోవడం జరుగుతోంది. నకిలీ మందుల పంపిణీ జరుగుతోంది. ఇవి ఆయన స్వయంగా ఒప్పుకున్నారు.

ఆశించిన స్వర్ణాంధ్రప్రదేశ్ ఏ విభాగంలో చూసినా, ఏ రంగంలో చూసినప్పటికీ వెనుక్కుపోతోందే తప్ప మరేం కాదు. అభివృద్ధి స్థాయి ఏ విధంగా పడిపోతోందో ఊహించడానికే కష్టంగా ఉన్న ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్‌లో వుండేవాళ్లు విజన్ 2020 లోకి ఏ విధంగా తీసుకువెడతారో అర్థం కావడం లేదు. ప్రభుత్వానికి ఈ రోజు ఒకే ఒక్క ఆయుధం జన్మభూమి కార్యక్రమం. ఆ రోజు స్వర్గీయ ఎన్.టి.రామారావుగారు గ్రామీణ క్రాంతిపథకం అని చాలా సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించి, దానిలో స్థానిక సంస్థలకు

కూడా అవకాశం కల్పించి రోడ్లు గాని, నీటి పారుదల గాని అన్నిటికీ నిధులు అందజేసి అందరినీ యిన్‌వాల్వ్ చేసి సక్సెస్ అయితే యిప్పుడు దాని పేరు మార్చి జన్మభూమి అని పేరు పెట్టారు. ఇప్పుడా జన్మభూమి కర్మభూమిగా మారిపోయిందని ప్రజలు చెబుతున్నారు. అది ఎంతవరకూ సక్సెస్ అయిందీ ముఖ్యమంత్రిగారు దీని మీద బాధపడుతూ, ఆవేదన వెలిబుచ్చారు. నిజంగా జరిగినది ఒకటి మీ దృష్టికి తెస్తాను. ఇది స్వయంగా ప్రభుత్వం తయారు చేసినది. కర్నూలు జిల్లాలో అధికార తెలుగుదేశం పార్టీకి కాంట్రాక్టర్లకు జన్మభూమి పథకం ఒక కల్పతరువుగా మారిపోయింది. గ్రామస్థాయి నుంచి పట్టణప్రాంతాల వరకూ అనేకమంది తెలుగుదేశం తమ్ముళ్లు అంతా పట్టే వారే. జన్మభూమి దర్శిని అనే పేరుతో అధికారులే ఒక పుస్తకాన్ని రిలీజు చేశారు ఎందుకంటే 2.00 ఇందులో ముఖ్యమంత్రిగారు ఇచ్చినవి అన్నీ గొప్పగా శ్లాఘించాలని మ్ర. అనుకొన్నారు. ఇందులో కొన్ని వాస్తవాలు బయటకు రావడంతో విషయం బయటకు వచ్చింది. జన్మభూమి దర్శిని పేరుతో ముద్రించబడిన ఈ 699 పేజీల పుస్తకం అనేక నిజాలను బయటకు తెచ్చింది. అధికార తెలుగుదేశం పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల అధ్యక్షులు, పార్టీ కన్వీనర్లు, మొదలయిన వారు చేసినవి ఈ జన్మభూమి దర్శిని చెబుతోంది. ప్రతి బడ్జెట్‌లోనూ వారు చేసిన పనులు, కేటాయించిన నిధులు ఎంతవరకు ఖర్చు చేసింది, ఎంతవరకు తిన్నది అనే వివరాలు కూడా ఇందులోకి రావడం జరిగింది. ఈ జన్మభూమి చాలా గొప్పది అని చెప్పుకొంటూ, సక్సెస్‌ఫుల్‌గా, సిన్సియర్‌గా ప్రజలను ఇన్‌వాల్వ్ చేసి కంట్రాక్టర్లు లేకుండా చేస్తున్నారని చెబుతున్న ముఖ్యమంత్రిగారు మరి అధికార పార్టీ వారే కంట్రాక్టర్లుగా మారి జన్మభూమి పనులు చేస్తున్నారు అనేదాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. దానిని కాదని కిరూపణ చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదని చెప్పే ఈ రాష్ట్రప్రభుత్వం, అవినీతిని రూపుమాపుతామనే ఈ ప్రభుత్వం బడాబాబుల నుండి రాష్ట్ర ఖజానాకు రావలసిన బకాయిలు వసూలు చేస్తున్నారా? ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి సి.ఎ.జి. రిపోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. వివిధ ప్రభుత్వ శాఖల పన్నులు సక్రమంగా వసూలు చేయకపోవడంతో పాటు అర్హులైన వారి నుండి తక్కువ వసూలు చేయడం, అనర్హులయిన వారికి రాయితీలు కల్పించడం వలన 1997-98 సంవత్సరంలో 347.03 కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఆడిటర్ నివేదికలో పేర్కొన్నారు. ఈ డీటెయిల్స్ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వచ్చి ఉంటాయి.

ఈ విధంగా రాష్ట్ర పరిస్థితి ఒక రకంగా ఉంటే మరొకవైపు రంగులలో చిత్రాన్ని చూపిస్తూ నిజంగా ప్రపంచంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేని ప్రగతి అంధ్రప్రదేశ్ సాధించింది. నా మేధాశక్తి వలన అని చెబుతున్న ముఖ్యమంత్రిగారు పూర్తిగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. గతంలో పరిపాలించిన ఏ ముఖ్యమంత్రి ప్రజలను ఈ విధంగా మోసం చేయలేదనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు పూర్తిగా అర్థం చేసుకోవాలి.

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థికమంత్రి ప్రత్యుత్తరము-

ఓట్ల కోసం కొన్ని తాయిలాలు కేటాయించినప్పటికీ ప్రజలు సక్రమంగా వీడుదల కాక, ఈ బడ్జెట్‌కు కూడా ప్రభుత్వానికు. అభివృద్ధికి హామీ కోకుండా ఉన్న పరిస్థితిలో ఆయన ఇప్పటి చిన్నపాటి ఊరటనిచ్చే ఈ బడ్జెట్‌తో ఏ విధంగా పూర్తి అవుతుంది. ఏ విధంగా ఎదుర్కొంటుంది అనేది ఆలోచించాలి- ప్రణాళిక లేని పథకాలతో అసమర్థ పాలన, రాజకీయంగా రాజీపడటం వల్ల ఏర్పడిన పరిస్థితి వలన రాష్ట్రప్రభుత్వం ఆర్థికపరంగా ఇబ్బందుల్లో పడింది. ఎన్నికల ప్రచారం కోసం, డైరక్ట్ చేయడం కోసం పెట్టే ఖర్చులు మినహా మిగిలిన కొన్ని తాయిలాలు తీసుకోవడం – అప్పు ఊరికనే ఎవరూ ఇవ్వరు- ప్రపంచ బ్యాంకు నుండి తీసుకొన్న రేటాలు ఆర్థికంగా ఎంత వెనుకబడి ఉన్నాయో ఈ రుజువైతే శిక్షణం జరిగింది- కష్టి రేటాల కంటే, అన్ని రాష్ట్రాల కంటే ఉత్తరప్రదేశ్ ఒట్టి పది సంవత్సరాల కాలంలో మరింత ఆర్థికంగా వెనుకబడడానికి అవకాశం ఉంది- అటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పిస్తుంది అనే విషయాన్ని గమనించాలని మనవిచేస్తున్నాను-

శ్రీ కె బుచ్చయ్యచౌదరి:– అధ్యక్షా, 1999–2000 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను-

కళ్ళు ఉండి చూడలేని వారు, వినపుండి వినలేని వారి గురించి మనం ఎంతగా మాట్లాడుకొన్నా ప్రయోజనం ఉండదు- ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మన విధానము మనం మార్చుకోవలసిన అవసరం ఉందనే నగ్నసత్యం మరచిపోవద్దని ఈ సభకు మనవిచేస్తున్నాను- ఈవాడు కాలం చెల్లిన బూజు విధానాలతో ఉండాము అంటే గోడలు పెట్టుకొని మూసుకు కాల్వళ్ళ పక్కున బాధపడుతున్న పేద స్థితికి ఇంకా ఎన్ని వందల సంవత్సరాలు అదేవిధంగా ఉండే ప్రమాదం ఉందనే విషయాన్ని గుర్తించాలని మిత్రులకు మనవిచేస్తున్నాను- గతంలో పిడివాదన చేసి ముంచిపోయిన ఎన్నోదేశాలు మన కండ్ల ఎదురుగా కనిపిస్తున్నాయి- ఒకనాడు రష్యా ఏమయింది- విడిపోయిన ఉక్కుపై అదే పిడివాదంతో ఉండి ఏమయింది? ఉత్తర కొరియా పరిస్థితి ఏమిటి అని ఒకసారి మిత్రులమ గుర్తు పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను- ఈ రోజు గ్లోబలైజేషన్ ప్రపంచం అంతా కూడా కాస్ట్ ఫ్రాంకేతిక పరంగా .....

శ్రీ వి సోమ- వితర్‌రెడ్డి:– వారు రష్యా దేశం మీద ఎటాక్ చేస్తున్నారు- రష్యా వంటి దేశాలకు సహాయం చేసింది- పరిశ్రమలు కూడా నిర్మించి మన దేశంలో పెద్ద పెద్ద పరిశ్రమలను పెట్టింది- కావే ఈ ప్రభుత్వం ఆ పరిశ్రమలను ఆకర్షించింది అనే విషయాన్ని వారు గమనించాలి-

శ్రీ కె- బుచ్చయ్య చౌదరి:– నేను ఏమీ అనకున్నా గానీ – గతంలో ఒక సామెత ఉండేది- రష్యాతో దగ్గినా కూడా ఇక్కడి నాయకులు ఆవేశంతో రెచ్చిపోయేవారు- చరిత్రలో మారిన పరిస్థితులను బట్టి ఈ రోజు ఎన్నో దేశాలలో మార్పు కోరుతున్నారు-

కమ్యూనిస్ట్ దేశాలు, పెట్టుబడిదారి దేశాలు, వర్ధమాన దేశాలలో జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారతదేశంగానే భారతదేశంలోని రాష్ట్రాలు గానే నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు మీరు చేసే విమర్శలు తార్కికంగా ఆలోచించకుండా ప్రతిదానిని వక్రీకరించి చెప్పే విధంగా జరుగుతోంది అనే విషయాన్ని మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. పేదరికాన్ని నిర్మూలించే కొన్ని ప్రధానమయిన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇందులో రొట్టెలు పంచాలని అనుకొన్నప్పుడు ఆ రొట్టెలు పంచాలంటే పిండి కావాలి. లేకపోతే రొట్టె కాదు. అది కావాలంటే పెనము ఉండాలి. పెనము కాకుండా ఏమీ చేయలేని విషయం మర్చిపోకూడదు. డబ్బు ఏ విధంగా వస్తుంది అనేదానికి మార్గదర్శకంగా మౌలిక రంగాన్ని అభివృద్ధిపరచితే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అభివృద్ధి సాధించాలంటే సామాజిక న్యాయం, చేయడానికి ముందు సామాజిక రుగ్మతలను రూపుమాపడం ముఖ్యమనే విషయాన్ని పెద్దలు గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అమెరికా, యూరోపియన్ కంట్రీలను దృష్టిలో పెట్టుకొని చెప్పడం లేదు. ప్రపంచంలో కొన్ని వర్ధమాన దేశాలలో జరుగుతున్న పరిణామాలు ఏమిటి? సింగపూర్‌ను, మలేషియాను దృష్టిలో పెట్టుకోవడం కాదు. నిన్న కాక మొన్న ఇండోనేషియా థాయిల్యాండ్‌లను దృష్టిలో పెట్టుకోవడం కాదు. అక్కడ జీవన ప్రమాణం ఎందుకు పెరుగుతున్నది? దారిద్ర్యరేఖ పెరిగినా అది తాత్కాలికమే. దీనిని ఆలోచించకుండా ఫలానా కోట ఏదో జరిగింది మేరు కూడా ఏదో చేయబోతున్నారు అని రాష్ట్రప్రభుత్వాన్ని విమర్శించడం సరైనది కాదు. అక్కడ వచ్చిన ఇబ్బందులు తాత్కాలికం. చైనా భారతదేశం జనాభా పెరుగుదలలో చాలా పోలికలు కలిగివున్నారు. అక్కడ జరుగుతున్న పరిణామాలను మనం అనువర్తింపజేయాలి. ఈ చైనా అయినా కమ్యూనిస్ట్ పాలనలో వుంది. జపాన్ యూరోపియన్ కంట్రీలు వున్నాయి. ఇవి ప్రపంచం బ్యాంకు నుండి వేల కోట్ల టిలియన్ రూపాయలు తెచ్చి ఇటీవలనే ఇన్వెస్ట్ చేస్తున్నాయి. అక్కడ బ్రహ్మాండమయిన హౌసింగ్, ఆరోగ్య సౌధ్య సిలయాలు గానే, రవాదారులు, ఫ్లైఓవర్లు ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్నారనే విషయం తమరు దయచేసి దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

2-10 మ- ఈ రోజున అక్కడ, దీనిరూపేణా పేదరికాన్ని నిర్మూలించడం కోసం కార్యావరణ వేపట్టడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా ఎవర్నైతే మేము స్వాతంత్ర్యం తెచ్చాము, స్వాతంత్ర్యం కోసం పోరాడాము, మా పార్టీ అలాంటిది, ఇలాంటిది అని చెబుతున్నారో, వారు ఏమి చేయగలిగారని నేను అడుగుతున్నాను. ఈనాడు దారిద్ర్యంలో మగ్గుతున్న కోట్లాది మంది ప్రజానీకానికి మీరు చేసింది ఏమిటని అడుగుతున్నాను. అన్నీ చేసాము, అన్నీ మా నిర్వాకమేనని చెబుతున్నారు. కాంగ్రెస్-ఐ అని మీరు అనుకుంటున్నారేమో కాని, ఇటాలియన్ కాంగ్రెస్ అని చెప్పుకునే దౌర్భాగ్యమైన పరిస్థితికి కాంగ్రెసు పార్టీ వెళ్లిపోయిందని చెప్పదలచుకున్నాను. ఇండియన్ నేషనల్/ కాంగ్రెస్‌లో వుండి స్వాతంత్ర్య పోరాటాలు చేసిన వారంతా వెళ్లిపోయారు. ఈవాళ ఈ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారు – బహుశా వారు బాధ పడతారేమో కాని వీరు వారు కారు. వీరు వారి వారసులుగా చెప్పుకోడానికి వీలు లేదు.

1999–2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థికమంత్రి ప్రత్యుత్తరము

జవహర్‌లాల్ నెహ్రూ, పటేల్ వంటి ప్రముఖులు వెళ్లిపోయారు. మధ్యలో పుట్టుకొచ్చిన మరో బాతే ఈ కాంగ్రెస్.

(శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డివే అంతరాయం)

సురేష్‌రెడ్డిగారు విదేశాలలో చదువుకుని వచ్చారు. బయటకు వెళ్లి అక్కడ నుండి వచ్చారు. ఒవైసీగారు ఇంగ్లాండ్‌లో చదువుకుని వచ్చారు. బయటి ఒకరకంగా, శాసన సభలో ఒక రకంగా మాట్లాడతారు. వారికి తెలుసు. ప్రపంచం ఎటు వెళుతోందో వారికి తెలియదని నేను అనుకోను. కానీ వారు అలా చెబుతారు. వెంకటరెడ్డిగారు జన్మభూమిని బయట 'ఎట్లా వాడుకున్నారో, వారి గ్రామాలలో రోడ్లు ఎట్లా వేయించుకున్నారో వారికి తెలుసు. మనం ఆత్మవంచన చేసుకోవద్దని మాత్రం చెప్పదలచుకున్నాను- జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు పెట్టారు, అంటే, ఈ జన్మభూమి సిద్ధాంతాలు అందరివే, అన్ని పార్టీలవే. రాష్ట్ర ప్రజానీకం యొక్క మౌలిక సమస్యల పరిష్కారం కోసం కలసికట్టుగా కృషి చేయవలసిన పరిస్థితి వుంది.

శ్రీ డి. నాగేందర్:– సర్, పాపం బుచ్చయ్యచౌదరిగారు సీనియర్ శాసనసభ్యులు వారు గతంలో, చంద్రబాబునాయుడుగారు ఎప్పుడైతే ఎన్.టి. రామారావుగారిని వెన్నుపోటు పొడిచి వచ్చారో, ఇదే బుచ్చయ్య చౌదరిగారు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి అవినీతి ముఖ్యమంత్రి చెప్పిన మాట చెప్పకుండా, తీట్టిన తిట్టు తిట్టకుండా వున్నాయన ఈ రోజు ఆ ప్రభుత్వాన్ని పొగుడుతున్నారంటే, ఎంత స్వార్థం అయనకుందో తెలుసుకోవచ్చు. అధికారం గురించి, పదవుల గురించి అయనకు ఎంత స్వార్థం వుందో తెలుసుకోవచ్చు. కేవలం వాస్తవాలు మాట్లాడే ప్రయత్నం చేయండి. ఈ రోజు పెట్టిన బడ్జెట్ ఏ రకంగా వుంది, ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకుని పెట్టారా, లేక సామాన్య ప్రజలకు ఉపయోగంగా వుండేందుకు పెట్టారా అనేది వాస్తవాలు చెప్పండి, మేము కూడా అభినందిస్తాము. పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడినట్లుగా 'సోదరీ సోదరీ మణిలారా' అని స్పీచ్‌లు ఇవ్వకండి దయచేసి.

శ్రీ డి. బుచ్చయ్య చౌదరి:– అధ్యక్షా, 4 సంవత్సరాలుగా అయన శాసనసభ్యులుగా వున్నారు. Is it relevant? కనీసం, నేను మాట్లాడేది అయనకు అర్థం కాలేదో లేక అర్థమయి నేను ఇందాక చెప్పినట్లుగా చెవులుండి వినలేనివారు, కళ్ళుండి కనలేనివారు తప్పుదారిపడతారేమో. సిద్ధాంతపరంగా ఆ రోజున నేను పోరాటం చేసాను. ఈ రోజున ఈ రాష్ట్ర ప్రగతి, కోసం ఏ ముఖ్యమంత్రిగార్నితే ప్రధానమైన నిర్ణయాలు తీసుకుని ఈ రాష్ట్రానికి ఒక దశను, దిశను నిర్దేశిస్తున్నారో, అదే నన్ను ఆకర్షించింది కనుక నేను మాట్లాడుతున్నాను. రాజకీయ పనులు, ప్రయోజనాల కోసం కాదని నేను చెబుతున్నాను. పార్టీలు ఫిరాయించడం, పదవులు వచ్చిన తరువాత దోమకోవడం మీ సంస్కృతి. పదవుల కోసం నేను మాట్లాడడం లేదు.

(బ్రిజేష్ చెంచిల నుండి చప్పట్లు)

ఈ రోజు ఈ ప్రభుత్వానికి ఒక నిర్దేశితమైన విధానం వుంది. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం కార్యాచరణ తీసుకున్నది. దానిని తప్పుదారి పట్టించడానికి కొన్ని పార్టీలు వారు చేస్తున్న ప్రయత్నం మూఢ ప్రయాస. ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు తెచ్చినా, యూరోపియన్ కంట్రీస్ నుంచి తెచ్చినా, జపాన్ కన్సార్టియం నుండి తెచ్చినా, ఎక్కడ నుండి తెచ్చినా, తెచ్చిన డబ్బు ఖర్చు పెట్టేది ఎవరికోసం? కేవలం ఈ రాష్ట్రంలో వున్న పేద ప్రజానీకం యొక్క మౌళికమైన ఇబ్బందులను తొలగించడం కోసం. విద్యారంగంలో ఎవరైతే కనీస పాఠశాలలు లేకుండా, ఉపాధ్యాయులు లేకుండా, చదువు సంధ్యలు లేకుండా మగ్గుతున్నారో, వారి కోసం. పాఠశాల భవనాలకు కాని, ఉపాధ్యాయుల నియామకానికి కాని, అక్కడ ప్రాథమిక సౌకర్యాల కోసం ప్రపంచ బ్యాంకు నుండి నిధులను పొంది ఖర్చు పెట్టడం జరుగుతోంది. అదేవిధంగా ఆరోగ్య కేంద్రాలలో కనీస మందులు లేకుండా, డాక్టర్లు లేకుండా, అపరిశుభ్ర వాతావరణం వున్న బోట్లు, వాటిని సరిదిద్దడం కోసం ఎ-పి. హాస్పిటల్స్ రిఫరల్ స్కీమ్‌లో కార్యాచరణ తీసుకోవడం జరిగింది. హాస్పిటల్స్ అన్నీ సరిదిద్దుతున్న విషయం అందరికీ తెలుసు. డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్‌లో కాని, ప్రాథమిక ఆరోగ్యశాలలో కానీ ఏ విధంగా తీర్చిదిద్దడం జరుగుతోందనేది మనకు అందరికీ తెలుసు. 1989-94 మధ్యకాలంలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ కనీస మందులు కూడా ఇవ్వలేదు. కనీసం రోగాలకు ఇవ్వవలసిన డ్రెట్ థారెప్స్ ఇవ్వనందువల్ల హాస్పిటల్స్ అన్నీ చెత్తకుప్పలుగా తయారైపోతే, అదే హాస్పిటల్స్‌ను ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో తీర్చిదిద్దడం జరుగుతోంది. ఆ డబ్బు అంతా ఆరోగ్యాల నియామకాలకు కాని, హాస్పిటల్స్ అన్నీ చక్కగా తీర్చిదిద్దడానికి కాని, అవసరమైన అత్యాధునికమైన పరికరాలను సమకూర్చుకోడానికి కాని ఖర్చు పెట్టడం జరుగుతోంది. సమగ్ర శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, భవనాలను నిర్మించి, మదర్‌హుడ్ కమిటీలను వేసిన ఉద్దేశ్యాన్ని కూడా తప్పుదోవ పట్టించడం దురదృష్టకరం.

శ్రీ డి. నాగేందర్:– ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను ఒకసారి చూసి రండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– అవి కూడా చెబుతాను. ఈ రోజు ఏ అంగన్‌వాడి కేంద్రాలలో అయితే, అక్కడ పనిచేసే సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించకుండా వచ్చిన పౌష్టికాహారాన్ని సక్రమంగా డిస్ట్రిబ్యూట్ చేయకుండా వున్నారో, వాటిని తనిఖీ చేయడం కోసం కేవలం ఆ విద్యార్థినీ, విద్యార్థుల తల్లితండ్రులను మదర్‌హుడ్ కమిటీలలో వేస్తే, అది తప్పని చెబితే ఏమీ చెయ్యాలి? పాఠశాలలలో ఉత్పాదకత శాతం తగ్గిపోవడం, డ్రాపౌట్స్ ఎక్కువగా వుండడం జరుగుతున్న పాఠశాలలో విద్యార్థినీ,

విద్యార్థుల తల్లితండ్రులను కమిటీలుగా వేసి పాఠశాలలు నిర్వహణా బాధ్యతను కూడా వారికే అప్పగించడం తప్పని అంటే ఏమి చెయ్యాలి?

జన్మభూమి గురించి చాలా చెబుతున్నారు· జన్మభూమి స్ఫూర్తి ఈ దేశంలోనే కాదు· పొరుగునున్న పక్క రాష్ట్రాలకు వెళ్ళి అక్కడ కూడా అమలు చేస్తున్న విధానాన్ని గమనించి గుర్తించుకోవాలి· పాకిస్థాన్‌లోకాని, శ్రీలంకలో కాని ఈ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది· కాంగ్రెస్ నాయకులే అంగీకరించారు· ఎందుకంటే శరద్‌పవార్ వంటి వారి పార్టీ నాయకులు ఈ రాష్ట్రం గురించి, ఈ రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతి గురించి కొంచం మెచ్చుకుంటే ఇక్కడనుంచి పరుగుల మీద విమానాలలో వెళ్ళి ఎందుకు నువ్వు కితాబు ఇచ్చావని అడిగారు·

గతంలో ఇక్కడున్న అందరికీ తెలుసు, విజయవాడ ఎం·పి· ఉపేంద్రగారు, వల్లూరు ఎం·పి· బి·ఎన్· రెడ్డిగారు లాంటి వాళ్ళు – కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తే, ఆ కార్యక్రమాలు బాగున్నాయి, వినూత్నమైన పథకాలను ముఖ్యమంత్రిగారు అమలుచేస్తున్నారు, దీనివల్ల రాష్ట్రం బాగుపడుతుందంటే గాంధీభవన్‌లో పంచాయతీలు వేసుకుని, ఇట్టు పట్టుకున్న విషయాన్ని గుర్తించుకోవాలి· 2·20 మ· ఈ రోజు భారతదేశంలోని అన్ని పార్టీల వారు, అందరు నాయకులు కూడా ఆంధ్రప్రదేశ్ వైపు చూడడం జరుగుతున్నది· దివంగత నాయకులు అయిన ఎవ్·వి· రామారావు తెలుగు వారికి ఒక గుర్తింపు, గౌరవాన్ని ప్రపంచ పటంలో చూపించారు· ప్రపంచాన్ని ఆకర్షించేలాగా చేయగలిగారు మన ప్రియతమ నాయకులు చంద్రబాబునాయుడు ఎంతోమందిని అందరూ కూడా ఢిల్లీలో సంతోషించారు· రాష్ట్రానికి వనరులు, పారిశ్రామికీకరణకు అవసరమైన రాబడులు, మౌళిక సదుపాయానికి వచ్చారంటే, అది యీ రాష్ట్రంలో జరిగిన ప్రగతికి నిదర్శనం అని తెలియచేస్తున్నాను·

శ్రీ పి· అశోకగజపతిరాజు:– పార్లమెంటరీ ప్రాక్టీసుకు సంబంధించిన విషయం· సమయం పార్టీ స్థైంత్ను బట్టి కేటాయింపు జరుగుతుంది· అయితే, పార్లమెంటరీ డెమక్రసి గురించి పొద్దుగా మాట్లాడే అన్ని వ్యక్తులను సమయం ఎక్కువ ఇచ్చారు· సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ····

ఛైర్మన్·– ఇంకా ముగ్గురు మాట్లాడతారు ···

శ్రీ కె· బుచ్చయ్య చౌదరి:– ప్రధాన ప్రతిపక్షాలన్నిటికి కూడా తమరు చాలా సమయం ఇచ్చారు·

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ రోజు మొత్తం వారికే యిస్తే ఇంకా రెండు రోజులు పెట్టండి? ఇబ్బంది ఏమీ వున్నది. మాట్లాడతాము ...

శ్రీ జి. ముచ్చయ్య చౌదరి:- కొన్ని ఉదాహరణలు యీ రాష్ట్రంలో వున్నాయి. జన్మభూమి పథకాల గురించి కర్నాటక సభాసంఘం ఇక్కడికి వచ్చింది. 1988లో వచ్చినపుడు రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికొరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రభుత్వం తీసుకుంటే, ఆ సభాసంఘం ఎంతో హర్షాన్ని వెలిబుచ్చిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ప్రవాసాంధ్రులు అనేకమంది వచ్చి తమ గ్రామాల అభివృద్ధికి నిధులను వెచ్చించి కొన్ని కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని కూడా మననీయేస్తున్నాను. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, కార్యక్రమాలను అమలుపరచడానికి వారు మన పథకాలను కాపీ చేయడానికి టీములను కూడా ఇక్కడికి పంపించారు. ఈ విధానాలను పరిశీలించిన విధానం మీ ద్వారా మననీయేస్తున్నాను. ఎందుకంటే, యిపన్నీ సక్రమమైన విధానాలలో వెళ్తున్నాయి. ప్రజలు భాగస్వాములు, యీ రాష్ట్ర ప్రగతి అమలు జరుగుతోందని చెప్పడం తప్ప మరొకటి కాదు. హైదరాబాద్, ఎన్ఆర్ఐ :8 లక్షల 20 వేలు ఖర్చు చేసి, ఖానాపూర్‌లో జూనియర్ కాలేజీకి నిధులు వెచ్చించి నిర్మించారు. ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయానికి ప్రభావితం అయి చేశారు. హనుమాన్, రాజేందర్‌రెడ్డి 17 లక్షలు డొనేట్ చేసి, జన్మభూమి స్కూల్‌కి ప్రైమరీ పాఠ్య సెంటరు నిర్మాణం చేశారు. గద్వాల గోపాలరావు రు. 3 లక్షల 6 వేలతో టీచర్లు పరిషత్ స్కూలు కట్టారు. ఇలా ఎంతోమంది వచ్చారు. దేశవిదేశాల నుంచి ఇక్కడికి తీసుకువచ్చినప్పుడు కార్యక్రమాల మీద ఎంతో సదభిప్రాయం అవసరం. దురదృష్టవశాత్తూ దానిని ప్రోత్సహించవలసినది పోయి మన రాష్ట్ర ప్రతిపక్షనాయకులు దానిని విమర్శించడం సరైన విధానం కాదు. ఎన్నికల్లో మీ సిద్ధాంతాలను చెప్పవచ్చు. ఎవరి పార్టీల సిద్ధాంతాలు వారు చెప్పుకుందాము. ప్రజలు నిర్ణయిస్తారు. మంచి చెడును చూడాలి. మంచి కార్యక్రమాలను అమలుచేసేటప్పుడు అందరు భాగస్వామ్యం వహించి అభివృద్ధి చేయవలసిన అవసరం వున్నదని యీ సందర్భంగా మననీయేస్తున్నాను. ఇవాళ, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి టెలిమీ అని మొన్న శ్రీ వి. జనార్ధనరెడ్డిగారు అన్నారు. పారిశ్రామికీకరణ చేయడం కోసం దేశ విదేశాల నుంచి రప్పించడానికి ఈ దేశంలో ఏ ప్రధాని ఎవరూ కృషి చేయడం లేదని అడుగుతున్నాను. ఏ రాష్ట్రప్రభుత్వం కూడా ఆ విధంగా ప్రయత్నాలు చేయలేదు. ఒకసారి గుండెలమీద చేయి వేసుకుని చెప్పాలని అడుగుతున్నాను. శ్రీ రాజీవ్ గాంధీగారు ఈ దేశంలోని ఐదు పారిశ్రామికవేత్తలను తమ విమానంలో విదేశాలకు తీసుకెళ్లలేదాయని అడుగుతున్నాను. ఆ రోజు తీసుకెళ్లి చూపించా రండి, పరిశ్రమలు పెట్టండని అన్నారు. ఈ రోజు యీ రాష్ట్ర ముఖ్యమంత్రి యీ రాష్ట్రప్రగతి కోసం పారిశ్రామికుల నుంచి నిధులను ఆకర్షించడానికి వారు వెళ్లి పిలిచి మాట్లాడడం జరిగింది. ఈ రోజు యీ రాష్ట్రంలో రూ. 24 వేలకోట్లతో వెంటనే పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చారు అంటే ఒకసారి మీరు ఆలోచించండి? ప్రభుత్వం చేసిన కృషికి ఇది

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టికి (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థికమంత్రి ప్రత్యుత్తరము.

నిదర్శనం కాదాయనే అడుగుతున్నాను ఇప్పుడు తీసుకున్న చర్యల వల్ల, రాబోయే కొన్ని రోజులలో 20 వేల కోట్ల పరిశ్రమలు యీ రాష్ట్రంలో స్థాపించబడబోతున్నాయి. మరొక సింగపూర్ అవుతుందని మనవిచేస్తున్నాను. ఏదో ఊహిస్తున్నారు – శ్రీ రవీంద్రా రెడ్డిగారు నీకు ఎక్కడిది అధికారం? 2020 విజన్ ఎట్లా పెట్టారన్నారు. ప్రభుత్వం రాబోయే 20వ సంవత్సరానికి సంబంధించి ఆలోచన చేయడం తప్పు అని చెప్పుతున్నారు. వారు అధికారంలోకి వచ్చినట్లు కలలు కంటున్నారు అధ్యక్షా. అయన వెంటనే కళ్ళు మూసుకుని ముఖ్యమంత్రిగా వచ్చి, యీ పక్క కుర్చీలో కూర్చునట్లు, ముఖ్యమంత్రిగారి సీట్లో శ్రీ రాజశేఖరరెడ్డి కూర్చునట్లు, ఉప, ముఖ్యమంత్రిగా పక్కన నేటోళ్ళ శ్రీ పి. జనార్దన్‌రెడ్డి అనుకుంటూ, కలలోళ్ళ తేలిపోతున్నారు. కాస్త కలల నుంచి కిందికి రండి? కాస్త దిగండి? నిర్ణయించేది ప్రజలు, ప్రజలు ఓట్లు వేస్తే వస్తుంది. ప్రజల చేత ఏ కార్యక్రమాలు అయితే ప్రభుత్వం చేస్తుందో మీకు తెలుసు. నేటి పనియోగదారుల సంఘాలను విమర్శించే నాయకులున్నారు. ఆ విమర్శించే నాయకులు ఇంతా పోటీలు చేసి అధ్యక్షులు, ఎన్నిక్కే, ప్రభుత్వం అచ్చిన వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలను వేపట్టి, యీ సంవత్సరం 5 లక్షల ఎకరాలకు అదనంగా నీరు అందించగలిగాము కేవలం 120 కోట్లతో ఇంత సక్సెస్‌ఫుల్‌గా సాధించింది ఘనత కాదా? అది ప్రారంభించినది శ్రీ చంద్రబాబునాయుడు కాదాయనీ యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రశంసానికి వక్రభాష్యం చెప్పుతున్నారు. ఈ రోజు స్వయం సహకార సంఘాలు గాని, ఏ విధంగా పని చేస్తున్నారో, మహిళలు చైతన్యవంతంగా ముందుకు వస్తున్నారో మీకు గుర్తు వుంటుంది. రెండు, మూడు సంవత్సరాలలో మహిళలు ముందుకు వస్తున్నారు. డ్వాక్రా గ్రూపులు బహుశ: భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా 82 వేల గ్రూపులు వున్నాయి. 12 లక్షల 30 వేల మందితో 200 కోట్ల పొదుపు చేసి ముందుకు వచ్చారు. మనకు మనమే కోఆప్ కాలేకపోతున్నాము. సహకార సంఘాలు, అందించడంలో బ్యాంకు వ్యవస్థ పోత్సాహం గాని, ఇంకా కోఆప్ కావలసిన అవసరం వున్నది. మహిళలు చైతన్యవంతులవుతున్నారు. వారి కాళ్ళ మీద వారు నిలబడడానికి గ్రూపులు పనిచేస్తున్నాయి. అది కూడా తప్పు అంటే ఏమి చేయాలి. ఉద్యోగాలు లేక అవకాశాలు లేక యువత నిర్వీర్యం అవుతోందని యువకులకు సిఎంఇవ్వె పథకం పెట్టి దాదాపు 36 వేల మందికి 7 వేల స్వశక్తిసంఘాలుగా ఏర్పాటు చేసి వారికి సహాయం అందించడం జరిగింది. ఇవన్ని తప్పు పడుతున్నారు నీటి అన్నిటిని పూర్తిగా రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతోంది. గ్రామసభల్లో అందరి సమక్షంలో నిర్ణయాలు తీసుకుని, లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది. నిన్న మాశారు – 'ఆదరణ' పథకం గ్రామానికి, వాడ్డుకు సంబంధం పెట్టి, ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా వారి అర్హతలనుబట్టి, నిర్ణయించి, కౌన్సిలింగు చేయడం జరుగుతుంది. పోయినసారి విద్యార్థుల విషయంలో కౌన్సిలింగు పెట్టిడం జరిగింది. పారదర్శకత వుండడం కోసం కౌన్సిలింగు, అర్హత ప్రాతిపదిక మీద నియామకం చేసిన విషయాన్ని దయచేసి, గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పోవాలని,

ప్రజల్లో చైతన్యం రావాలని, ఆ చైతన్యం ద్వారా ప్రజాప్రతినిధులను గాని వేసే తప్పులను ఎండగట్టే, యీ రాష్ట్రాన్ని, ప్రజలకి లేనుకురావాలనే వేదనాన్ని, యీ కార్యవరణను తీసుకోవడం జరిగిందని సవినయంగా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ఈ 2.30 రోజు ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం ప్రగతి పంథాలో నడుస్తోంది. పు. జి.ఎస్.డి.పి. దేశ సగటు కేవలం 5.8 శాతం మాత్రమే ఉండగా రాష్ట్రంలో 10.85 శాతం ఎక్కువగా పెరిగింది. ఇది అభివృద్ధి కాదా? రాష్ట్రం దివాళా తీసిందని అన్నారు. నిజమే. కొన్ని కార్యక్రమాలు చేసేటప్పుడు కొన్ని అర్థికపరమైన ఇబ్బందులు ఉంటాయి. వాటిని సరిదిద్దుకోడానికి అడ్జస్ట్‌మెంట్ వేసుకొని అభివృద్ధి వెంటే పరిస్థితుల్లో ఉన్నాము. తలసరి ఆదాయం నేడు 2643 కోట్లకు పెరిగింది. తలసరి ఆదాయం సరిపోకుండా అంటే ఎక్కడా సరిపోని మాట యదార్థమే కానీ, దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు గత కొన్ని సంవత్సరాలలో జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాల్సినదిగా మాత్రమే గుర్తుచేస్తున్నాను అనేక రంగాలలో కేటాయింపులు పెంచుకొన్నాము నీటి పారుదలకు, వ్యవసాయానికి కేటాయింపులు రెండు మూడు రెట్లు పెంచుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్వాతిక్ విధానాలు అనుసరించి సామాన్య ప్రజలకు ఏమి చేయడం లేదనే వాదనను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఓట్లు దండుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. సామాన్య ప్రజలను దోకలో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు మనం వాడుకొంటున్న సౌకర్యాలు ఏమిటి? మీ గ్రామాలకు వక్కటి డిజిటల్ టెలిఫోన్ ఎక్స్చేంజీలు కావాలి. మీ అందరికి సెల్‌ఫోన్స్ కావాలి. వరదలు, తుఫానులు వచ్చినప్పుడు ముందే తెలియజేయడానికి రిమోట్ సెన్సింగ్ విధానం కావాలి. ఇవన్నీ స్వాతిక్ సౌకర్యాలు చాలా అని అడుగుతున్నాను. స్వాతిక్ అన్నది ప్రగతి. ప్రపంచమంతా ఎటువైపు వెళుతుందో మనమూ అదే మార్గంలో వెళ్ళాలి. మన సుందరమైన ముఖారవిందాన్ని రాష్ట్రంలో అందరికి మాసిస్తున్న వేడియో కెమెరాలు, టీవీలు స్వాతిక్ అనే విషయం మర్చిపోకూడదని తెలియజేస్తున్నాను. స్వాతిక్ సిటీ కోసం ప్రభుత్వం కేవలం భూమినే మాత్రమే కేటాయించింది. మాదాపూర్‌లో ఎవర్నైతే నాయకులని చెప్పుకొనేవారు, ముఖ్యమంత్రిగారి ఉన్నవారు, శాసనసభ్యులుగా ఉన్నవారు దోమకొని ఆక్రమించుకోవడం జరిగింది. అమ్ముకొని కోట్లాది రూపాయలు సంపాదించుకొంటున్నారు. దీనికి భిన్నంగా ఆ భూములను జాగ్రత్తగా సేకరించి అభివృద్ధి కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం వెచ్చిస్తోంది. దీంట్లో భాగంగానే స్వాతిక్ సిటీకి భూమి కేటాయించింది. ఎవర్నైతే పారిశ్రామిక వేత్తలుగా ఉన్నారో వారి దృష్టి తోటే 'స్వాతిక్ పిటీ' నిర్మాణం జరిగింది. మన జేబులోంచి ఖర్చు చేసింది కాదన్న విషయం గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. స్వాతిక్ సిటీ నిర్మాణం వల్ల విదేశాల నుండి కానీ, ఈ దేశంలో ఉన్న సంస్థలు కానీ, ఫ్రాయిసింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ కానీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కి తోడ్పడతాయి. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల కోట్లాది రూపాయల ఆదాయం ఎక్స్‌పోర్ట్స్ ద్వారా ఈ రాష్ట్రానికి, దేశానికి రాబోతోంది.

1999-2000 సంవత్సరమునకు వార్షిక అదాయ వ్యయపట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – ఆరవ మరియు ఆఖరు రోజు మరియు ఆర్థిక మంత్రి ప్రత్యుత్తరము.

50 వేల మందికి డైరెక్టుగా ఉద్యోగాలకు, పరోక్షంగా 2 లక్షల 50 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశం దీనివల్ల కలుగుతుంది. ప్రభుత్వం రూపాయి ఖర్చు చేయకుండా ఈ అవకాశాన్ని కల్పిస్తే హ్మాటెక్ అని విమర్శించడం సరైన విధానం కాదు. సాంకేతిక ప్రగతిని దృష్టిలో పెట్టుకొని మనము ముందుకు వెళ్ళాలి. మనం ఊరికి వెళ్ళాలంటే సూపర్ డీలక్స్ బస్సు, బ్రేయిను కావాలని కోరుతున్నాము. అదే విధంగా మన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సినదిగా కోరుతున్నాను. కేంద్ర ప్రతిపాదిత పథకాలన్ని మీ ఖాతాలో తీసుకొని పేరు మారుస్తున్నారని అంటున్నారు. అటువంటిది ఎక్కడా జరుగలేదు. 'సెంట్రల్ గవర్నమెంట్' అని ఏద్దైతే అంటున్నారో – రాజ్యాంగంలో ఎక్కడైనా 'సెంట్రల్ గవర్నమెంట్' అని ఉందా అని అడుగుతున్నాను. ఇట్ యాక్ట్ ఏ యూనియన్ గవర్నమెంట్. రాష్ట్రాల యొక్క సంయుక్తముగా ఏర్పడిన యూనియన్ గవర్నమెంట్‌కి భిన్నముగా సెంట్రల్ పేరి రాష్ట్రాల హక్కులను హరించడం సరైనది కాదు. రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఉండాలి. రాష్ట్రాలకు ఎక్కువ నిధులు సమకూర్చుకొనే అధికారాలు ఉండాలి. అంతేకానీ సర్ ఛార్జ్‌ల పేరుతో నిధులన్ని కేంద్రానికి వెళ్ళి ఏదో భిక్షం ఇస్తున్నాము, ఏదో ధర్మం చేస్తున్నామనే పద్ధతి సరైనది కాదు. మన దగ్గర ఏద్దైతే వసూలు చేస్తున్నారో అదే మనకు ఇస్తున్నారు. ఆ డబ్బు ఖర్చు చేస్తున్నాము. ఎక్కడో ధిల్లీలో కూర్చొని చెప్పడం కాదు. మన రాష్ట్రంలోని స్థానిక అవసరాలు మనకు తెలుసు. మనం ప్రాధమిక సౌకర్యాలు కల్పించాలి. వెనకబాటుతనం ఉంటే మనము అవసరాలనుబట్టి నిధులు కేటాయించుకొంటా మన్న విషయం మర్చిపోయి మాట్లాడడం సరైనది కాదని మనవిచేస్తున్నాను. జన్మభూమిలో 820 కోట్ల రూపాయలతో 64 వేల పై పీలుకు పనులు చేయడం జరిగింది. లోపాలు లేవని నేను అనను. అందరూ శ్రీరామచంద్రులుగా ఉండరు. కొంతమంది స్వార్థపరులు ఉండవచ్చు. లోపాలు ఉంటే చెప్పవచ్చు. లోపాలు ఉంటే వాటిని సరిచేయాల్సిన బాధ్యత మనందరి పైనా ఉంది. ఇంట్లో ఎలుకపడిందని ఇల్లుని తగలబెట్టుకొనే విధానం మంచిది కాదనే తెలియచేస్తున్నాను. జన్మభూమి స్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్ళడానికి లోపాలు ఉంటే సరిచేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి ముందుకు తీసుకువెళ్ళాలని కోరుతున్నాను. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పశువుల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దాదాపు ఒక లక్ష 38 వేల పశువులకు వైద్యము, మందులు ఇవ్వడం జరిగింది. జన్మభూమి కార్యక్రమం ద్వారా రెసిడెన్షియల్ సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ పత్రాలను అప్లికేషన్ ఇచ్చిన అరగంటలోనే ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని ప్రజలకు చేరువగా ఈ కార్యక్రమం ద్వారా తీసుకువెళ్ళడం జరుగుతోంది. పాఠశాలను మానేసిన 5 లక్షల 41 వేల మంది విద్యార్థులను తిరిగి పాఠశాలలో చదువుకోడానికి పంపించడం జరిగింది. ప్రభుత్వం వైద్య సదుపాయాలు కల్పించి దాదాపు 8 లక్షల 11 వేల మంది పిల్లలకు వ్యాధినిరోధక టీకాలను వేయించడం జరిగింది. ఈ రోజు ప్రతిపక్షం వారు ప్రచారానికి ఎక్కువగా ఖర్చు చేస్తున్నారని అంటున్నారు. ప్రజలలో చైతన్యం క్రియేట్ చేయడానికి, సంఘంలో ఉన్న కొన్ని సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి ప్రచారం చేయకపోతే ఎట్లా? అని అడుగుతున్నాను. ఎయిడ్స్ పై సరైన దృక్పథం గతంలో లేదు.

రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంద్వారా ఈ అంశమ్మీ ప్రచారం చేసి, సమ్మేళనాలను ఏర్పాటుచేసి కొంత అవేరేనెస్ తెచ్చింది· స్వచ్ఛంద సంస్థలు కూడా నేడు ముందుకు వచ్చి అవేర్‌నెస్ క్రియేట్ చేస్తున్నాయని తెలియచేస్తున్నాను· భారతదేశములో ఎక్కడా లేని విధంగా····

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ఆయన ఎంతసేపు మాట్లాడతారు? మీరు చెపుతున్నదానికి నేను అభ్యంతరం చెప్పడం లేదు·

(అంతరాయం)

శ్రీ జి· బుచ్చయ్యచౌదరి:– ఈ జన్మభూమి సదస్సులవల్ల ప్రజలలోకి వెళ్ళి వారి గ్రీవియన్సెస్ పరిష్కరించడానికి పనిచేస్తున్న విషయం మీకందరకూ తెలిసిందే· ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలుసుకొని ఇతర రాష్ట్రాల వారు ఆదర్శంగా తీసుకొని అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు· ఈ రోజు కేంద్రం మనకు గ్రాంటుగా ఇచ్చినా, లేక మనం నిధులు సమకూర్చుకొన్నా ప్రతీ ఒక్క రూపాయికీ అకౌంటబిలిటీ ఉంది· దీనిని సద్వినియోగం చేసుకొనే బాధ్యత మనందరిపైనా ఉంది· ఒకసారి 2·40 మ· వెనుకకు వెళితే, గతంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు ఏవిధంగా టెండర్స్ రేట్లు అధికంగా వేశారో తెలుస్తుంది· ఆనాటి ముఖ్యమంత్రులు, మంత్రులు అందరూ ఏవిధంగా సమర్థించుకున్నారో మనకు తెలుసు· ఉదాహరణకు, ఆనాడు ఎస్·ఆర్·బి·సి·, ఎస్·ఆర్·ఎస్·పి· రెండవ దశపై ప్యాకేజీలకు అంచనా వ్యయం 95 కోట్ల రూపాయలు కాగా, నాడు టెండర్స్ ద్వారా నిర్ణయించిన అంచనా వ్యయం 205 కోట్ల రూపాయలు· అంటే 115 శాతం ఎక్సెస్ మీరు టెండర్స్ యిచ్చారు· పనులు చేయించారు· అలాగే ఎస్·ఆర్·బి·సి· 3వ దశలో 195 కోట్ల రూపాయలు అంచనా అయితే, దానికి 438 కోట్ల రూపాయలకు టెండర్స్ నిర్ణయించారు· అంటే 125 శాతం ఎక్కువ కోట్ చేసి, టెండర్స్‌ను అనుమతించారన్న విషయాన్ని గమనించాలి· ఆ విధంగా వారు జేబులు నింపుకున్నారన్నది మరచిపోకూడదు· అదేవిధంగా సుంకేశుల బ్యారేజ్ అంచనా వ్యయం 20 కోట్ల రూపాయలు అయితే, దానికి 42 కోట్ల రూపాయలుగా పెంచి, 110 శాతం టెండర్స్ చూపించారు· ఇవన్నీ కొన్ని చిన్న చిన్న ఉదాహరణలు మాత్రమే నేను ఇచ్చాను· వారు వందలాది కేసులలో యిలా చేశారు· ఈ విధంగా వారు దోపిడీ చేశారు· ఈ వేళ టెండర్స్ కమీషను పెట్టి టెండర్స్‌లో గోల్‌మాల్ లేకుండా చేసి, అతి కాన్ఫిడెన్షియల్‌గా తీసుకువచ్చి, తక్కువ ఖర్చుతో ఈ కార్యక్రమాలను చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది· ఆ విషయాన్ని అందరూ గుర్తించాలి· అలాగే ప్రపంచ బ్యాంకు నుండి ఏ రాష్ట్రానికీ, ఎవరికీ రాని విధంగా, ఈ రోజు మన రాష్ట్రానికి గ్రాంటు తెచ్చుకోవడం జరిగింది· అది నిజంగా మన ముఖ్యమంత్రిగారి ఘనతే· మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఘనతేనన్నది అందరూ గుర్తించాలి· పోఖ్రాన్‌లో అణు పరీక్ష నిర్వహించిన తరువాత

అమెరికాగానీ, జపానుగానీ, ప్రపంచ బ్యాంకుగానీ ఈ దేశానికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయడానికి ముందుకు రాలేదు· కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలవల్ల, అది అమలు చేస్తున్న తీరునుబట్టి, వారి నిబంధనలకు భిన్నంగా, మొట్ట మొదటిసారిగా ఈ రాష్ట్రానికి, మునుపెన్నడూ చేయనంత ఎక్కువగా ప్రపంచ బ్యాంకు రుణ సహాయం అందించడానికి ముందుకు వచ్చింది· ఇది ఈ రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం కాదా? దీనిని మీరు ఆలోచించాల్సి ఉంది· అప్పులు తెచ్చాము అంటున్నారు· అప్పులు అన్ని దేశాలకు వుంటాయి· అప్పులు ఇచ్చేటటువంటి అమెరికా వంటి దేశాలకు కూడా అప్పులు వుంటాయి· అది ప్రపంచంలో తలమానికంగా వున్నప్పటికీ దానికి నేషనల్ డెబ్ట్ అన్నవి వున్నాయి· ఈ విషయాన్ని ఎవరూ మరచిపోకూడదు·

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఈ ప్రపంచ బ్యాంకు సహాయం గురించి వారు చాలా ఇదిగా చెపుతున్నారు· వారు ఎలా చెపుతున్నారంటే, పాపం చాలా పెనుంచి, ఆకాశంనుంచి తెచ్చి నట్లుగా చెపుతున్నారు· ఏ దేశానికి, ఏ రాష్ట్రానికీ రానట్లుగా, ప్రపంచ బ్యాంకు సహాయం వచ్చినట్లుగా చెపుతున్నారు· ప్రపంచ బ్యాంకు సహాయం తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు 70 శాతం లోను, 30 శాతం గ్రాంటుగా ఇవ్వడం జరుగుతుంది· ఇప్పుడు కూడా ప్రపంచ బ్యాంకు సహాయం కేంద్ర ప్రభుత్వం ద్వారానే, వాళ్ల కన్సెంట్ ద్వారానే ఈ లోను వస్తుంది· దీనిని అందరూ గుర్తించాలి· ఎడ్యుకేషన్‌కు సంబంధించినంతవరకు 30 శాతం, ఐ·సి·డి·ఎస్·కు సంబంధించినంతవరకు దీనిని గ్రాంటుగా పరిగణించాలి· ప్రపంచ బ్యాంకు లోనులో 30 శాతం కేంద్ర ప్రభుత్వం గ్రాంటు వున్న విషయాన్ని మరచిపోకూడదని తెలియచేస్తున్నాను·

శ్రీ కె· చంద్రశేఖర్ రావు:– అధ్యక్షా, వారు అలా అంటున్నారు· పెద్దలు ఏదో చెపుతున్నారు· కాని వారి పాలనలో రాష్ట్రానికి ఎంత గ్రాంటు సాధించారన్న విషయమ్మె ఒక సారి ఆత్మ పరిశీలన చేసుకోవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ కె· రామకృష్ణ:– మంత్రిగారు చంద్రశేఖర్‌రావుగారు ఇంతకుముందు ప్రతిపక్షంలో వున్నారు· అప్పుడు కాంగ్రెసు పార్టీ అధికారంలో వుంది· ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ అప్పులలో ముంచుతున్నదని వారు అన్నారు· టి·డి·పి· వారు ఉపన్యాసాలు యిచ్చారు· ఇప్పుడు అప్పులు తెవడం ద్వారా ఏ రాష్ట్రానికి లేనంతగా, ఎవరికీ రానంతగా మనకు అప్పులు తెవడం వచ్చు, మనమే బ్రహ్మాండంగా అప్పులు తెచ్చాము అని గొప్పలు చెప్పుకుంటున్నారు· ఈ విషయం నాకు అర్థంకావడం లేదు· కాంగ్రెసు పార్టీ అప్పులు తెస్తే, రాష్ట్రాన్ని ముంచినట్లు, టి·డి·పి· అప్పులు తెస్తే బ్రహ్మాండంగా చెప్పుకుంటారా? చెప్పుకోండి, చెప్పుకోండి·

శ్రీ డి. బుచ్చయ్య చౌదరి:– అనాడు వారు అప్పులు తెచ్చారు. ఏదో కొంత వచ్చింది. శ్రీరాంసాగర్ వాటికి వచ్చింది.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– పోయిన అసెంబ్లీలో చాలామంది పెద్దలు లేరు. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగారు కేవలం 700 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకునుండి తెస్తే, అనాడు ఈ హౌస్‌లో గొప్పలు చెప్పుకుంటూ, బ్రిజిట్ బెంథేల్ వారు మహోపన్యాసాలు చేశారు. అయినా ఏడవలేక ఇప్పుడు ఇలా అంటున్నారు. ఈయన ఇప్పుడు కొత్తగా వచ్చారు. అనాటి ఉపన్యాసాలు, గొప్పలు పేపర్లలో చూసే వుంటారు. దానికి వారు ఈ హౌస్‌లో ఎవరూ కూర్చోలేనంతగా, గొప్ప విషయాలుగా చెప్పుకున్నారు. ఆ చరిత్ర అంతా మరచి పోయి, చేసిన పాపాలు చేసి, యిక్కడ యిప్పుడు మీకు మాట్లాడే అధికారం లేదు. అధికారంలోకి మీరు రారు. మీకు వచ్చినా అర్హత లేదు. ఎందుకంటే వారికి వుండవచ్చు. వారు ఇంతవరకూ పాలించలేదు కదా? అందువల్ల గౌరవ సభ్యులనూ, సభనూ అగౌరవపరచే విధంగా మాట్లాడవద్దని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా,....

శ్రీ డి. బుచ్చయ్య చౌదరి:– తమరు న్యాయవాది. లాటిక్‌గా పాయింట్‌ను అటుది ఇటు, ఇటుది అటు చేస్తారు. నా అభిప్రాయాలను స్పష్టంగా చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వండి. వెంకటరెడ్డిగారు లాయరు. అయన కేసు వాదించవలసి వుంటుంది. కనుక మర్డరు కసులో అయినా, రక్తపు మరకలతో నిందితుడు ఎదురుగా వున్నప్పటికీ, అతనిని కాపాడెందుకుగాను, అతను మర్డరు చేయలేదని చెప్పవలసిన పరిస్థితి ఉంటుంది. కనుక ఆయన కాంగ్రెసు తరఫున వారిని సమర్థించక తప్పదు.

ఆరోజు కూడా ప్రపంచ బ్యాంకు లోను వచ్చింది. అయితే ఇందాక నేను చెప్పినట్లుగా 200 శాతం, 150 శాతం చొప్పున ఎక్కువకు టెండర్స్ వేయడమో, 20 కోట్ల అవసరమైన చోట్ల 60 కోట్ల రూపాయలకు చూపడం వంటివి. ఇష్టం వచ్చినట్లుగా అక్రమాలు చేసి వున్నారు. ఆ విధంగా అప్పుడు వచ్చిన లోను సద్వినియోగం కాలేదు. ఈ రోజు అకౌంటబిలిటీతో ఏ రంగానికి, ఎంత అవసరం అంత చొప్పున, మౌళిక రంగాలకు ఖర్చు పెట్టడం జరుగుతోంది. కమ్యూనిస్టు సభ్యులు చెప్పినట్లుగా అప్పుల ఊబి కాదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే ఎ.పి. హెల్త్ రెఫిరల్ ప్రాజెక్టుకు....

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ప్రపంచ బ్యాంకునుంచి ఎయిడ్ వచ్చిన దాని గూర్చి వారు మాట్లాడుతున్నారు. టెండర్స్ సిస్టం ఒకటున్నది. అందులో టెండర్స్ పర్సెంటేజ్ ఇవ్వకూడదనే నిబంధన ఎక్కడా లేదు కొన్ని నిబంధనలు అవసరం అన్నది

వాస్తవం· మాట మాట్లాడితే మింగారు, మింగారు అనడం పద్ధతి కాదు· ఎవరు మింగినదీ, ఎవరు అవినీతిపరులు అన్నది, ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని తాకట్టుపెట్టి. లంచగొండితనం ఏ విధంగా పెంపొందీ అందరికీ తెలుసు· వారు మాట్లాడితే వారి పాలసీ గురించి చెప్పమనండి· అంతేగానీ వేరే విధంగా మాట్లాడకండి· మీ అభిప్రాయాల్ని కార్యక్రమాల గూర్చి చెప్పండి· అంతే తప్ప గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్న తీరుగా చెప్పే పద్ధతి మంచిది కాదు· అందరి చరిత్ర అందరికీ తెలుసు· టి·డి·పి· అధికారంలోకి వచ్చిన తరువాత, ఏ ఏ కుంభకోణాలు జరిపిందీ, చంద్రబాబునాయుడు ఎన్ని కుంభకోణాలు జరిపినదీ ప్రజలకు అందరికీ తెలుసు·· వాటిని గురించి ఎక్కువ మాట్లాడవలసిన పనిలేదు· మీరు చేసిన పనులను గూర్చి చెప్పవలసిందిగా హృదయపూర్వకంగా కోరుతున్నాను·

2·50 మ· శ్రీ జి· బుచ్చయ్య చౌదరి:– ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి త్యాగాలు చేశామని కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పుకుంటున్నారు· కేంద్రంలోను, రాష్ట్రంలోను మీ పార్టీ ఏకఛత్రాధిపత్యంగా పరిపాలించింది· ఈ రోజు మీ పార్టీ ఏ స్థానానికి దిగజారిందో ఒకసారి గుండె మీద చేయివేసుకొని ఆలోచించుకోండి 1983 కి ముందు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి సర్వనాశనం చేశారు· అటువంటి పరిస్థితులలో రామారావుగారు తెలుగు దేశం పార్టీ స్థాపిస్తే ప్రజలు మాకు బ్రహ్మరథం పట్టారు అప్పుడు మేము అధికారంలోకి వచ్చాము· 1985 లో మరల మేము వచ్చాము· 1989 లో బోగస్ ప్రచారం వేసి మీరు అధికారంలోకి వచ్చారు· మీరు అప్పుడు బాగాచేసి వుంటే అంతే సంఖ్యలో మీరు ప్రభుత్వ బెంచీలలో ఉండాలి కదా? 24 సీట్లకే ఎందుకు పరిమితమైనారో మీరు ఆలోచన చేయండి· కాంగ్రెసు వారు మారరు, మారలేరు· 5 సంవత్సరాలు చేసిన అకృత్యాల వల్లనే ఈ దుస్థితి సంప్రాప్తించింది· మరల అధికారంలోకి వస్తామని కలలుకనే ప్రకటనలు వేస్తున్నారు

(అంతరాయం)

15·8·90 నాడు వై·ఎస్· రాజశేఖరరెడ్డిగారు అధికారంలో వున్న ముఖ్యమంత్రికి ప్రజా వ్యతిరేక పాలనలో ఈ ప్రభుత్వానికి కాలం చెల్లిందని ఒక ప్రకటన ఇచ్చారు· చెన్నా, చెన్నా చరిత్ర హీనులని 3·10·93 నాడు ప్రకటన ఇచ్చారు· ఈ ప్రభుత్వం చెవిటిదా, గుడ్డిదా అని 1992 లో ఒక ప్రకటన ఇచ్చారు· 31·5·94 నాడు ప్రజా విశ్వాసం కోల్పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆంధ్రజ్యోతిలో వారే ఇచ్చారు· 17·3·94 రోజున ముఖ్యమంత్రి అంధత్వం, అసమ్మతి వ్యాధిగ్రస్తుడు అంటూ 37 మంది మంత్రులు తొలగించమని ప్రధాన మంత్రిని కోరారు· శ్రీ దివాకరరెడ్డిగారు 24·11·93 రోజున వై·ఎస్· ద్రోహి, దొంగ, హంతకుడు అని ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చారు, నేను ఏమీ అనడం లేదు·

(అంతరాయం)

గౌరవనీయులైన వారు అన్న మాటలను కోటు చేసి చెబుతున్నాను· మీరు దయచేసి పగటి కలలు మాని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను· ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి విధానాలను దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం వేపడుతున్నటువంటి

కార్యక్రమాలకు మద్దతు ఇవ్వమని చెప్పడమే నా ఉద్దేశ్యం. మనం తీసుకొన్నటువంటి డబ్బు సద్వినియోగం కావడం కోసం కొన్ని ప్రాధాన్యమైన రంగాలు ఆధిపత్యం కోసం మనం తెస్తున్నాము. ఈ రాష్ట్రం దివాళా తీస్తుంది అని కూడా కొంతమంది అని చెప్పగలం. అవాస్తవంగా చెప్పడం మా ఉద్దేశ్యం.

(అంతరాయం)

ఈ రాష్ట్రం దివాళ తీయలేదు ముందుకు వెళుతుంది. రాబోయే రోజుల్లో దేశం గమ్యం ఏ విధంగా ఉన్నా రాష్ట్ర ప్రగతిని ఎవరు అడ్డుకోలేరు. సరైన గమ్యంలో, సరైన విధానంలో ముందుకు వెళుతుంది. ఇవాళ ప్రజానీకం మేలుకొంటున్నారు. గుడ్డిగా ఉంచాలనుకోవడం మీ యొక్క మూర్ఖత్వం. ఇవాళ మహిళా లోకం మేల్కొంది. వాళ్ళు విషయాలను తెలుసుకొంటున్నారు. ముఖ్యమంత్రిగారు బస్సుల్లో తిరుగుతున్నారనీ లక్ష్మీపార్వతిగారు అన్నారు. ఎక్కడన్నా లోపాలు వుంటే వాటిని సరిదిద్దుకొనుటకే కోసమే వెళుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్టం చేయడం జరుగుతుంది. మన బడ్జెట్‌లో సింహభాగం ఉద్యోగుల జీతభత్యాలకే ఖర్చు పెడుతున్నాము. ఉద్యోగులను సక్రమంగా పనిచేయండని ప్రజలకు అకౌంటబులిటిగా ఉండవలసిందిగా కోరుతున్నాము. ప్రజలకు చేరువుగా పని చేయండని, మీకు కావలసిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, మీకు న్యాయం చేస్తామని చెబుతూ వుంటే కాంగ్రెసు వారు అధికారులను ప్రజల దగ్గరకు వెళ్ళమంటున్నారని వీళ్ళ పనిపడతారని బాధపడుతున్నారు. వాళ్ళు కూడా ఎడ్డెమంటే తెడ్డెమంటూ, సంతోషంగా పనిచేస్తూవుంటే, ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకి అనే భావన కల్పిస్తున్నారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమలు మూతపడివోతున్నాయి. కార్మికులు కష్టించి పనిచేసుకోవలసిన అవసరం ఉన్నది. రాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీస్ కాని నూలు మిల్లులు కాని మూతపడుతున్నాయి. ఇప్పటికే మనందరం కూడా పోరాడి అనేకసార్లు డబ్బు ఇప్పించాము. ఎన్నోసార్లు 5, 10, 20 కోట్ల రూపాయలు ఇచ్చి వాటిని నిలబెట్టలేక ఎన్.ఆర్.ఐ.లకు పంపించే దౌర్భాగ్యస్థితి ఎందుకు వచ్చామో ఒకసారి గుండె మీద చేయివేసుకొని మీరు ఆలోచించుకోండి. కష్టపడి పనిచేస్తేనే పరిశ్రమలు నిలబడతాయి. నూతన పారిశ్రామిక విధానం అంటున్నాము. పరిశ్రమలు ఉంటేనే ఉద్యోగాలు ఉంటాయి అనే ఆలోచన తోనే పనిచేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు బలహీనవర్గాల వారికి అదరణ పథకం ప్రవేశపెట్టారు. 100 కోట్ల రూపాయలతో మొదలై 120 కోట్ల రూపాయలకు పెంచింది అధరణ పథకం క్రింద బలహీన వర్గాల వారికి వేతివృత్తుల వారికి అనేక పనిముట్లు ఇవ్వడం జరుగుతోంది. దానికి నిధులు కూడ ఎప్పుడూ లేని విధంగా పెద్ద ఎత్తున పెంచడం జరుగుతోంది. నిర్వీర్యమైన మార్కెటు యార్డులను పరిపుష్టి చేసేదానికి రైతులకు శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి ఎరువులు పిత్తనాలు, పురుగు మందులు తక్కువ ధరకు ఇప్పించడం జరుగుతోంది. రైతులు అత్యాధునిక విధానాలు అవలంబించి వారు పండించిన పంటలకు సరైన ధర తీసుకొనే దానికి

అవకాశం లభిస్తోంది. రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి 1998-99లో 7 లక్షల 60 వేలకు పైగా గృహాలు నిర్మించాము. మొత్తం భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా జరుగుతావుంది. కాంగ్రెస్ చారి వాయంలో కట్టలేదని మేము అనడం లేదు. కాని మీరు 5 సంవత్సరాలలోనే దాదాపు 7 లక్షలకు కాని మేము 3 సంవత్సరాలలోనే 17 లక్షల 50 వేల ఇళ్ళు నిర్మాణానికి [illegible] కల్పించిందని చెప్పడం నా ఉద్దేశ్యం. 5 లక్షల మందికి నివేశన స్థలాలు [illegible] చెప్పాము ఇప్పటికే 4 లక్షల 25 వేల పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇంకా తవరణలో ముందుకు వెళతాము. శ్రీ పి.వి. నరసింహారావు ప్రధాన మంత్రి అయిన తరువాత కోటి మందికి ఉద్యోగాలు, 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు. ఈ పెద్ద మనుష్యులు 100 రోజుల్లో 100 శాతం ధరలను పెంచారు. ఒక్కరికి ఉద్యోగం కల్పించలేదు. ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం 7 వేల మంది డాక్టర్లను, పారా మెడికల్ సిబ్బందిని నియమించడం జరిగింది. 80 వేల మంది అధ్యాపకులకు, 25 వేల పైచిలుకు హెడ్ మాస్టర్లను నియామకం చేసిందని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధికి దర్పణం పడుతోంది. ఈ గోజు దియ్యానికి సంబంధించి నిత్య జీవన వస్తువులు జాతీయ పరిస్థితుల మీద ఆధారపడి వుంటుంది. రాష్ట్రంలో ధరలు తగ్గించడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మీకు మనవిచేస్తున్నాను. ఢిల్లీలో ఉప్పు 60/- రూపాయలు అమ్మితే కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నపుడు కూడా ఉల్లిపాయలు 60/- రూపాయలకు అమ్మారు. ఇక్కడ ధరలు తగ్గించడం కోసం ప్రభుత్వం అప్పటికప్పుడు రియాక్ట్ అయి ఎక్కడ నుంచో ఉల్లిపాయలు తెప్పించి బ్లాక్‌మార్కెట్ దుకాణాల ద్వారా అమ్మించారు. అదేవిధంగా మీర్చి కాని అపరాలు కాని తక్కువ ధరలకు అమ్మించిన విషయాన్ని మీకు మనవిచేస్తున్నాను. ఇవాళ రైతు బజార్ల ద్వారా కూరగాయల ధరలను కూడా అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మైనారిటీ సోదరులకు

3-00 సంబంధించి గతంలో 1990 నుండి 1994 వరకు గల మధ్యకాలంలో కేవలం మ.

రూ. 4 కోట్లు మాత్రమే వారు ఖర్చు పెట్టారు. మైనారిటీల కోసం ఏమో చేశాం, ఎంతో చేశామని చెప్పిన వారు ఏమి చేశారని అడుగుతున్నాను. అదే 1995 - 1998 మధ్య రూ. 53 కోట్లు మైనారిటీ సోదరులకు ఖర్చు చేయడం జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వెయ్యి మంది ఉర్దూ టీచర్లను నియమించడం జరిగింది. అదేవిధంగా వారికి కమ్యూనిటీ హాల్స్ కానీ, షాదీఖానాలు కాని 140 నిర్మాణాలకు పని ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాము. బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి 1994-95లో కాంగ్రెస్ వారు కేవలం రూ. 98 కోట్లు లోపల ఖర్చు పెడితే తెలుగుదేశం ఈ మూడు సంవత్సరాల్లోనే రూ. 287 కోట్లు ఖర్చు చేసిందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఎమెస్ వెల్ఫేర్‌కు సంబంధించి అనాడు వారి ప్రభుత్వంలో 5 సంవత్సరాల్లో రూ. 52.83 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే ఈనాడు మూడు సంవత్సరాల్లోనే రూ. 286.62 కోట్లు ప్రభుత్వ బడ్జెట్‌లో పెంచి మహిళాభ్యుదయానికి

కృషిచేస్తున్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను· విజన్–2020 గురించి ఒకసారి చదివారా అని అడుగుతున్నాను· ఆ డాక్యుమెంటును ఎంతమంది చదివారో, కాని సీనియర్ మేమిబర్లతో ఆకోవస చేయమని కోరుతున్నాను· ఇది సాధ్యమేనా, ఏదో ఉపాధ్యాయ, విద్యార్థి సంబంధమైనదా అనే మీరంటున్నారు· ఒకసారి దాని సిరేఖితమేమిటో, కాని ఆశయమేమిటో మన ప్లానింగ్ ఏమిటో చదవండి· రాబోయే 20 సంవత్సరాలకు ముందుగానే ప్లానింగ్ చేయకపోతే మనం ఏమీ చేయలేం· నిరుద్యోగాన్ని తీర్చడం, ప్రజల ఆకలిదప్పులను తీర్చడం, మన గ్రామీణ రవాణారంగాలను వేయడం, మంచినీటి సౌకర్యం కల్పించడం వీటన్నింటినీ దృష్టిలోపెట్టుకుని రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయడం కోసం మనకున్న వనరులను కాని, ఆదాయ నుండి వచ్చే వనరులను కానీ సమీకరించుకుని ఏ విధంగా అభివృద్ధి చేయగలం, ఏ రంగానికి ఏ విధంగా ఖర్చుపెట్టాలి, ఏ విధంగా చేస్తే అభివృద్ధి సెందుతుందనే విధానంతో మనం చేయగలుగుతాం· ఈ రోజు మనం తీసుకున్న నిర్ణయాల్ని కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్నది· పాలర్‌పాడ్ కోసం కేంద్రప్రభుత్వం ఈ రోజు బడ్జెట్ ప్రొవిజన్ చేసింది· అదేవిధంగా గ్రామ సభలకు కొంత మొత్తాన్ని కేటాయించడానికి ముందుకొచ్చింది· ఈ రోజు కేంద్రప్రభుత్వమే కాకుండా అనేక రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీసుకుని ముందుకు సాగుతున్నాయి· కాని ఇక్కడ స్థానిక నాయకులు, స్థానిక పార్టీలు విమర్శించడం సరియైనదికాదని మనవిచేస్తున్నాను· 11 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న విధానం అమలుజరుగుతున్నది· నిధులు ఎక్కడ నుండి వచ్చాయనేది కూడా క్లియర్‌గా చెప్పడం జరిగింది· వరల్డ్‌బ్యాంకులో ఎ-పి-3 క్రింద రూ·1990 కోట్లు, జపాన్ ఓ·ఇ·సి·ఎఫ్· క్రింద రూ· 500 కోట్లు, నాబార్డు క్రింద రూ· 500 కోట్లు, సత్వర సాగునీటి ప్రయోగసిద్ధి నుండి రూ· 547·46 కోట్లు, ఇరిగేషన్ బాండ్ల ద్వారా రూ· 370 కోట్లు స్పష్టంగా నిధులను సమీకరించడం జరుగుతుందని ప్రకటన చేయడం జరిగింది· ఆ నిధులను సక్రమంగా ఉపయోగించుకొని మనం అభివృద్ధిని సాధిస్తున్నాం· ఎలక్ట్రిసిటీకి సంబంధించి సప్లయ్ అండ్ డిమాండ్ ఈ రాష్ట్రంలో దాదాపుగా 1142 మెగావాట్లు మూడు సంవత్సరాల్లో మనం అదనంగా తెచ్చుకోగలిగాము· మన తరువాతనున్న మహారాష్ట్ర కేవలం 500 మిల్లర్ల మెగావాట్లు మాత్రమే మూడు సంవత్సరాల్లో ఉత్పత్తి సాధించగలిగితే మనం ఇంకా ఎక్కువ సాధించగలిగాం అయినప్పటికీ ఆ ఉత్పాదకశక్తి సరిపోవడం లేదు· మన రాష్ట్రంలో అవసరాలు పెరుగుతున్నాయి· ఇప్పటికే విలేజ్ ఎలక్ట్రిఫికేషన్ కాని, అగ్రికల్చర్ సెక్టార్ కానీ ఎక్కువ కనెక్షన్స్ మనం ఇచ్చాం· అయితే సప్లయ్ డిమాండ్ మధ్య తారతమ్యం ఎక్కువగా ఉన్నమాట యథార్థం· దానికోసం షార్ట్‌టెమ్ కాని, అదేవిధంగా పెద్దయెత్తున పవర్ ప్రాజెక్ట్స్ కోసం కృషిచేస్తున్నామని మీకందరికీ తెలుసు· సింహాద్రి పవర్ ప్రాజెక్టు, కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోని ఎన్-టి-పి-సి·, అదేవిధంగా హిందుజా ద్వారా విశాఖపట్నం పవర్ ప్రాజెక్టు· తూర్పుగోదావరి జిల్లాలో నిర్మాణమవుతున్న షార్ట్‌టెమ్ మూడు పవర్ స్టేషన్లు వీటన్నింటి ద్వారా రాబోయే కొద్ది నెలల్లోనే కనీసం రెండు వేల మెగావాట్ల విద్యుత్తును అదనంగా తెచ్చుకోగలిగితే మనకున్న డిమాండ్‌ను అప్పుడు తట్టుకోగలుగుతాం

అందరూ అడుగుతున్నారు. కిష్టారెడ్డిగారు కూడా అడిగారు. 50 వేల కనెక్షన్లేనా, కనీసం రెండు మూడు కనెక్షన్లు ఇవ్వండి అని అడుగుతున్నారు. కరెంట్ లేనిదే కనెక్షన్లు ఇచ్చి ఉపయోగమేమిటి? కరెంట్ వచ్చిన తరువాత వారికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడానికి అవకాశముంటుంది. ప్రభుత్వం కొంతవరకు కృషిచేస్తున్నది. అయితే మేకంభగికే తెలుసు, ట్రాన్స్‌ఫార్మేషన్ వచ్చాక కూడా పరిష్కారం రావటం లేదు. విజ్జేశ్వరం పవర్ ప్లాంటుకు సంబంధించి మనం ఎన్నిసార్లు ఫీల్డ్ మూడ్ చర్చించినా తిరిగాక పరిష్కారం ఇస్తే 280 మెగావాట్ల దాకా పవర్ ఉత్పత్తి అవుతుంది. అనాడు ఏ పవర్ ప్లాంటుకు క్లియరెన్స్ ఇవ్వలేదు. రాయలసీమలోని ముద్దనూర్ థర్మల్ ప్లాంటుకు అదేవిధంగా కృష్ణపట్నంలోని పవర్ ప్లాంటుకు గాని నిర్మించుకోగలిగాము. ఈరోజు విద్యుచ్ఛక్తి రంగంలోనున్న ఒడిదుడుకులను సరిదిద్దడం కోసం పవర్‌సేషన్ నిర్మాణం కాని, పెద్ద యిత్తున ట్రాన్స్‌ఫార్మర్లు వేయడం గాని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. చివరిగా నేను ఎత్తిచూపితే విమర్శలు చేస్తున్నారో వారికి చెప్పేదేమంటే ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి ఇస్తున్న కితాబులు గురించి రాయించుకుంటున్నారని చెబుతున్నారు. వరల్డ్ బ్యాంకు గానీ, విదేశీ రాయబారులు గానీ వారికి కెరాయి ఇస్తోనో, సేక బేపార్లలు ఇస్తేనో రాయడానికి సిద్ధంగా లేరని మీ దృష్టికి తీసుకు

ను. వారు ఈ రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని జరుగుతున్న అగతిని చూసి మాత్రమే నిధులు కేటాయిస్తున్నారన్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ ప్రభుత్వం పాదర్శకమైన ప్రభుత్వం. అనాడు ప్రధానమంత్రులు ఏ విధంగా చేశారో చెబుతూ. సూట్‌కేసులతో పోయారు. ఎరువుల కుంభకోణాలు కాని, సెక్యూరిటీల కుంభకోణాలు కానీ నేని ప్రధానమంత్రులు కోర్టుల మెట్లు తిరిగే దౌర్భాగ్యం కాంగ్రెస్ పార్టీ వారిలోనే ఉందని మనవిచేస్తున్నాను. ఆ విధానం ఇక్కడ లేదు. మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ప్రజలు తెలివిమీరారు. రాబోయే కాలంలో తిరిగి తెలుగుదేశానికే అధికారం అప్పజెప్పుతారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ఇంతకంటే ఎక్కువ మెజారిటీతో ఇక్కడికి వస్తాము. ఇప్పటికయినా మీ బాధ్యత మీరు నెరవేర్చండి. గతంలో కేంద్రంలో కూడా మీ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ సరియైన నిర్ణయాలు తీసుకురాలేకపోయారు. కాబట్టి ఇప్పటికయినా మేము అమలుచేసే మంచి పథకాలకు మద్దతు ఇవ్వవలసిందిగా కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ వై. కిష్టారెడ్డి:– అధ్యక్షా, గౌరవ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ విషయంలో ప్రభుత్వం ఎంతో సాధించిందని చెప్పారు. కాని తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలుపరచలేదు.

(అంతరాయం)

గత శాసనసభ ఎన్నికలలో నేను తెలుగుదేశంలోనే ఉన్నాను· మన పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత 18 గంటల కరెంటే సరఫరా ఇచ్చి రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పాము· ఒ·వై·టి·లు ఇస్తామని ఈ సభలో అనేకసార్లు హామీ కూడా ఇచ్చింది· కాని నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ ఒ·వై·టి·లు ఇవ్వలేదు· రైతాంగానికి ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చే పరిస్థితిలో లేము·

శ్రీ కె· అప్పలసూర్యనారాయణ:– అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను బలపరుస్తున్నాం· 1998–99 డిఫిసిట్ రూ· 19·44 కోట్లు, ప్రస్తుత బడ్జెట్‌లో రూ· 166·44 కోట్లు కలిపి డెఫిసిట్ మొత్తం రూ· 185·87 కోట్లుంది·

3·10 ము· ఈనాడు నూతన శకంలోనికి మనం అడుగిడుతున్న తరుణంలో కొన్ని నూతన చాలెంజెస్‌ను కూడా ఎదుర్కొనవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· డెఫిసిట్ బడ్జెటింగ్ సర్వసాధారణమైన విషయం· డెవలపింగ్ నేషన్స్‌లో డెఫిసిట్ బడ్జెటింగ్ అదేవిధంగా రెవెన్యూ రిసీట్స్ తక్కువగా ఉండడం అనే విషయాన్ని ఆర్థిక వేత్తలు బలపరిచిన సందర్భాలున్నాయి· అయితే ఒక సంతోషకరమైన విషయం ఏమంటే గ్యాస్ సేవ్డ్ డొమాస్టిక్ ఫ్రొడక్ట్‌ను అధ్యయనం చేస్తే అది రూ· 22409·6 కోట్లు, అంటే గత సంవత్సరం కంటే ఈ రోజు 10·85 శాతం అధికం, అదే సందర్భంలో పర్ కేపిటా ఇన్‌కం రూ· 2643/–(9·53 శాతం) ఉండడం చాలా సంతోషించవలసిన విషయం· పర్ కేపిటా ఇన్‌కం గాని జి·ఎస్·డి·పి·ను గాని అధ్యయనం చేయడంలో కొన్ని పేరియేషన్స్ ఉండడం సాధారణం· దీన్ని అధ్యయనం చేసేటప్పుడు, మన రాష్ట్రంలో ప్రైమ్ సెక్టార్‌లైన వ్యవసాయం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి· దీనిపై శ్రద్ధ తీసుకుంటే సెకండరీ సెక్టారులో, టెర్షరీ సెక్టారులో కూడా అభివృద్ధి సాధించగలమనే విషయం మనకు తెలుసు· మన ఆంధ్రరాష్ట్ర పర్ కేపిటా యిన్‌కం గాని, జి·ఎస్·డి·పి·గాని కొన్ని సంవత్సరాలకు పూర్వం చాలా తక్కువున్న సందర్భంలో ప్రభుత్వం నీటి వినియోగదారుల సంఘాలను పెట్టి, సుమారు 169 కోట్లను ఖర్చుచేసి అయిదు లక్షల ఎకరాల టెయిలెండ్ ల్యాండ్‌కు నీళ్లు యివ్వడం వల్ల, అదేవిధంగా అధిక వర్షాలు పడడం వల్ల జిఎస్‌డిపిను అభివృద్ధి చేసుకోవడం జరిగింది·

ఈనాడు ముఖ్యంగా ప్లాను బడ్జెట్‌ను చూసినట్లయితే ప్రయారిటీ యిరిగేషన్‌కు యివ్వడం జరిగింది· అగ్రికల్చర్‌కోసం బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యతను నిర్దేశించిన విషయం ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను· నీటి వినియోగదారుల సంఘాల వల్ల చాలా ప్రయోజనాలు పొందడం వల్ల ఈ సంవత్సరం రూ· 200 కోట్లను వాటికి యివ్వడం జరిగింది· గవర్నమెంట్ ప్లాన్డ్ టు యింకర్ రూ· 3306 కోట్లు, ఈ మొత్తాన్ని ఆగస్టులోగా ఖర్చు పెట్టి యిరిగేషన్ సెక్టారును అభివృద్ధి చేయాలనే దృడనిశ్చయంతో అనేక విధాలుగా ప్రయత్నం చేయడం, ఎనిమిది మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి

వేసుకోవడం కూడా జరిగింది· అగ్రికల్చర్ ఇన్‌కం పెంచాలనే అభిప్రాయంతో న్యూ యిరిగేషన్ క్రింద 11·80 ఎకరాల తియితెండ్ బ్యాండ్‌కు నీరు యివ్వాలని, ఈ స్కీమ్ సెక్కారును అభివృద్ధి చేసుకుంటే తప్ప సెకండరీ, టెర్షరీ సెక్టారును అభివృద్ధి చెందవనే విషయాన్ని ఈ ఆర్థికమంత్రిగారు చెప్పడం చాలా సంతోషకరమైన విషయం·

ముఖ్యంగా స్కాల్ సేవింగ్స్ విషయంలో నూటికి నూరు శాతం ఫార్మెట్ అచీయిన్ చేయడం జరిగింది· ఈ విషయాన్ని చూసినప్పుడు నాకు ఒక విషయం గుర్తొస్తోంది. కోబుల్ బహుమతిని పొందిన తర్వాత అమర్త్యసేన్‌గారు యూరోభారతదేశం యొక్క దృష్టిని ఆకర్షించడం జరిగింది· తెలుగుదేశం యొక్క విధానాలను అధ్యయనం చేసే సమయంలో, సేన్‌గారు చెప్పిన విధానాలు, ఈ ప్రభుత్వం యొక్క విధానాలు ఒకేవిధంగా ఉండడంవల్ల తెలుగుదేశం శాసనసభనభ్యుడిగా వారు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను· ఆర్థికాభివృద్ధి సామాజికాభివృద్ధితో మిశ్రితమై ఉంటుందని, ఆర్థికాభివృద్ధితో పాటు సామాజికాభివృద్ధి కూడా చేసుకోవాలని సేన్‌గారు చెప్పడం జరిగింది· విద్య, ఆరోగ్యం వంటి మొదలైన విషయాలపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని ఆనాడు అమర్త్యసేన్‌గారు చెప్పారు, వీటికి సంబంధించి మనం అధిక ప్రాధాన్యం యివ్వడం జరిగింది· విద్య కోసం రూ· 2049 కోట్లు యిస్తి, 21965 స్కూలు బిల్డింగులను కడుతున్నాం, ప్రైమరీకి 249 కోట్లు ఖర్చు చేయాలని, అదేవిధంగా ఆరోగ్యానికి సంబంధించి రూ· 21322 కోట్లను ఖర్చు చేసి అనేక హాస్పిటల్స్‌ను కట్టాలని, అదేవిధంగా మెడిసిన్స్‌ను కూడా యివ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు పోతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము·

వంటి విషయాలకి సంబంధించి నాలుగు లక్షల యిళ్లను కట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదే· విద్య గురించి అధ్యయనం చేసినపుడు సదరన్ స్టేట్స్‌లో మన రాష్ట్రి అలాకు 44 శాతం లీటరసీ ఉంది, కేరళలో 89·81, తమిళనాడులో 62·66 శాతం, కర్ణాటక రాష్ట్రంలో 56·4 శాతం ఉంది, ఆల్ ఇండియా స్థాయిలో 52·21 శాతం లీటరసీ ఉంది· విద్యావకాశాలను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ విధమైన చర్యలు తీసుకోవడం చాలా సంతోషకరమని నేను ఈ సందర్భంగా తెలియ చేసుకుంటున్నాను·

ముఖ్యంగా చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చే నాటికి రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో మనం అధ్యయనం చేస్తున్నాం, ఆవేళ సాలరీస్ పే చేయడానికి కూడా వీలులేని పరిస్థితి ఉంది· అలువంటి పరిస్థితిలో కొంత టాక్స్ పెంచడానికి, యింటర్నల్‌గా రిసోర్సెస్‌ను మోబిలైజ్ చేయడానికి ప్రభుత్వం ఏ ప్రయత్నం చేసినా, టాక్స్ చేయకూడదు యింటర్నల్‌గా రిసోర్సెస్‌ను మోబిలైజ్ చేయకూడదని ఈ అపోజిషన్ వాళ్ళు ప్రతిబంధకంగా వచ్చిన విషయం మనకందరికీ తెలుసునని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

జాతీయ ప్రభుత్వాలు సర్‌చార్జ్ పెట్టడం జరిగింది రాష్ట్రాలకు రావలసిన యింకం టాక్స్ సర్‌చార్జ్, కార్పొరేట్ టాడీసీలో సర్‌చార్జ్, యిందులో రాష్ట్రాలకు ఎకోర్షనీ యివ్వకుండా ఉండడానికి జాతీయ ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి. ఈనాడు ప్రొవేటు యిన్వెస్ట్‌మెంటు తీసుకోవాలి, అలాగే ఎక్సటర్నల్ ఎయిడ్ తీసుకోవలసిన గురుతరమైన బాధ్యత ఉంది. మౌళిక సదుపాయాల కోసం ప్రపంచబ్యాంకు నుంచి ముఖ్యమంత్రిగారు డబ్బులు తెస్తే, చాలామంది మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఇప్పుడు వరల్డ్‌బ్యాంకుకుచెందిన వివాదాస్పదానికి వెళతాను. ఇరిగేషన్‌కు రూ. 568 కోట్లు, ఎందుకంటే ప్రైమరీ సెక్టారును అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో యివి అభివృద్ధి అయితే జి.ఎస్.డి.పి. పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ విధంగా తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ఎడ్యుకేషన్ కోసం రూ. 549.6 కోట్లు ఎందుకంటే ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు రూ. 298 కోట్లు, ప్రైమరీ హెల్త్‌కు రూ. 333.60 కోట్లు తీసుకోవడం జరిగింది. తప్పని పరిస్థితుల్లో ఇంటర్నల్‌గా లోన్‌ను మొబిలైజ్ చేయమన్నారు. జాతీయ ప్రభుత్వం యొక్క సహాయం అనుకున్నంత స్థాయిలో రాకపోయినప్పటికీ, తప్పని పరిస్థితుల్లో ఈ కార్యక్రమాలను తీసుకొన్నప్పటికీ, యిక్కడ సంతోషకరమైన విషయం ఏమంటే, ఇదంతా 70 శాతం గ్రాంటు కాకుండా 30 శాతం గ్రాంటని యిందాక డిస్కషన్‌లో వచ్చింది. కాని అది కాదు, పౌష్టికాహారం కోసం, విద్య కోసం, ఒకేక రకాలైన వెల్ఫేర్ మెజర్స్ కోసం 59 శాతం గ్రాంటు ఈ రోజు యివ్వడం జరిగింది. యిందులో కేవలం 41 శాతం కడితే చాలు, ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు వికటం సృష్టించారు. ఎకనామిక్ రీస్ట్రక్చర్ ప్రాజెక్టు కోసం ఈ డబ్బులను తీసుకురావడం జరిగింది. గతంలో అంటే 90–91 లో మన అప్పులు రూ. 6125 కోట్లు, కాంగ్రెస్‌పార్టీ ప్రతిపాలన చేసే సమయంలో 95–96లో రూ. 13564 కోట్లు అంటే డబుల్ అయింది. ఈవేళ ఉన్నటువంటి పరిస్థితిని చూస్తే కూడా డబుల్ అయ్యే పొజిషన్ వుంది తప్పిస్తే అప్పులు అన్నవి సర్వసాధారణమని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఈ రోజు గ్లోబలైజేషన్ గురించి ఆలోచించినపుడు, విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాలను అభివృద్ధి చేసుకోవాలంటే గ్లోబలైజేషన్‌లో ఫెయిర్ చేయవచ్చని అమర్త్యసేన్‌గారు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తీసుకున్నటువంటి చర్యలన్నీ ముందివే, తప్పకుండా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం పూర్–పూర్, పూర్ పీపుల్ కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తోందని, సబ్సిడీ బియ్యం కోసం రూ. 1062 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ప్రక్కన ఉన్నటువంటి ఒరిస్సా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పాలన చేస్తోంది, అక్కడ సబ్సిడీ బియ్యం లేదు. మనం యిక్కడ నాలుగు లక్షల యిళ్లను కడుతున్నాం రూ. 995 కోట్లు ఖర్చు చేసి, అదేవిధంగా పాఠశాలల

భవనాల కోసం రూ. 249 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రైమరీ ఎడ్యుకేషన్ కోసం 70 శాతం ఖర్చు చేయడం జరుగుతోంది. 'ఆదరణ' పథకం కోసం రూ. 120 కోట్లు ఖర్చు పెడుతున్నాం. అదేవిధంగా అయిదు లక్షల యిళ్లస్థలాలు యివ్వడం జరుగుతోంది. రూరల్ ఆర్బన్ ఏరియాల్లో 'లో కాస్ట్ సానిటేషన్' క్రింద ఎవర్నైనా శరే సెప్టిక్ లెట్రిన్లను కట్టుకుంటామంటే డబ్బులు యిస్తామని ప్రభుత్వం ముందుకు వస్తోంది.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

3-20 మ. సోషల్ సర్వీస్ సెక్టారీకు సంబంధించి మనం 30.2 శాతం ఖర్చు పెడుతున్నాం. వాటర్‌షెడ్ కోసం అనేక డబ్బులు ఖర్చు పెడుతున్నాం. కాబట్టి ఈ ప్రభుత్వం "పో-పూర్" అని చెప్పి నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పేదప్రజానీకం కోసం శ్రీ అమర్త్యసేన్‌గారు చెప్పిన ఎకనామిక్ ప్రిన్సిపుల్‌ను కూడా మనం దృష్టిలో పెట్టుకుని విద్య, వైద్య, అదేవిధంగా పేదప్రజల జీవన విధానం మెరుగుపరచడం కోసం ఈ ప్రభుత్వం కమిటెడ్‌గా విశాల దృష్టితో కార్యక్రమాలను చేపట్టడం చాల ఆనందంగా ఉందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఏ మంచి పని చేసినా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా "పో-రిచ్" అనేది మీ సినాదంగా మారింది. పో-రిచ్ కాదు. Our Government is not pro-rich అని ప్రతీ ఒకరూ అర్థం చేసుకోవలసిన అవసరముంది. It is to make them rich. అది పో-రిచ్ కాదు పీపుల్‌ను రిచ్ పీపుల్‌గా చేయడమనేది మా ముఖ్యమంత్రిగారి ఆదర్శమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఫారిన్ కంట్రీస్‌లో చాలమంది మన కంప్యూటర్ ఇంజనీర్లు వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకుని డబ్బు సంపాదించుకునే అవకాశాల్ని అర్థం చేసుకోవలసిన అవసరముంది. అమెరికాలో ఉన్న ఇంజనీర్లలో మన ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లినవారే అత్యధికంగా ఉన్నారు. హ్యూమెన్ అంటే పో-రిచ్ అనే అర్థాన్నివ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలున్నాయి. కాని మన రాష్ట్రంలో లేవు. త్రిబుల్ ఐ.టి.లు మన రాష్ట్రంలో లేవు. మద్రాస్, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, కాన్పూర్‌లలోనూ, ఇంకా అనేక రాష్ట్రాలలోనూ ఉన్నాయి కాని మనకు ఒక్క ప్రెస్టీజియస్ ఇన్‌స్టిట్యూషన్ లేని సందర్భంగా త్రిబుల్ ఐ.టి. కోసం మన ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేసి తేసుకువస్తే ఇది కేవలం పో-రిచ్ అనే అభిప్రాయం కలుగజేస్తున్నారు. అయినా పో-రిచ్ కాదు. It is to make them rich. అసి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను ఎట్‌లీస్ట్ ఒక వక్కని ఇన్‌స్టిట్యూట్‌ను మనం తెచ్చుకోవడం జరిగింది. మీరు కూడా పి.యు.సి. ఛైర్మన్‌గా మనమందరం హ్యూమెన్ సిటీకి వెళ్లాం ఆ రోజు. హ్యూమెన్ సిటీకి ఇచ్చిన జాగా 180 ఎకరాలు అయితే కేవలం 6 ఎకరాలు యూజ్ చేసి మిగతా జాగాను ఏ విధంగా యూజ్ చేస్తున్నారో అర్థం చేసుకోవాలి. 6 ఎకరాలలోనే అనేక రకాలైన ఇన్‌స్టిట్యూషన్స్. త్రిబుల్ ఐటీలు పెట్టారు. ఇంకా స్థలం ఉంది. దానిని ఇంకా యూజ్

చేస్తారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ రోజు లేనివోని అపోహలు కల్పిస్తూ మాట్లాడితే సి.ఎం.గారు బడిసిపోతారు. ఆయన అభివృద్ధి చేయరు అన్న ఒకేఒక్క ట్రెండ్ కోసం తప్పిస్తే ఈ ల్యాండ్‌ను ఇచ్చేదానిలో ఏమిటీ తప్పు అని అడుగుతున్నాను. వారు మాత్రం వారికన్నా ఎక్కువ డబ్బు చెల్లించడం జరుగుతున్నది. 11 శాతం ఈక్విటీ కూడా ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఎట్టుకె ప్రాజెక్టు వల్ల అమెరికాకు అనేకమంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కావాలి. ఇటీవలనే 11 యూరోపియన్ కంట్రీస్ కలిసికట్టుగా యూరో అనే డాలర్‌ను పుట్టుకొచ్చామనే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కష్టమైన చర్య. డిమాండ్ 0.25 నుండి 0.3113కి అంటే ఫ్లెవ్ ట్రిమ్స్ పెరుగుతుంది. అందుకోసం కంప్యూటర్ ఇంజనీర్లు కావాలి. ఆంధ్రరాష్ట్రంలో ఈ కంప్యూటరైజేషన్ చేస్తే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ఈ రోజు 50 వేల మంది ఇంజనీర్లు కాగలిగితే రేపు ఇంకా పెరిగి దాదాపు 2.50 లక్షల మంది కంప్యూటర్ ఇంజనీర్లు కాగలరు. యూరో వల్ల మళ్లీ కంప్యూటర్ ఇంజనీర్స్‌కు ఎంతమేరకు ఆపర్చునిటీస్ వస్తాయో మనం శోధయినం చేయవలసిన అవసరముంది. ఒక నక్కస్ అవగాహనతో ఈ ఛేంజెస్ తీసుకొని, ఈ ఛేంజెస్ వల్ల వచ్చే లాభాన్ని పంచాలనే ఉద్దేశంలో ఈ గ్లోబల్‌లో మనం స్థానం పొందాలనే ఉద్దేశంతో సి.ఎం.గారు ఎంతో అభ్యుదయం చెంది టీజినెస్ ఫ్రెండ్లీ మంచి కార్యక్రమాలు తీసుకువస్తే దానిమీద అవాకులు, చెవాకులు చెప్పే స్థితిలో ఉన్నారంటే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఏమయినా ప్రయత్నం చేస్తున్నారా అని అడుగుతున్నాను. గతంలో ఐ.ఐ.టీ. కోసం స్థలం కావాలంటే హైదరాబాదులో ఇవ్వకపోవడం వల్ల ఐ.ఐ.టీ. కాన్పూర్‌కు వెళ్లిపోవడం జరిగింది. గతంలో ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల ఐ.ఐ.టీ. మన రాష్ట్రంలో రాలేదు. దానికి స్పందించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ప్రీసెజియస్ ఇనీషియేటివ్స్ కోసం ఎంతో ప్రయత్నం చేసి సాధించిన సందర్భంలో ఆయన అభివృద్ధి చేస్తుంటే ఏదో ఒక అలిగేషన్ చేస్తే సి.ఎం.గారు బడిసిపోతారనుకుంటున్నారు కాని సి.ఎం.గారెది బడిసే తత్వం కాదు. తాయన మనస్తత్వం ఇప్పటికే చాలావరకు అర్థం అయివుంటుందని భావిస్తున్నాను. ఈరోజు ఫ్యూచర్ ఛేంజెస్ కోసం ఎన్నో మార్పులు తెచ్చుకోవలసిన అవసరముంది. మొన్న మమ్మల్ని షాంగ్హై పంపించారు. ఎందుకంటే మీ మైండ్స్ మార్చుకొమ్మని చెప్పి. నేను కూడా చెన్నైకు వెళ్లాను. అక్కడ ఒక బుక్ కొన్నాను. By the end of 1990 Sanghai has signed 18089 contracts with the Overseas Funded Projects for a total investment of $9.62 Billion U.S. Dollars, of which 27.176 Billion U.S. Dollars were already utilised during the period of 1991-96.అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. చెన్నైలో కూడా ఈ రిఫార్మ్స్ వచ్చిన తరువాత విపరీతంగా ఇన్‌వెస్ట్‌మెంట్స్ తేనుకు వచ్చారు. అదే సందర్భంలో మాడర్నైజేషన్ తేసుకువచ్చారు. అగ్రికల్చర్‌లోనూ ఇంకా అనేక రంగాలలో మాడర్నైజేషన్ అపారెటస్ పినియోగించారు. ఈ రోజు ఫ్యాక్టైయిన్స్ యూజ్ చేస్తే వినర్శించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా మనమూ

మాడర్నైజ్ చేసి మన స్థానాన్ని కాపాడుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఫ్లైఓవర్స్ మొన్న చెన్నైలో చూశాను. అక్కడ ఫ్లైఓవర్స్ మొత్తరలడి ఉన్నాయి. హైదరాబాదులో పెస్సాలంటే అంత పెద్దవి కావు. రోడ్స్ వేసినా, ఫ్లైఓవర్స్ వేసినా ట్రాఫిక్ అనే సమస్యం రాకుండా చూస్తున్నారు. కామన్ మ్యాన్ రోడ్డుపై తిరగడా? ఫ్లైఓవర్లను ఉపయోగించడా? కామన్‌మ్యాన్ అగ్రికల్చర్‌లో తన భాగాన్ని తీసుకోడా? ఇవన్నీ అర్థం చేసుకోవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ప్రపంచం ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నదో ఆ విధంగా మనం కూడా సంపాదించుకోవడానికి మనం ఈ రోజు ఛేంజెస్‌ను అధ్యయనం చేసి మనం కూడా ఒక పినూత్నమైన పద్ధతిలో ముందుకు వెళ్ళవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఇండస్ట్రియలైజేషన్ గురించి మీకు తెలుసు. ఇండస్ట్రియలైజేషన్ కోసం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్స్ కోసం మనం కృషి చేస్తున్నాం. గతంలో 22వ స్థానంలో ఉన్న ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఈ రోజు 5వ స్థానానికి చేరిందంటే అది ముఖ్యమంత్రిగారి ప్రతిభ అని చెప్పకతప్పదు. రెండవ స్థానానికి చేరుకున్నామని ఇప్పుడే మన పరిశ్రమల శాఖ మంత్రిగారు చెబుతున్నారు. రేపు ఒకవేళ స్థానానికి కూడా చేరుకుంటాము. అదీ మన కమిట్‌మెంట్. మన ముఖ్యమంత్రిగారు కష్టపడుతున్నారు. ఎవరు 15 శాతం ఆత్మవిశ్వాసంతో పనిచేస్తున్నప్పుడు అటువంటి రిజల్ట్స్ వస్తాయి. ఆత్మవిశ్వాసంతో పని చేయడం మన విధానం కాబట్టి ఆ విధానంతో మనం ముందుకు సాగవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఈ రోజు సేల్స్‌ట్యాక్స్‌లో ఎగ్జెంప్షన్ ఇచ్చాము. పవర్ రిబేట్ ఇచ్చాము. ఎస్.సి., ఎస్.టి.లకు సబ్సిడీలిచ్చి వారిని ముందుకు తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఎంప్లాయీమెంట్ అపర్చునిటీస్ కలిగించాలనుకున్నపుడు ఇండస్ట్రియల్‌గా మనం ముందుకు వెళ్ళాలి. దానికోసం ప్రభుత్వం వక్కవి స్పెషలిటీతో ప్రయత్నాలు చేస్తున్నది. బీటెక్ సీట్లను మన ఆంధ్రరాష్ట్రంలో పెంచుకోవడం కోసం ప్రయత్నం జరుగుతున్నది. ఈ విధంగా రాష్ట్రాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రిగారు కష్టపడుతున్నారు. మన గవర్నర్‌గారు ప్రసంగించేటప్పుడు చెప్పారు. 31.71 కోట్ల స్కూల్స్‌కే, మిడిల్ స్కూల్ యూనిట్స్ ఉన్నాయని, దానిలో 2.35 కోట్లు మూతపడ్డాయని, మూతపడడానికి కారణం మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేకపోవడమే. మనం మార్కెటింగ్ ఫెసిలిటీస్‌ను అభివృద్ధి చేసుకోవాలి. ఇంకా దానికోసం ట్రైనింగ్ కెపాసిటీ కావాలి. లేదిస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. ఈ సందర్భంగా గవర్నర్‌గారు ఒక మాట అన్నారు- లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. 3.30 మ. స్కూల్ ఇండస్ట్రీస్ వారు లేటెస్ట్ టెక్నాలజీని కంప్యూటరైజేషన్ అవగాహన చేసుకుని, ఉపయోగించుకోవాలని, అప్పుడు తప్పకుండా అభివృద్ధి సాధించవగలము. బ్యాంకులలో లిబరలైజేషన్ వుండాలి. లోనింగు పాలిసీలో వర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటుంది. గవర్నరుగారు కూడా తెలియజేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. దివ్యభూమి గురించి శ్రీ ఇందారెడ్డిగారన్నారు. Corruption is universal

phenomenon ఒకరకంగా ఖర్చు చేసినా 14 పైసలు వస్తుందనే చెప్తున్నాను· యుటిలైజేషన్ ఆఫ్ ఫండ్సు సక్రమంగా చేయలేమని రియల్‌టైమ్‌కి వ్యాఖ్యాతలో జన్మభూమి కార్యక్రమాన్ని పెట్టడం జరిగిందని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఇంతకుముందు కూడా పంచాయతీరాజ్ పనులలో 1/3 ఫండ్సు, 2/3 ఫండ్సు ప్రజలు కంట్రిబ్యూషన్, శ్రమను పెడుతున్నది అన్నారు· కాని 1/2 కూడా పెట్టడం లేదు, పూర్తిగా పబ్లిసిటీ పనులు జరగడం లేదని విమర్శించడం జరిగింది· వ్యాకాశం పంతులుగారు అవాడు జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యంగా, ప్రజల తాలూక కంట్రిబ్యూషన్ అనే విధానంలో పర్యవలు కోసుకున్నారని, అధ్యయనం చేశారు· గాంధీగారు యీ విధానం మీద సరైన శ్రద్ధచూపి, ఒలపరచిన విధానం· అయితే, ఈ కార్యక్రమంలో ఎక్కడ అయినా తప్పులు వుంటే సవరించుకోవలసిన అవసరం వుంది ఆ విషయం చంద్రబాబునాయుడుగారు చెప్పారు· జన్మభూమిలో తప్పులు జరిగితే డిఫినెట్‌గా ఏక్షన్ తీసుకుంటాను, పరిదిద్దుకొనని తెలియ చేశారు· జన్మభూమి కార్యక్రమాన్ని సర్పంచ్, ప్రెసిడెంటు వున్నారు; అటువంటి పరిస్థితుల్లో కాంగ్రెసు సర్పంచ్ కూడా ఎలాంటి కంప్లయింటు ఇవ్వలేదు· అనేక సర్పంచులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్నారు· మా శ్రీకాకుళం జిల్లాలో జన్మభూమి కార్యక్రమాలలో కాంగ్రెసు సర్పంచ్‌కు ప్లేస్ ఇవ్వండని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను· అందుకోసం కొంది లెటర్లో జన్మభూమి కావాలంటున్నారు· ఈ విషయంలో ప్రోరుధ్యం చూపించవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను· This Government is transparent Government అని మనవిచేస్తున్నాను· పేపర్స్ కంట్రిబ్యూషన్ లేదు కాని ప్రభుత్వం చేయవచ్చునని నేను తెలియచేసుకుంటున్నాను· గ్రామసభలో అనేక కార్యక్రమాలు ప్రపోజ్ చేయవచ్చు: ఇవాళ ఎడ్యుకేషన్స్ ఇండికేటర్స్· కేరళ గ్రామాల్లో మాస్టర్ ఆక్కడ ఫామిలీ ప్లానింగు ఆపరేషన్స్ విజయవంతంగా జరిగాయి· తమిళనాడులో తక్కువ జరిగాయి· ఆంధ్రప్రదేశ్‌లో విద్యా అవకాశాలు పెరుగు అవుతున్నాయి· తరువాత జన్మభూమి కార్యక్రమంలో ఎన్‌రోల్‌మెంటు చేసి దాని వల్ల ఎక్కువ చేస్తున్నాము అంటే జన్మభూమి కార్యక్రమంలో ఫ్యామిలీ వెల్‌ఫేర్ వ్యాపకు అందించాలని ప్రయత్నం చేస్తున్నారు· ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ గురించి పొందుపరుచుతున్నది· ట్రాయిల్ ఎక్కాలంటే, కొకెట్ లేకుండా ఎంతో కష్టపడడం జరిగేది· ఈ రోజు రిజర్వేషన్ వుంటే, కంఫర్మబుల్‌గా ఇర్మి చేస్తున్నాము· కన్‌ఫ్యూజన్ వుండడం లేదు· ఎలక్ట్రానిక్ మీడియాలో పేపర్‌కు పనికి వచ్చే విధంగా వుంటుందని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను· కంప్యూటర్ ద్వారా ప్రతి విషయం ముందుగానే తెలియపరవడం జరుగుతోంది· అందుకు యీ కార్యక్రమం పేపట్టడం జరిగింది· ఎలక్ట్రికల్ రోల్స్ తయారు చేస్తున్నాము· ఈ రాష్ట్రంలో సంవత్సరానికి 10 పర్సెంటు ఉత్పత్తిని పెంచుకోవాలి – అదే సందర్భంలో మూడు ఇవాళ రోజున రాష్ట్రంలో మెగావాట్సును విపరీతంగా పెంచుకొన్నాము· అప్పటికి కూడా చాలడం లేదు· అటువంటి పరిస్థితుల్లో స్మగ్లర్‌గా మారులు తీసుకొచ్చే ఎలక్ట్రిసిటీ బోర్డును ఎలా రక్షించుకోవాలనే ప్రయత్నం చేయడం జరుగుతోంది· అనేక రాష్ట్రాలలో ఒరిస్సా,

పెన్షన్ రిఫార్మ్స్ ఎన్నో రాష్ట్రాలలో కూడా వారు రిఫార్మ్స్ చేసుకుంటున్నారు. తప్పు అని చెప్పడం సర్వసాధారణం కాదన్నీ యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. కేవలం ఏడు లక్షలమందికి యూనిట్ స్కీమ్ అదనంగా పెరిగింది. బీదవారికి పెరగలేదు. ఇండస్ట్రియల్ వారికి, పెద్దవారికి ఎక్కువ డబ్బులు వసూలు చేసి, తక్కువ డబ్బులకు ఎగ్రికల్చరు పంపుసెట్లకు, తెస్తానన్న వారికి ఫ్రీ చేశామన్న సి.ఎం.గారు ఇవాళ చర్య తీసుకోవడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. జూన్ 2020 గురించి మాట్లాడారు. ఎందుకు బలపరచని అడుగుతున్నాను. ఇవాళ బ్యాంకింగును అభివృద్ధి చేసుకోవాలి. ఇవాళ, పశుగణాభివృద్ధి చేసుకోవాలి. పెట్రిసెరీ డాక్టర్లను 3 వేలకు పెంచాము. డిమాండు మిగిలి వున్నది. మనకు సముద్రం విపరీతంగా వున్నది. సముద్రం తాలూక అనేక రకాలైన మెరైన్ ఆపరేషన్స్ కూడా చేసుకోవాల్సిన అవసరముంది. ఇవాళ ఎగ్రికల్చరు ఇన్‌కమ్‌ను కూడా పెంచుకోవలసిన అవసరం వున్నది ఏదైనా కష్టపడి ఆలోచన చేస్తే డెఫినైట్‌గా సక్సెస్ అవుతాము. ఫ్యాబెక్‌సిటీ గురించి కామెంట్ చేశారు. విత్ ఈ నో థింగ్ మనం ఏమీ పని వున్నా పూర్తి చేసుకోంటాము. ఏది అయినా సరె కష్టపడి పని చేస్తే రియాలిటీ కింద మార్చుకునే సదుపాయం – ఉద్దేశ్యం ముఖ్యమంత్రిగారికి వున్నది. 2020 విజన్ డిస్కషన్‌కు పిలవడం జరిగింది. ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పారు. డిబేట్ పెట్టాము. అందరి అభిప్రాయాలు తీసుకొంటాము. 2020 విజన్ డాక్యుమెంటును ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఫైనాన్స్ మినిస్టరుగారు సింగపూర్‌లో చెప్పారు. అందరూ ఆలోచించవచ్చు. అభిప్రాయాలు చెప్పవచ్చు ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో, ఆంధ్రరాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ చేయవచ్చని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఆ విషయంలో ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. మనకు కోస్తాలో ప్రాంతం 974 కి.మీ. వున్నది. ఎవరికీ యింత కోస్తా ఏరియా లేదు. సింగపూర్ చాలా చిన్నది. ఎంతో అభివృద్ధి చెందింది. సింగపూర్ అంత అభివృద్ధి చెందాలని, మనం ఎందుకు అభివృద్ధి చెందమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎగ్రోబేస్డ్ ఎకానమి – అగ్రిఫిషియల్ ఎకానమీ కాదు. ఎగ్రో బేస్డ్‌కు సర్వీసు డెవలప్‌మెంటు చేసుకుని, ఇండస్ట్రిని డెవలప్‌మెంట్ చేయాలి. దేర్ ఈజ్ లాట్ ఆఫ్ మార్కెటింగు అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మల్టినేషనల్స్ ఎక్కడ చూసినా, ప్యాకెట్లు పెట్టడానికి వస్తున్నారు. రాష్ట్ర మార్కెటింగు రంగంలో అనేక రంగాలలలో కూడా వారు వస్తున్నారంటే, వారికి కూడా లాభం వున్నది. మార్కెట్ వున్నది కాబట్టి రావడం జరిగింది. ఆ మార్కెటింగును మనం ఉపయోగించుకోవలసిన అవసరం వుంది. వరల్డ్ బ్యాంకు కండిషన్స్ పెట్టలేదని చెపుతున్నారు. యెయ్యి కోట్లు పెన్షలుకు ఇన్నులు బియ్యం యిస్తామని తెలుపడం జరిగింది. రివోకల్‌గా కండిషన్స్ ఒప్పుకుంటే, సంక్షేమ పథకాలు పెడితే మేము ఒప్పుకుంటామన్నాము. రెండు లక్షల పెన్షన్ జన్మభూమి కార్యక్రమంలో యివ్వడం జరిగిందని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను.

3.40 | ఖచ్చితంగా ఆత్మవిశ్వాసంతో, హార్డ్ వర్క్‌తో ఆంధ్రప్రదేశ్‌ని అన్ని విధాలా
మ. | అభివృద్ధి చేసే అవకాశం ఉంది. చైనా కానీ ఏ ఇతర దేశం అయినా ఈ పాలసీని

అడాప్ట్ చేస్తే, సక్రమమైన పాలసీ అని ఆంధ్రప్రదేశ్‌లో ఈ పాలసీని అధ్యయనం చేస్తే, తప్పు అని చెప్పడం సరైనది కాదు. డెఫినిట్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి అధ్వర్యంలో, ఆర్థిక మంత్రిగారి అధ్వర్యంలో ఈ రాష్ట్రము స్వర్ణాంధ్రప్రదేశ్ అయి, ఫ్యూచర్ ఫ్రెంట్‌ను తట్టుకుని, పొప్యులారిటీని సంపాదించి, రాష్ట్రానికి గౌరవం సంపాదించి పెడుతుందని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

Sri Basheeruddin Babukhan (Bodhan):- Speaker Sir, the House is discussing the presentation of the State Budget. Before I go into the integrity of the provisions or the lack of it, I would like to dwell on the present scenario in the country, vis-a-vis the recent events which have indeed cast a very long shadow, on this great country among the comity of nations.

Sir, today we, as a nation, have indeed touched the rock bottom in the field of social sciences management. Many heinous crimes have been perpetrated in some parts of the country. The instances in Orissa, Madhya Pradesh, Karnataka and in Bihar are indeed reprehensible and have been condemned by all right thinking people. It is not surprising that the concept of nation and the concept of nationhood is now apparently crumbling. The nation does not mean the geography or the boundaries of India, but the people of India. What diretion should be given to this nation was given by the ideologue of RSS as early as in 1917 and thereafter, in 1936 by two of the very prominent Ideologues. Sir, Guru Golwalkar in the year 1936 in his book titled "We are on the nationhood to find" had talked about the nationhood. He had propounded a theory which was later on known to be two nation theory. I may be permitted to read. He says, "the non-Hindu people in Hindustan must adopt the Hindu culture and languages, must learn to respect and hold in reverence the Hindu religion, must entertain no idea but that of glorification of the Hindu race and culture, must cultivate the positive attitude of picty and devotion. They must cease to be foreigners or may

stay in the country wholly subordinate to the Hindu nation claiming nothing, deserving no privileges, far less any preferential treatment not even citizens rights. That has been the philosophy of RSS of which the BJP is a front political organisation. Sir, it was Zinna who raised later and gave effect to the two nation theory and created Pakistan. Sawarkar after 1917 propounded another concept that is, Hindusim alone is nationalism. Gone are the days of spirit of love and devotion to the nation.

Mr. Deputy Speaker:- Please come to the subject.

Sri Basheeruddin Babukhan:- Sir, this is the background Today, RSS is indeed in the front seat driving the Government Muslims have suffered untold miseries at their hands for the last 50 years. When I resigned as a Minister, I made a statement in this House. I explained how we have suffered and how the Christians are going to suffer because some instances were taking place. We have seen how the nuns, the Missionaries and Churches are being trampled upon. They have recently suffered at the hands of such forces. Sir, fascism, in all its outward manifestation is in full flow. I hope and pray that we would pullback from the bring of this peril. The sooner, the better.

Now coming to the matters at home, regarding Budget, very wide and strong criticism has come from the Opposition Parties. They said that our Government has been borrowing money left, right and centre for its development effort, that never before anybody has done so and that we are running into a debt track. A little bit of perspective is needed. Every State borrows and the Central Government borrows even much more. From the Economic Survey recently published, it is clear that India's external debt stands at 95.2 billion dollars by September, 1998. So that was Rs. 400 lakh crore.

Sir, within 18 months, from March 1997, the debt raised to Rs. 5,460 crores. So, this is the way the borrowing and the debt has been raising. So if development has to come, either we must borrow or we must tax the people. None of us here in the House would like to tax the people. There would be tremendous criticism. There would be an uproar. We do not want to cut subsidies because majority of our people are poor. Therefore, the Government, with its limited resources, if it wants development has to borrow money. This is what exactly our Government has done. It has made efforts to get money from various sources and applied the money and we have seen the results in black and white. It can be seen in any constituency of the State.

Sir, the Congress Party in the past also borrowed money. During the year 1989 and 1994, loans were taken from the World Bank for the Forestry Project. At that time about Rs. 350 crores were taken. To name only a few, Technical Education Project where Polytechnics were set up and the Hazardous Mitigation Project. Dr.M. Channa Reddy when he was the Chief Minister, went to America for kidney transplantation. There he met the Worlk Bank officials and got money. Right there he said, 'I got the money sanctioned from the World Bank for Hazardous Mitigation Project'. Besides irrigation and roads, that project is still going on. During that time also we have borrowed money from European Community. We borrowed from Dutch. We have got loans from Japan and British Governments. We have got loans from ADB. These were all borrowings for developmental schemes. Otherwise, wherefrom they got the money? From taxes? No, Sir. In the Government of India, There are multilateral and bilateral loans. The Air India Consortium meets every year in Paris and decides how much money is to be given to a poor country like India and billions and billions of dollars have been taken from such sources. My friend Sri K.R. Suresh Reddy was saying in one of

the DDRC meetings that it was their Government that got money from the World Bank for the District Hospitals and the Taluk Hospitals that are now constructed. He says that Rs. 52 crores that we have got for distribution and power transformers in Nizamabad alone from OECF was proposed by his Government. Is that is so, was it not the money borrowed? Whether they are wrong or we are wrong, they must decide. Sir, the Telugu Desam Party is launching many innovative Schemes.

Sri K.R. Suresh Reddy:- We are not bothered about loans We are bothered about conditionalities.

Sri Basheeruddin Babukhan:- No money lender will give money without putting some conditions. Then why not the World Bank? If the Congress Party and Mr. K.R. Suresh Reddy do not appreciate that I do not know what they will appreciate. [illegible] the schemes are not going with the World Bank funds for example APEPRP, which is a beautiful concept. We want the restructuring of the state. The State Government had never before talked about the economy of the State. But here is the State Government talking about the restructuring of its economy. Whatever money we spend we must get back the money The growth must come from the economy of the State So whatever projects have been launched they are poor people oriented. Every one of the schemes touches the life of the 5.50 people The World Bank is giving us Rs 512 crores [illegible] under APEPP. Where is the money for the poor farmers? For roads, we are getting [illegible] crores but it not help everybody in the State? Under DPEP Programme 7,27,000 school buildings are being constructed [illegible] teachers are being employed. The World Bank has given Rs.549.3 crores for nutrition ICDS is again for the development of women and children in the rural areas. Rs. 298 crores has been allotted for primary health. Who does not need health and public health care? These are the basic things. Amartya

1999-2000 సంవత్సరానికు గాల్ఫ్ ఆదాయ వ్యయపద్దుల (ఓట్ ఆన్ అకౌంట్) పై చర్చ 13

మరియు ఈరోజు నేను చదివిన తీర్మానం పూర్తి కావాలని కోరుతున్నాను.

Sen said that primary education and primary health are the two most important sectors which must go into the economic development of the State and here we are applying the same principle. Rs. 261.6 crores were allotted for Public Enterprises Reform. There was a huge cry that we are shutting down Public Enterprises. The World Bank is giving us Rs.713.2 crores. In all these, Rs. 1147.2 crores will be contributed by the State Government for finalising APIRP and to make the economy of the State restructured. Then, I would like to come on to the Hi Tech City. A huge noise has been made in the House in the previous Session and also now. Hi-Tech city is originating development of the State through information technology which everybody needs throughout the world. Every State Government has its own Hi-Tech city, its own information technology projects and also set apart various areas and even Departments have been created elsewhere for the economic development. What we did was we have given them land for the market price. In fact at that time, not the market price and we have entered into a joint venture with Larsen and Toubro and Rs. 1,500 crore project will be implemented. We have given them land for money and then Rs. 1,500 crore will flow into our State for an important project like Information Technology. Promotion of industries must come. Today there are no jobs in the agricultural sector. Unless industries come, all our educated boys and girls, our skilled and unskilled workers will not get employment. There must be an effort in this direction.

I would now like to come to minority welfare. Minority Welfare Department was created in 1993-94 during the Congress regime. I agree. What is the Budget then? In 1994-95, the Budget allotted was Rs. 1.81 crores. Sir, today in 1998-99, the Budget is Rs. 28.37 crores. Our State Government has already issued orders for release of Rs.43 crores. The provision this year is Rs. 32 crores. By the end of next year, we shall certainly exceed Rs. 50 crores as reminded by

Sri Amanullah Khan. I would like to give certain figures placed by our Chief Minister in the last Session. The Minorities Finance Corporation from 1984-85 to 1991-92 was given allocation of Rs. 740 lakhs. The Congress continued to give us debilitating small amounts to the Minorities Finance Corporation. For the year 1992-93, an amount of Rs. 120 lakhs was allocated. For the year 1993-94, Rs. 120 lakhs was allocated, and in the year 1995-96 Rs. 100 lakhs was allocated When we came into power, we gave Rs. 720 lakhs. From then on we went on to allocate Rs. 10 crores and in the current year, it is going on to Rs. 13 crores. We have even exceeded that figure by several times. Minority Communities, I can say now have a place in the sun. There is a recognition of separate group of people that need to be given special treatment as in the case of SC, ST, Backward Class and women. And more is the Government led by the Chief Minister Sri N. Chandra Babu Naidu who has given us a place, a recognition that minorities also deserve special place They must be provided with special Budget and that they must be provided with Special Schemes and we are now given a place in Housing; a quota in the allotment of house sites. We has given us a quota in the implementation of self-employment schemes, whether it is IRDP whether it is Khadi and Village Industries or whether it is PMRY. Unless there is a quota, we get ignored.

Sri K.R. Suresh Reddy:- Then why did you resign?

Sri Basheeruddin Babukhan:- If I was a Minister, when Babri Masjid was demolished, I would have definitely resigned.

